ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-11-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 279, పేజీలు : 10+4 వెల : 6.50


హిమాచల్‌లో 26 మంది కాంగ్రెస్ నేతలు బిజెపిలోకి

కాలుష్య కోరల్లో ప్రధాన నగరాలు

5లో

# రాష్ట్రానికి భారీ పెట్టుబడులు




## వచ్చే మార్చిలో విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్

### లోగోను ఆవిష్కరించిన సిఎం జగన్

### ఆసక్తి చూపుతున్న జాతీయ, అంతర్జాతీయ సంస్థలు

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని ఆర్థికంగా పరిపుష్టం చేసే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు.రాష్ట్రానికి పెట్టుబడులే ధ్యేయంగా సంక్షేమ దృష్టిలో ప్రభుత్వం జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పారిశ్రామిక వర్గాలను ఆహ్వానిస్తోందన్నారు. విశాఖ పట్టణంలో వచ్చే ఏడాది మార్చి 3,4 తేదిల్లో గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023 లోగోను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఐటి, పారిశ్రామిక రంగాల్లో అత్యంత శక్తివంతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు,తమ పారిశ్రామిక విధానం,ఆక్వా,అగ్రి వ్యవస్థలో మన ప్రగతికి జాతీయ,అంతర్జాతీయరంగంలో గుర్తింపు రావాల్సి వుందన్నారు. ఆయా రంగాల్లో తాము తీసుకుని వచ్చిన సంస్కరణలు ఫలితాలు గురించి అవగాహన కల్పించాలన్నారు.మానవ వనరులను విద్యార్థి దశ నుంచే అభివృద్ధి చేస్తున్న ఘనత మన రాష్ట్రానిదన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన అంతర్జాతీయ ≫2



## ఆకాశంలో అద్భుతం

# చంద్రగ్రహణం అపూర్వం

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ఈ ఏడాదికి చిట్టచివరిదైన చంద్రగ్రహణం అందరికి సాక్షాత్కరించింది. గ్రహణం సాయంత్రం 5.20గంటలు దాటిన తరువాత ఆరంభమై చంద్రుని కమ్ముకుంది. గ్రహణం క్రమక్రమంగా చంద్రుని ఆవిరించడంతో ఆకాశంలో మంగళవారం అద్భుత దృశ్యం చోటు చేసుకుంది.ఒక్కటి,రెండు రాశుల వారికి తప్పించి సంప్రదాయక విధానాలను అనుసరించి గ్రహణ దోషాలు లేకుండటంతో చంద్రగహణాన్ని వీక్షించారు. గ్రహణం సందర్భంగా కాళహస్తి పుణ్యక్షేత్రం తప్పించి రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలను మూసివేసారు. గ్రహణం విడిచిన తరువాత ఆలయాలు తెరిచారు. సంప్రోక్షణ అనంతరం పూజలుచేసారు. భక్తులు వ్యక్తిగతంగా సంప్రదా ≫2

## విభజన హామీలపై 23న

# ఢిల్లీలో సమావేశం

### హాజరుకానున్న తెలుగు రాష్ట్రాలు

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ,తెలంగాణా రాష్ట్రాల విభజన హామీలపై కేంద్ర హోంశాఖ మరోసారి సమావేశం నిర్వహించనున్నది. కేంద్రహోంశాఖ కార్యదర్శి అజయ్ భల్లా నేతృత్వంలో ఈ నెల23న ఢిల్లీలో జరుగనున్నది, ఈ సమావేశానికి ఉభయ రాష్ట్రాల అధికారులు కచ్చితంగా రావాలని కేంద్ర హోంశాఖాధికారులు ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న విభజన సమస్యలపై పూర్తి స్థాయిలో చర్చించాలని కేంద్రం నిర్ణయించినట్లు సమాచారం.పెండింగ్‌లో ఉన్న విభజన సమస్యలపై సెప్టెంబర్ 27న జరిగిన సమావేశంలో ఉమ్మడి అంశాలతో పాటు ఏపీకి చెందిన ఏడు అంశాలపై అధికారులు చర్చించారు. వెనుకబడిన జిల్లాలకు నిధుల కేటాయింపు,రెవెన్యూలోటు భర్తీ,విజయవాడ,అమరావతికి అనుసంధానం చేసే రైల్వే ప్రాజెక్టులు తదితరంశాలను గత సమావేశం అజెండాలో కేంద్రం చేర్చింది. అయినప్పటికి ఆ సమావేశంలో ఎలాంటి ≫2

# ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి హైకోర్టులో ఊరట



- ఓబులాపురం మైనింగ్ కేసు
- అభియోగాలకు ఆధారాలు లేవన్న కోర్టు

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఓబులాపురం మైనింగ్ కంపెనీ(ఓఎంసీ) కేసులో ఐఏఎస్ అధికారిణి యర్రా శ్రీలక్ష్మికి తెలంగాణా హైకోర్టులో ఊరట లభించింది.ఆమెపై ఓఎంసీ కేసులో ముడుపులు స్వీకరించారన్న అభియోగంతో సీబీఐ కేసును నమోదు చేసింది.ఈ కేసును విచారించిన తెలంగాణా హైకోర్టు ఆమెపై మోపిన అభియోగాలకు సరైన ఆధారాలు లేవని అభిప్రాయపడింది.ఈ కేసులో శ్రీలక్ష్మికి హైకోర్టు క్లీన్ చిట్‌ను ఇచ్చింది.

సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి 2004-09 మధ్య కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా విధులు నిర్వహించారు.ఆ సమయంలో మైనింగ్ లీజులు పొందేందుకు శ్రీలక్ష్మి ఓఎంసీకి సహకారించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇందుకుగాను ఆమె భారీ మొత్తంలో ముడుపులు తీసుకున్నారనే ప్రచారం జరిగింది.ఈ వ్యవహారంపై విచారణ చేపట్టిన సీబీఐ అధికారులు శ్రీలక్ష్మిని తీవ్ర అనారోగ్య పరిస్థితుల నడుమ అరెస్ట్ చేసి జైళ్లో పెట్టారు. దాదాపు ఏడాది పాటు జైలులో గడపాల్సి వచ్చింది.తెలంగాణా హైకోర్టు శ్రీలక్ష్మిపై అభియోగాలకు సరైన ఆధారాలు లేవని హైకోర్టు అభిప్రాయపడింది. శ్రీలక్ష్మికి మైనింగ్ కేసులో క్లిన్‌చిట్ లభించడంతో ఏపీ ప్రధాన కార్యదర్శిగా నియామకానికి అడ్డంకులు తొలిగినట్లయింది. అయితే హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టులో సవాల్ చేసే అవకాశం ఉందని సిబిఐ అధికార వర్గాలు వెల్లడించాయి.



## 50వ సిజెఐగా

# నేడు చంద్రచూడ్ బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, నవంబరు 8:** సుప్రీంకోర్టు 50వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ డా.వైవి చంద్రచూడ్ నేడు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇప్పటి వరకూ ప్రధానన్యాయమూర్తిగా పనిచేసిన ≫2





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

**Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on S-Presso (Petrol- all variants). **Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. #As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. (CMVR is an Acronym for Central Motor Vehicles rules, 1989). Mileage Mentioned is for VXI(O) AGS & VXI+(O) AGS. *For details on functioning of safety features, including airbags, kindly refer to the owner's manual. Creative Visualization. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 30th November 2022.




గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ లోగోను ఆవిష్కరిస్తున్న సీఎం జగన్

# భారీ పెట్టుబడులు

≫ పారిశ్రామిక సంస్థలతో సంప్రదింపులు ఒప్పందాలు కుదుర్చుకున్నామ న్నారు.తమ దేశంలో విస్తారమైన రోడ్డు,ఉపరితల,సముద్ర రవాణాశాలను సీఎం జగన్ విశాఖ సమ్మిట్లో మనం ప్రధానంగా ఫోకస్ చేయాలన్నారు.మన రాష్ట్రంలో పెట్టుబడుల వరంగా ఏ పరిశ్రమలకు అవకాశాలున్నది వివరించాల న్నారు ప్రభుత్వ వరంగా లభించే రాయితీలు,కల్పించే మౌలిక సదుపాయాల గురించి వివరించాలన్నారు. గ్రీన్ ఎనర్జీ సంస్థ రూ.60వేల కోట్లు వ్యయంతో రెండు కాలుష్యరహిత విద్యుత్తు ప్రాజెక్టులు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన విషయాన్ని మనం గమనించాలన్నారు.ఈ సంస్థ 3,700 మెగావాట్లతో నిర్మించే పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్ట్ ఒక్కటి నిర్మిస్తోంది.రెండవదిగా 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్రాజెక్టును ఏర్పాటు చేస్తోంది.టెక్ మహీంద్ర నైపుణ్యాభివృద్ధిలో పెట్టుబడులను పెట్టనున్న విషయాన్ని సీఎం జగన్ అడిగిన తెలిపారు.కృతిమ మేధకు విశాఖను కేంద్రంగాను.అతిపెద్ద సాంకేతిక హబ్గా రూపొందించాలని నిర్ణయించుకున్నట్లు సీఎం జగన్ స్పష్టం చేసారు.ఐటీ రంగాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఐటీ. స్కిల్డెవలప్మెంట్ రంగాల్లో రాష్ట్రంలో అనుసరిస్తున్న విధానాల గురించి వివరించారు. ఐటీరంగం లోను,స్కిల్డెవలప్మెంట్లోను ప్రత్యేకంగా సంస్థలఏర్పాటు గురించి తెలిపారు.ఆక్వా రంగంలో మత్స్య సంపద ఉత్పత్తిలో అంతర్జాతీయ గుర్తింపును రాష్ట్రం పొందినట్లు తెలిపారు.ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులకు ప్రత్యేక ఫిషింగ్ హార్బర్లు ఏర్పాటు చేస్తున్న విషయం వివరించారు.రాష్ట్రంలో గత మూడేళ్ళ కాలంలో 99 భారీ పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.భారీ పరిశ్రమల ద్వారా రాష్ట్రానికి రూ.46,280 కోట్లు పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు వీటి ద్వారా రాష్ట్రంలో 62,541 మందికి ఉపాధి లభించిందన్నారు.మరో 40వేల మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయన్నారు.మరో నాలుగు కేంద్ర ప్రభుత్వ సంస్థలు నిర్మాణదశలో ఉన్నట్లు సీఎం జగన్ వివరించారు.యువతలోని సృజనాత్మక శక్తిని వృద్ధి చేసే రీతిలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.అందులో భాగంగా నైపుణ్యాభివృద్ధి రంగంలో యువతకు శిక్షణను అందిస్తోందన్నారు.గడిచిన మూడేళ్ళ కాలంలో అభివృద్ధి దిశగా ప్రభుత్వం అడుగులు పడ్డాయన్నారు.బల్క్ డ్రగ్ పార్కుకోసం దేశంలో 17 రాష్ట్రాలు పోటీ పడ్డాయన్నారు.మహారాష్ట్ర ఎంతో ఆసక్తి చూపించిందన్నారు.మనం అన్ని రాష్ట్రాలతోపోటీపడి బల్క్ డ్రగ్ పార్క్ను సాధించామన్నారు. రూ.1000కోట్లు పెట్టుబడితో అందుబాటులోకి వచ్చే ఈ పార్కు వలన 30 వేలమంది ఉద్యోగాలు వస్తాయన్నారు. దీని వలన ఎటువంటి కాలుష్య సమస్య ఉండదన్నారు.చిన్న తరహా పరిశ్రమలను అత్యధికంగా ప్రోత్సహిస్తున్నామన్నారు.సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పారిశ్రామిక సంస్థలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఎంఎస్ఎంఈ రంగానికి ప్రభుత్వం అవసరమైనంత సహకారాన్ని అందిస్తోందన్నారు.గత ప్రభుత్వంకంటే మన ప్రభుత్వంలో పారిశ్రామిక ప్రగతి బాగుందన్నారు.వరుసగా మూడోవ ఏడాది ఈజ్ ఆఫ్ డూయింగ్లో ప్రభుత్వం నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు.గతంలో కంటే అత్యధికంగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు.ప్రభుత్వ విధానాలపై పారిశ్రామికవేత్తలు సంతృప్తికరంగా ఉన్నారన్నారు. సెంచరీ ప్లైవుడ్,ఏస్ఫార్మా,బిర్లా, ఆదానీ,ఆదిత్య మిట్టల్ వంటి దేశంలో ప్రఖ్యాతి చెందిన సంస్థలు ఏపీకి వస్తున్నాయన్నారు. కరోనా సంక్షోభంలో కూడా ప్రభుత్వం నిలదొక్కుకుందన్నారు.మంచి పనితీరుతో ఇతర రాష్ట్రాల కంటే మెరుగైన స్థానంలో ఉందన్నారు.11.43శాతం గ్రోత్రేట్తో దేశంలోనే ఏపీ నంబర్వన్ స్థానంలో ఉందన్నారు.రాష్ట్రంలో మూడు పారిశ్రామిక కారిడార్లు అందుబాటులో ఉన్నాయన్నారు.దేశంలో మరే రాష్ట్రంలో ఒకటికి మించి కారిడార్లు లేవన్నారు.ఏటా సగటున మెరుగైన పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు.చంద్రబాబు హయాంలో సగటున రూ.11,94కోట్ల పెట్టుబడులు వస్తే,తమ ప్రభుత్వ హయాంలో రూ.12,702 కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు.కాకినాడలో బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటుతో 30వేల మందికి ఉపాధి లభిస్తోందన్నారు.కడపలో స్టీల్ఫ్యాక్టరీ నిర్మాణంలో అడుగులు ముందుకు వెళ్తున్నాయన్నారు.విశాఖ- చెన్నయ్,చెన్నయ్-బెంగుళూరు,హైదరాబాద్- బెంగుళూరు కారిడార్ల అభివృద్ధి జరుగుతుందన్నారు.రాష్ట్రంలోని పోర్టులను ఆసరాగా చేసుకుని అనుబంధ పారిశ్రామికాభివృద్ధికి పెద్ద పీటవేయాలనే లక్ష్యంతో కార్యాచరణను రూపొందించినట్లు వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.విశాఖ పట్టణం- చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్లో ఇప్పటికే ఉన్న పారిశ్రామిక నోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు.దీంతో పాటుగా మచిలీపట్టణం,దొనకొండ,రామయపట్నం నోడ్లను కూడా ఏర్పాటు చేయాలన్న అధికారుల ప్రతిపాదనలను ఆమోదించారు. అదే దిశలో భావనపాడు నోడ్ను అభివృద్ధి చేయాలన్నారు.నోడ్ల ఏర్పాటు,అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు,ఇతరశాఖలకు సంబంధించిన అధ్యయనానికి ఇద్దరు లేదా ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఎస్ఐపీబీలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రాజెక్టులు వీలైనంత త్వరగా ప్రారంభమయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.అన్ని రకాలుగా ఆయా పారిశ్రామిక సంస్థలకు చేయూతను ఇవ్వాలన్నారు.పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పించే సంస్థలకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.ఎస్ఐపీబీలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రాజెక్టులకు చేయూతను ఇచ్చేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.ఇందులో సీఎస్, సీఎంవో అధికారులు ఉండేలా చూడాలని సీఎం జగన్ అన్నారు.అనుమతుల్లో జాప్యంలేకుండా నిర్ణీత కాల వ్యవధిలోగా వాటికి క్లియరెన్స్ ఇచ్చే విధంగా చూడాలన్నారు.పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల విషయంలోను పూర్తి స్థాయిలో నిర్మాణ జాప్యాన్ని నియంత్రించాలన్నారు. రామాయపట్నం పోర్టులో మార్చి 2024 నాటికి కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా పనులు వేగంగా జరుగుతున్నాయని సమావేశంలో సీఎం జగన్కు వివరించారు.డిసెంబరు 2023నాటికి పనులు పూర్తయ్యే విధంగా ప్రయత్నించాలన్నారు. నవంబరు నుంచి మచిలీపట్నం పోర్టు పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులు ఆ దిశలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.అదే రీతిలో అధికారులు అన్నట్లుగానే డిసెంబరులో భావనపాడు పోర్టు పనులను డిసెంబరుల్లో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.మొదటి విడుతలో నిర్మించనున్న జువ్వలదిన్నె,నిజాంపట్టణం,మచిలీపట్టణం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ల పనుల పురోగతి మరింత వేగవంతంగా ఉండాలన్నారు.2023 జూన్ నాటికి వీటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.రెండో దశలో ,నిర్మించనున్న ఫిషింగ్ హార్బర్లు,ఫిష్ ల్యాండ్ సెంటర్ల నిర్మాణంపై శ్రద్ధ పెట్టాలన్నారు.రాష్ట్రానికి మంజూరైన బల్ డ్రగ్ పార్కు ఏర్పాటు చర్యలు ముమ్మరం కావాలన్నారు.ఇందులో కంపెనీలు పెట్టేందుకు ఇప్పటికే మేజర్ ఫార్మా కంపెనీల నుంచి ప్రతిపాదనలు వచ్చినట్లు సమావేశంలో అధికారులు వివరించారు.



బీజెపి అగ్రనేత అద్వానీ జన్మదినం సందర్భంగా మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రధాని మోదీ

## రూ.879 కోట్ల రెవెన్యూలోటు నిధుల విడుదల

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్థికలోటు ఇబ్బందులు పడుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ లోటు భర్తీ కింద రూ.879 కోట్లను కేంద్ర విడుదల చేసింది. రెవెన్యూ లోటు భర్తీకి ఇప్పటికే పలు విడుతల కింద ఏపీకి కేంద్రం నిధులను విడుదలచేసింది. దేశంలోని 14 రాష్ట్రాలకు రెవెన్యూ లోటు నిధులను విడుదల చేసిన కేంద్రం ఏపీకి రూ.879 కోట్లు నిధులను విడుదల చేసింది.ఈ నిధులతో ఈ ఏడాది ఏపీ ఇప్పటి వరకు రెవెన్యూ లోటు కింద కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధుల సంఖ్య రూ.7,032 కోట్లకు చేరింది.ఏపీ ప్రభుత్వంలో రెవెన్యూ లోటు 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.17,036.15 కోట్ల రెవెన్యూ లోటు ఉంటుందని అధికారులు అంచనాలను రూపొందించారు. సెప్టెంబరుతో ముగిసిన అర్ధ సంవత్సరం చివరి నాటికి రెవెన్యూ లోటు ఏకంగా రూ.40,963.64 కోట్లకు చేరినట్లు తెలుస్తోంది. ఏపీతో పాటుగా అసోం, మణిపూర్, కేరళ, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, పంజాబ్, రాజస్థాన్, సిక్కిం, త్రిపుర ,ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్కు కేంద్రం రెవెన్యూలోటు నిధులు విడుదల చేసింది.

### ఢిల్లీలో సమావేశం

≫ నిర్ణయాలు లేకుండా జేబీ అసంపూర్తిగా ముగిసింది. విభజన చట్టంలో పేర్కొన్న అన్ని అంశాలను 10 ఏళ్లలోపు పూర్తి చేయాలనే నిబంధనలు ఉన్నందున ఆ మేరకు వాటిని పరిష్కరించే దిశగా కేంద్ర హోంశాఖ సమావేశాలు నిర్వహిస్తోంది, దీనిలో భాగంగానే ఈ నెల23న తెలుగు రాష్ట్రాల అధికారులతో సమావేశం నిర్వహిస్తోంది.

## చంద్రగ్రహణం అపూర్వం

≫ యక, సనాత ధర్మాలు ఆచరించే వారు నదుల్లో,చెరువుల్లో ,సముద్రంలో పుణ్య స్నానాలు చేసారు. గ్రహణానికి తోడు ఈ రోజు కార్తీక పున్నమి కావడంతో శివాలయాల్లో దీపారాధనలు జరిగాయి.జ్వాలా తోరణాలు వెలిగించారు.కొన్ని ప్రాంతాల్లో గ్రహణ సందర్భంలో రోకళ్ళను నిలబెట్టి నట్లు చెబుతున్నారు.దొర్నాల - మార్కాపురం ప్రధాన రహదారిపై నడిరోడ్డుపై నాగుపాము పడగ విప్పి హల్చల్ చేసింది.దీని వలన రోడ్డుపై వాహన రాకపోకలు నిలిచిపోయాయి,గ్రహణం విడిచే సమయంలో దానంతట అదే వెళ్లిపోయింది.ఇక శాస్త్రీయ ఈ ఏడాది చంద్రగహణ వలన ఏ రాశి వారికి ఇబ్బందులు లేవని,తులా రాశివారి బాగా కలిసి వస్తోందని చెబుతున్నారు.గ్రహణం పూర్తిగా పట్టిన దృశ్యంలో తెలుగురాష్ట్రాల్లో కన్పించపోయిన మేలిమి బంగారుఛాయలో చంద్రుడు ఆలరించాడు.

## బాధ్యతల స్వీకరణ

≫ జస్టిస్ యుయు లలిత్ ఒకరోజు ముందే పదవీవిరమణచేసారు. ఆయన స్థానంలో జస్టిస్ చంద్రచూడ్ను ప్రస్తుత చీఫ్జస్టిస్ లలిల్ సిఫారసుచేసిన సంగతి తెలిసిందే. 49వ న్యాయమూర్తిగా జస్టిస్ లలిత్ అనితరసాధ్యమైన సేవలందించారని, న్యాయాన్ని మరింతగా ప్రజలకు చేరువచేసేందుకు కృషిచేసారని చంద్రచూడ్ ఆయన వీడ్కోలుసభలో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన లలిత్ వీడ్కోలు సభలో చంద్రచూడ్కూడా పాల్గొన్నారు. రాజ్యాంగపరమైన అంశాలకు ప్రాధాన్యతిచ్చారని, కేసుల పెండింగ్ స్థితిని తగ్గించాలనే కోరుకున్నారన్నారు. అంతేకాకుండా బ్రిటిష్కాలంనాటి న్యాయవ్యవస్థ తీరును మార్చేందుకు కృషిచేసారన్నారు. ఆనాటి సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వైవిచంద్రచూడ్ తనయుడైన డివై చంద్రచూడ్ 2016 మే 13వ తేదీనే సేఉప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. చీఫ్జస్టిస్గా ప్రమాణస్వీకారంచేయన్ను చంద్రచూడ్ రెండేళ్ల సర్వీస్కాలం ఉంది. 2024 నవంబరు పదవ తేదీ ఆయన పదవీవిరమణచేస్తారు. జస్టిస్ చంద్రచూడ్ను ప్రధాన న్యాయమూర్తిగా సిఫారసుచేస్తూ అందిన ప్రతిపాదనలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్రవేసారు. అలాగే కేంద్ర న్యాయశాఖ ఈమేరకు నోటిఫికేషన్కూడా జారీచేసింది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:08/11/22

DAY - SINGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 234574
2nd Prize Rs.7000/- 45490
3rd Prize Rs.3500/-
15072 37833 42048 44175 46511
56292 57380 58919 71855 95749
4th Prize Rs.200/-
0984 1046 5425 5456 5561 6372 6827
8458 8582 9691
5th Prize Rs.100/-
0512 1996 3247 4303 4658 5516 5785
6384 7907 9573
6th Prize Rs.50/-
0127 2340 3089 4463 5244 7261 8889
0332 2426 3098 4579 5390 7270 8950
0726 2491 3160 4584 5394 7310 9165
0781 2510 3199 4674 5471 7510 9386
0820 2519 3219 4713 5479 7740 9555
0868 2572 3251 4727 5841 7820 9570
0927 2627 3600 4747 6029 7848 9865
1283 2631 3618 4765 6196 7948 9909
1455 2667 3844 4815 6248 7985 9911
1598 2714 4039 4938 6273 8067 9982
1733 2733 4112 4947 6396 8085
1775 2798 4233 4953 6441 8251
1781 3048 4270 5115 6824 8421
2163 3056 4326 5117 7057 8829
2246 3084 4381 5216 7229 8866

DAY - KUIL SERIES Dr No:160
1st Prize Rs.100000/- 746318
2nd Prize Rs.7000/- 11708
3rd Prize Rs.3500/-
05462 17585 17765 27215 33599
42874 52445 62614 78487 88777
4th Prize Rs.200/-
0265 2839 4207 5956 6411 6627 7319
8796 8885 9075
5th Prize Rs.100/-
2468 2731 3249 4097 4350 6674 8018
8165 8582 9476
6th Prize Rs.50/-
0131 1776 3646 5121 6607 7302 8901
0328 1887 3723 5203 6623 7573 8958
0427 1959 3968 5373 6680 7641 9074
0441 2037 3987 5374 6756 7656 9195
0602 2307 4026 5455 6774 7746 9472
0701 2341 4041 5460 6803 7781 9597
0858 2349 4049 5466 6954 7799 9730
0875 2676 4267 5503 7018 7804 9732
1006 3172 4268 5521 7042 7957 9833
1048 3230 4476 5746 7094 7958 9977
1074 3323 4599 6126 7141 8449
1265 3325 4669 6288 7195 8450
1414 3340 4863 6394 7211 8556
1451 3418 4927 6464 7257 8705
1733 3570 5039 6481 7274 8742

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:08/11/22

DAY - ROSA SERIES Dr No:160
1st Prize Rs.100000/- 938651
2nd Prize Rs.7000/- 83656
3rd Prize Rs.3500/-
02049 36704 39698 59834 61984
67562 87813 94307 95857 98774
4th Prize Rs.200/-
0662 1740 2458 4971 5038 5967 6951
8746 8873 9169
5th Prize Rs.100/-
0789 1015 1700 1791 1920 2126 2266
4264 6071 9281
6th Prize Rs.50/-
0066 0948 2717 4355 6070 7661 8878
0091 0996 2732 4840 6124 7713 8968
0109 1037 2915 4894 6231 7726 9035
0199 1161 2941 5091 6239 7844 9109
0217 1460 3161 5095 6282 8069 9185
0298 1526 3175 5110 6445 8103 9409
0499 1531 3248 5120 6665 8150 9553
0553 1627 3383 5225 6942 8243 9814
0569 1645 3483 5252 7065 8332 9889
0580 1788 3506 5474 7121 8433 9955
0609 2233 3712 5485 7228 8473
0639 2252 3868 5577 7288 8628
0683 2366 3951 5749 7471 8636
0705 2395 4166 5921 7494 8640
0803 2661 4332 5926 7544 8670

DAY - DEER SERIES Dr No:160
1st Prize Rs.100000/- 376245
2nd Prize Rs.7000/- 42458
3rd Prize Rs.3500/-
17380 19355 28985 31360 33283
35101 36444 42186 90380 92593
4th Prize Rs.200/-
1203 2274 3276 4844 5467 5950 6084
7617 7829 8160
5th Prize Rs.100/-
2005 4251 4481 6476 6482 7247 8370
9067 9220 9344
6th Prize Rs.50/-
0124 1293 3721 4867 6062 7427 9161
0157 1659 3809 4977 6078 7599 9205
0168 1678 3831 5038 6128 7612 9218
0229 1683 3845 5069 6322 7678 9385
0290 1829 4094 5300 6370 7754 9446
0355 1867 4202 5509 6384 7786 9564
0425 1967 4283 5614 6691 7858 9616
0491 2039 4419 5736 6723 7923 9690
0817 2043 4552 5875 6855 8120 9718
0950 2128 4566 5930 6966 8292 9981
0966 2337 4573 5936 7030 8408
0985 2371 4589 5960 7065 8564
1061 2414 4660 5994 7125 8940
1173 2848 4790 6028 7344 8945
1263 3528 4857 6044 7387 9141

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:08/11/22

DAY - THANGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 831796
2nd Prize Rs.7000/- 11378
3rd Prize Rs.3500/-
07086 25117 32771 36076 45535
51727 68771 83441 93238 94337
4th Prize Rs.200/-
0683 1298 2773 2896 4290 4611 5381
6401 8855 8889
5th Prize Rs.100/-
0340 1047 1538 1605 2806 5806 6000
6267 7183 8434
6th Prize Rs.50/-
0086 1987 3207 4932 6511 7725 9027
0304 2010 3529 5299 6573 7835 9283
0535 2293 3617 5396 6597 8075 9360
0685 2389 3708 5439 6800 8078 9462
0698 2640 3854 5638 6828 8081 9465
0716 2748 4140 5789 6902 8336 9640
0833 2979 4201 5811 6922 8349 9685
1021 2997 4237 5849 7201 8413 9721
1188 2999 4336 5866 7270 8465 9848
1353 3015 4342 6017 7521 8528 9974
1542 3033 4363 6158 7571 8588
1664 3035 4371 6364 7577 8695
1673 3067 4389 6385 7627 8752
1779 3176 4538 6389 7683 8786
1909 3193 4720 6392 7705 8930

DAY - VAIRAM SERIES Dr No:19
1st Prize Rs.50000/- 578423
2nd Prize Rs.7000/- 51383
3rd Prize Rs.3500/-
11214 15829 55133 65116 73786
75700 81017 81799 93947 97798
4th Prize Rs.200/-
2006 3492 5427 5999 6017 6220 6405
6432 7447 7934
5th Prize Rs.100/-
0202 1363 3083 3636 4050 4911 5208
7147 7571 7844
6th Prize Rs.50/-
0134 1696 3672 5299 6963 8019 9164
0255 1817 3894 5449 7003 8028 9381
0366 2043 4021 5526 7146 8048 9395
0515 2288 4172 5670 7157 8162 9414
0712 2595 4225 5809 7272 8185 9479
0795 2732 4263 5830 7323 8344 9700
0900 2840 4267 5837 7330 8363 9732
1144 2881 4269 6069 7544 8559 9845
1235 2949 4303 6179 7643 8689 9882
1324 2989 4441 6365 7686 8880 9985
1490 3007 4474 6541 7782 8897
1558 3270 4488 6674 7841 8945
1580 3298 4681 6702 7864 9036
1613 3502 4827 6835 7867 9129
1690 3537 5213 6863 7941 9134

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:08/11/22

DAY - NALLANERAM SERIES Dr No:160
1st Prize Rs.50000/- 373287
2nd Prize Rs.7000/- 10507
3rd Prize Rs.3500/-
02866 23192 27527 29672 49865
60448 68596 73582 75307 91152
4th Prize Rs.200/-
1425 3023 3580 4186 4451 5183 7773
9005 9791 9948
5th Prize Rs.100/-
0453 1065 1201 1815 2650 3147 4534
6849 6915 8847
6th Prize Rs.50/-
0051 1340 3283 4764 5947 7741 9279
0140 1362 3286 4813 5949 7886 9332
0294 1665 3406 4816 6167 8042 9351
0363 1790 3415 4855 6269 8107 9476
0392 1836 3516 4879 6312 8157 9644
0542 1893 3551 4898 6323 8216 9778
0651 2066 3682 4926 6382 8318 9808
0686 2184 3760 5046 6389 8387 9867
0717 2278 3767 5215 6536 8480 9872
0816 2293 4001 5397 6544 8481 9918
0996 2327 4086 5449 6685 8586
1059 2696 4089 5487 7298 8624
1121 2751 4142 5505 7342 8645
1133 2921 4166 5525 7458 8806
1173 3267 4400 5914 7613 8969

DAY - MANI SERIES Dr No:19
1st Prize Rs.50000/- 844393
2nd Prize Rs.7000/- 86344
3rd Prize Rs.3500/-
18400 18423 36855 37090 47637
56061 60547 62691 64316 88995
4th Prize Rs.200/-
0497 0601 0669 1409 4440 5667 5778
6444 7760 8771
5th Prize Rs.100/-
0086 1676 3556 3628 3704 3858 3978
4671 4850 6847
6th Prize Rs.50/-
0121 1243 2985 4848 6423 7745 9455
0184 1487 3324 4880 6488 8260 9463
0322 1762 3435 4939 6545 8303 9485
0487 2140 3479 5171 6614 8523 9596
0569 2195 3509 5262 6636 8584 9713
0614 2331 3519 5297 6644 8788 9714
0676 2347 3811 5557 6676 8802 9901
0711 2381 4032 5698 6884 8843 9926
0776 2413 4070 5883 6977 8857 9970
0816 2485 4076 6030 7219 8944 9988
0835 2498 4093 6121 7273 8975
0839 2567 4152 6225 7344 9126
1114 2772 4376 6300 7379 9133
1164 2904 4677 6328 7393 9165
1218 2924 4784 6416 7635 9245

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:08/11/22

DAY - KUMARAN SERIES Dr No:160
1st Prize Rs.50000/- 256503
2nd Prize Rs.7000/- 43904
3rd Prize Rs.3500/-
04892 07513 13386 20444 20784
40268 61966 86276 90218 93121
4th Prize Rs.200/-
0363 1651 2896 3537 5650 6164 6508
6830 7051 9075
5th Prize Rs.100/-
3222 3524 5837 6234 6572 7492 7783
8358 9140 9708
6th Prize Rs.50/-
0031 1414 2370 3839 5822 7494 8787
0116 1455 2406 4013 5902 7744 8862
0151 1516 2414 4283 6082 7763 8900
0211 1551 2540 4471 6108 7860 9001
0213 1565 2574 4637 6161 7930 9002
0399 1583 2663 4790 6171 8077 9360
0519 1636 2836 4853 6499 8094 9377
0537 1665 2958 4883 6532 8303 9424
0548 1680 3010 4955 6576 8347 9554
0561 1831 3017 5014 6594 8388 9802
0607 1869 3060 5191 7078 8406
0680 2178 3668 5390 7119 8470
0755 2179 3703 5399 7149 8569
0793 2205 3750 5454 7323 8661
0851 2352 3781 5615 7398 8739

DAY - VISHNU SERIES Dr No:160
1st Prize Rs.50000/- 632827
2nd Prize Rs.7000/- 54105
3rd Prize Rs.3500/-
18263 26507 31869 32482 52624
55490 77036 81394 83058 89885
4th Prize Rs.200/-
0115 0232 0356 0659 1001 1722 4347
5157 5202 9774
5th Prize Rs.100/-
2020 2219 4064 5375 6364 6682 8685
9042 9675 9890
6th Prize Rs.50/-
0016 2377 4023 5184 6740 8103 9003
0198 2551 4066 5279 6924 8219 9070
0344 2675 4099 5284 7020 8286 9147
0855 2756 4106 5302 7080 8446 9177
0950 3100 4126 5529 7280 8505 9402
1040 3158 4515 5620 7301 8545 9445
1155 3187 4736 5628 7340 8688 9730
1228 3204 4753 5640 7535 8711 9782
1253 3268 4772 5843 7630 8725 9821
1611 3404 4892 5877 7662 8762 9897
1655 3493 5041 5887 7684 8778
1904 3747 5055 5971 7805 8785
2022 3780 5126 6303 7858 8958
2186 3849 5158 6309 7930 8972
2349 4020 5171 6416 8011 8983

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:08/11/22

SWARNALAXMI SERIES Dr No:160
1st Prize Rs.50000/- 126444
2nd Prize Rs.7000/- 72519
3rd Prize Rs.3500/-
15519 26208 26957 37318 48664
59429 61715 72233 83139 94331
4th Prize Rs.200/-
0452 1116 2031 3351 3600 3892 7055
8205 9124 9593
5th Prize Rs.100/-
0273 3270 3849 4416 5418 5520 5721
7484 8005 9495
6th Prize Rs.50/-
0001 1224 2587 4196 5986 7961 9221
0024 1229 2656 4282 6062 8076 9360
0149 1281 2879 4283 6320 8131 9439
0176 1463 3054 4305 6408 8148 9456
0207 1548 3138 4412 6430 8150 9524
0243 1771 3250 4692 6452 8279 9545
0427 1790 3266 4795 6584 8323 9613
0487 1944 3307 4815 6606 8395 9832
0525 2045 3486 4981 6853 8527 9837
0536 2249 3501 5390 6931 8730 9966
0597 2361 3548 5433 7152 8766
0612 2461 3902 5515 7625 8800
0884 2481 3927 5577 7693 9101
0993 2521 3963 5912 7799 9135
1145 2580 4178 5958 7940 9171

DAY - LION SERIES Dr No:19
1st Prize Rs.50000/- 558987
2nd Prize Rs.7000/- 14487
3rd Prize Rs.3500/-
14901 25720 36728 47466 58503
69185 71440 82101 82664 93316
4th Prize Rs.200/-
1661 2334 4400 5796 5881 5940 6391
8216 8272 8838
5th Prize Rs.100/-
1093 2688 3053 3145 3621 3757 5754
7842 8280 8562
6th Prize Rs.50/-
0158 1233 3315 4829 6661 7767 8728
0296 1427 3381 5336 6696 7780 8765
0359 1449 3500 5416 6755 7823 8783
0521 1588 3574 5429 6756 8006 8897
0600 1704 3685 5481 7094 8157 8920
0641 1917 3766 5582 7116 8200 9111
0654 1922 3866 5654 7146 8247 9472
0736 2439 4257 6087 7328 8319 9571
0766 2516 4267 6128 7343 8417 9606
0999 2731 4412 6146 7383 8472 9762
1001 2829 4585 6287 7424 8491
1020 2843 4601 6350 7526 8569
1087 3116 4609 6360 7534 8578
1135 3164 4656 6532 7685 8612
1223 3243 4827 6592 7736 8644

### చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం

# మూతబడిన శ్రీవారి ఆలయం

### రాత్రి తెరచి యధావిధిగా సర్వదర్శనాలు

**తిరుమల,నవంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగవైకుంఠవాసుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయం చంద్రగ్రహణం ప్రభావంతో మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు 11గంటల పాటు మూత బడింది. గ్రహణం వీడటంతో రాత్రి 7.30గంటలకు ఆలయ తలుపులు తెరచి శుద్ధి,పుణ్యాహావచనం చేపట్టారు. అనంతరం మూలవిరాట్టు వెంకన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. రాత్రి 8గంటల నుంచి సర్వదర్శనాలను అనుమతించడంతో భక్తులను అర్ధరాత్రి వరకు దర్శనం చేసుకునేలా చూశారు. దాదాపు 15వేలమందిపైగా భక్తులకు మంగళవారం రాత్రి దర్శనం చేయించారు. గ్రహణసమయం మధ్యాహ్నం 2.39గంటల నుంచి సాయంత్రం 6.27 గంటల వరకు కావడంతో ముందుగానే ఆలయాన్ని 11గంటలు పాటు మూసివేశారు. తిరుమలలో రాత్రివరకు అన్నప్రసాదాలను రద్దుచేశారు. రాత్రి 8గంటల తరువాత యధావిధిగా భక్తులకు సేవాకార్యక్రమాలు మొదలయ్యాయి. ఆలయంలోపల భక్తులకు సాఫీగా స్వామివారి దర్శనం కల్పించేలా స్వయంగా టిటిడి ఇఓఎవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఓ హరీంధ్రనాథ్, పేష్కార్ శ్రీహరి పర్యవేక్షించారు.

# ఎగుమతి దిగుమతులకు కారిడార్గా ఎపి

### రాష్ట్ర వనరులను ప్రపంచానికి చూపించేందుకు గ్లోబల్ సమ్మిట్ ఒక సువర్ణ అవకాశం

### 2023 డిసెంబర్ నాటికి రామాయపట్నం పోర్టు పూర్తి

### రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

**విశాఖపట్నం (అల్లిపురం), నవంబర్ 8, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా జరగతున్న గ్లోబల్ సమ్మిట్ మార్చ్లో విశాఖపట్నంలో జరగనుంది అని పారిశ్రామిక శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఏపీ సెక్రటరీయన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. మార్చ్ 4, 5, తేదీల్లో ఈ సమ్మిట్ ఉండబోతుందని తెలియజేశారు. రాష్ట్రంలో జరగుతున్న వివిధ అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ సీఎం జగన్మోహన్రెడ్డి అభివృద్ధి పైన ఎలా దృష్టి సాధిస్తున్నారో తెలియజేశారు. సహజ వనరులతో దేశంలోనే అతి పెద్ద సముద్ర తీరంగా ఉన్న రాష్ట్రం దేశానికి ఉత్తర ఎగుమతి దిగుమతుల కారిడార్గా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దేశంలో చాలా రాష్ట్రాలు బల్క్డ్రగ్ పార్క్ కోసం ప్రయత్నించారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్కి ఇవ్వడం మన ప్రకృతి సంపద ఎంత పటిష్టంగా ఉంది తెలియజేస్తుంది, గ్లోబల్ సమ్మిట్లో కూడా ఉత్పాదక రంగానికి ఆంధ్రప్రదేశ్ విశిష్టతను తెలియజేస్తామని మంత్రి పేర్కొన్నారు. అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా సమగ్ర అభివృద్ధి సాధించడానికి ముఖ్యంగా వ్యవసాయ ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు మత్స్య రంగం, నౌకదళం, రక్షణ విభాగాలతో పాటు పర్యాటన శాఖ, ఎలక్ట్రిక్ వాహనాలు, స్కిల్ డెవలపె మ్రంట్ వంటి రంగాల్లో పట్టు సాదించాలి అని మంత్రి తెలియజేశారు. వివిధ దేశాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి వాటి మెళకువలను మన రాష్ట్రంలో అమలుపరిచే ప్రణాలికను సిద్ధం చేయ్యాలని కోరారు. ఇజ్రాయిల్ నుంచి వ్యవసాయ మెళకువలు, తైవాన్ సౌత్ కొరియా వంటి దేశాల నుంచి ఎలక్ట్రానిక్ నైపుణ్యం, యూరోప్, యుకే వంటి దేశాలనుండి ఎంఎస్ఎంఈలో మెలకువలు తెలుసుకోవాలని సీఎం జగన్మోహన్రెడ్డి ఆదేశించారని తెలియజేశారు. వైజాగ్-కాకినాడ తీరా ప్రాంతం దేశంలోనే అతిపెద్ద పెట్రో కెమికల నిక్షేపాలను కలిగి ఉందని తెలియజేశారు మంత్రి అమర్నాథ్ అన్నారు. రాష్ట్రంలో మొదలైన పోర్టుల వివరాలను తెలియజేశారు. భావనపాడు పోర్టు భూసేకరణం పనులు జరుగుతున్నాయని, మచిలీపట్నంలోని బందరు పోర్ట్ త్వరలోనే శంకుస్థాపన చేయనున్నట్లు తెలియజేశారు. అంటే కాదు రామయ్యపట్నం పోర్టు 2023 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని సీఎం జగన్మోహన్రెడ్డి ఆదేశించారని తెలియజేశారు.

**జరుగుతున్న మంచిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి:**
రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఉద్దేవించి ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్లో రాష్ట్రం ముందున్న విషయాన్నీ గుర్తుచేశారు. మంత్రి అమర్నాథ్ ఇదే విషయాన్నీ విపులంగా చెప్పిన టెక్ మహేంద్ర సీఈఓ సీపీ గుర్నాని లాంటి పెద్దవారి మాటలను ప్రజలవద్దకు తీసుకువెళ్లాలని సీఎం జగన్మోహన్రెడ్డి కోరినట్టు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ వేదికగా ఇంకా కొత్త కంపెనీలను తీసుకురావడం ద్వారా ఇక్కడున్న యువత భవితవ్యం మారుతుందని మంత్రి అమర్నాథ్ అన్నారు.

**లోగో ఆవిష్కరణ**
రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ముందు గ్లోబల్ సమ్మిట్ లోగోను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి గుడివాడ అమర్నాథ్ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడిన తరువాత కాసేపు లోగో గురించి చర్చ జరిగింది. పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పరిశ్రమలశాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, మారిటైం బోర్డు సీఈఓ ఎస్ షన్మోహన్, ఏపీఎంఎస్ఎంఈ ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి, ఏపీటీపీసీ ఛైర్మన్ కె రవిచంద్రారెడ్డి, పరిశ్రమల శాఖ సలహాదారు ఎల్ శ్రీధర్, ఏపీఐడీసీ ఛైర్పర్సన్ బండి పుణ్యశీల, సీఐఏపీ ఛైర్మన్ ఎస్ నీరజ్, ఏపీఐడీసీ డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## వారం - వర్జ్యం

9-11-2022 బుధవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
పాడ్యమి మ.3-34; కృత్తిక రా.02-18
వర్జ్యం మ.01-43 ల 03-23
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. సొంతింటి ఆలోచనలు ఫలించే సూచన.

**వృషభం:** స్థిరాస్తుల విషయంలో తొందరపాటు నిర్ణయం మంచిది కాదు.

**మిథునం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. కుటుంబంలో శుభకార్యం.

**కర్కాటకం:** వ్యాపారులకు అనుకోని నష్ట సూచన. ఓర్పుతో ఉండండి.

**సింహం:** శ్రమకు తగిన గుర్తింపు లభిస్తుంది. క్రీడాకారులకు ఆర్థిక ప్రోత్సాహం.

**కన్య:** కళాకారులకు సన్మాన యోగం. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**తుల:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభ్యం.

**వృశ్చికం:** ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి. నూతన వాహన యోగం.

**ధనుస్సు:** ఉత్సాహంగా గడుస్తుంది. శత్రువులు మిత్రులవుతారు. చర్చలు వాయిదా.

**మకరం:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. అన్ని విషయాల్లో ఆచితూచి వ్యవహరిస్తారు.

**కుంభం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. ఆకస్మిక ఖర్చులుంటాయి.

**మీనం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. శుభ కార్య చర్చలు ఫలించే సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 63.82కోట్లు
మరణాలు-66.07 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 930
మరణాలు - 2

**తెలంగాణలో**
తాజా కేసులు- 46
మృతులు -0

# చంద్రగ్రహణం శాంతి అభిషేకాలకు పోటెత్తిన భక్తులు



## అభిషేకాల్లో పాల్గొన్న విఐపిలు

**శ్రీకాళహస్తి, నవంబరు 8 ప్రభాతవార్త:** సాధారణంగా గ్రహణ సమయాల్లో దేవాలయాలను మూసివేయటం గ్రహణం వీడిన తరువాత శుద్ధి చేసి అభిషేకాలు, అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి. అయితే నవగ్రహాలు, 27 నక్షత్రాలను తన అలంకారకవచంలో పొందుపరచుకున్న స్వయంభువు వాయులింగేశ్వరుని సన్నిధిలో 'గ్రహణ సమయంలో' శాంతి అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అయితే ఈ అభిషేకాలకు అంచనాలకు మించిన రద్దీ ఏర్పడుతుంది. ఎన్ని సార్లు శాంతి అభిషేకాలు నిర్వహిస్తున్నా ఆలయాధికారుల్లో మార్పు లేదు. ముందు జాగ్రత్త లేదు. విఐపిల దర్శనాలకు ఇస్తున్న ప్రధాన్యత సామాన్య భక్తుల దర్శనాలకు ఇవ్వటం లేదు. అదే మంగళవారం సాయంత్రం 'చంద్రగ్రహణ శాంతి అభిషేకాలో' చోటు చేసుకుంది. అభిషేక దర్శనానికి వేలాది మంది భక్తులు క్యూలైన్లలో నిలబడి నిరీక్షిస్తుండగా అదికారులు విఐపిలకు అభిషేకాల్లో కూర్చొబెట్టి సామాన్య భక్తుల పరిస్తితి ఆగమ్య గోచరంగా మారింది, పిల్లలతో వచ్చిన తల్లిదండ్రులు తన బిడ్డలను భుజాలపై ఎత్తుకొని నిరీక్షిస్తుండగా క్యూలైన్లలో భక్తులు పెరగటంతో 'హాహా కారాలు' ఆర్తనాదాలు చోటు చేసుకున్నాయి. అభిషేకాలకు శాసన సభ్యుని కుటుంబసభ్యులు, కర్నాటక ఇన్‌కం టాక్స్ చీఫ్ కమిషనర్, తిరుపతి అడిషనల్ ఎస్‌పి, తదితరులు హాజరు అయ్యారు.

**విభిన్న సంప్రదాయం:**
'గ్రహణాల సందర్భంగా దేవాలయాలను మూసి వేయటం గ్రహణం వీడిన తరువాత శుద్ధి చేయటం, పూజలు నిర్వహించటం ఆనవాయితి. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో భిన్న రీతిలో ఆచార వ్యవహారాలుంటాయి. మంగళవారం సాయంత్రం గ్రహణ కాలంలో వీధులన్ని నిర్మానుష్యమయ్యాయి.

అయితే శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులు, విఐపిలతో కిట కిట లాడింది. దాంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. అధికారులు ముందుగానే భక్తుల రద్దీని పరిగణలోకి తీసుకొని ఏర్పాట్లు చేపట్టారు. మంగళవారం ఆలయానికి భక్తుల తాకిడి పరిమితంగా ఉంటుంది. మధ్యాహ్నం రాహుకాల సమయంలో మాత్రం రద్దీ ఉంటుంది. అలాంటిది మంగళవారం గ్రహణం సందర్భంగా భక్తులు పోటేత్తారు. వేలాది మంది హాజరు కాగా పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

**గ్రహణకాల శాంతాభిషేకం:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే గ్రహణ కాలాభిషేకంను శాంతి అభిషేకంగా నిర్వహించిన్నట్లు అందుకు సంబంధించిన వివరాలను ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వివరించారు. సాధారణంగా గ్రహణం సందర్భంగా ఆలయాలను మూసివేసి గ్రహణం వీడిన తరువాత ఆలయాన్ని తీసి శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి తరువాత దర్శనాలకు అనుమతించటం జరుగుతుందన్నారు. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం సాయంత్రం 3గంటల 39 నిముషాల నుంచి 6.19 గంటల వరకు గ్రహణంలో స్వామి అమ్మవార్లను శాంతిపజేయుటకు అభిషేకాలను నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఐదు కాలాల్లో అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సాయంత్రం నిర్వహించే నాల్గవ కాలాభిషేకం సందర్భంగా శాంతి అభిషేకంగా నిర్వహించారు. కాగా నాల్గవ కాలాభిషేకంను సాయంత్రం 7గంటలకు నిర్వహించారు.

శాంతి అభిషేకానికి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. అయితే వచ్చిన భక్తులు అసంతృప్తి చెందకుండా చక్కటి ఏర్పాట్లును ఆలయ ఇఒ వికెసాగర్‌బాబు ఉదయం నుంచి ఆలయంలోనే తిష్ట వేసి పర్యవేక్షించారు. కానీ సాయంత్రం ఆచరణలో అంతా విఫలమైంది. భోళాశంకరునిరెప్పపాటు దర్శనానికి నోచుకోకుండా ఇబ్బంది పడ్డారు.





## జి20 లోగో, వెబ్‌సైట్ ఆవిష్కరించిన ప్రధానిమోడీ

### భిన్న సంస్కృతులను ప్రపంచానికి పరిచయంచేస్తాం

### లోగో ఆవిష్కరణలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 8:** భారత్‌లో జరగనున్న జి20 దేశాల సదస్సుకు సంబంధించి మంగళవారం ప్రధానిమోడీ జి20లోగో విడుదలచేసారు. కమలం గుర్తుతోపాటు సార్వత్రిక సమైక్యతనను సూచించే విధంగా ఉన్న లోగోను, అందుకు సంబంధించిన వెబ్‌సైట్ జి20ని విడుదలచేసారు. భారతీయ సంస్కృతిలో విజ్ఞానం, శ్రేయస్సుకు ప్రతీకలుగా ఉన్న దేవతలు కమలంలోనే ఆసీనులయ్యారని ఆసందేశంతోనే లోగోను రూపొందించినట్లు తెలిపారు. హిందూ దేవతలు సరస్వతి, లక్ష్మీదేవిలు ఇరువురు కూడా కమలంలోనే ఆసీనులయి ఉంటారని ఆయన గుర్తుచేసారు. కమలంలోగోలోని ఏడు రేఖలు ఏడు ఖండాలను సూచిస్తాయని, వసుదైవ కుటుంబం సిద్ధాంతాన్ని సూఐచిస్తుందని, ఒకే పుడమి, ఒకే కుటుంబం, అదే భవిష్యత్తును సూచిస్తుందని ఆయన అన్నారు.

జి20 దేశాలకు ఈసారి భారత్ అధ్యక్షత వహిస్తోంది. ఇప్పటివరకూ ఇండోనేసియా అధ్యక్షస్థానంలో ఉంది. డిసెంబరు ఒకటవ తేదీనుంచి భారత్ అధ్యక్షత వహిస్తుంది. వచ్చే ఏడాది నిర్వహించే జి20 సదస్సుకు సంబంధించి అనేక కసరత్తులుచేస్తోంది. ఢిల్లీకే పరిమితం కాకుండా భారత్‌లోని మరికొన్ని నగరాల్లో కూడా ఈ సదస్సులు జరుగుతాయి. దేశం నలుమూలల్లోను జి20 కార్యక్రమాలు కనిపిస్తాయని ప్రధానిమోడీ అన్నారు. దేశంలోని ప్రతిఒక్కరాష్ట్రం సొంత సంస్కృతి, సౌందర్య ప్రగతిని కలిగి ఉన్నాయని చెపుతూ రాజస్థానీలో పధారో ఎంహారే దేశ్ సందేశాన్ని లోగోపై చిత్రించారు. మళయాళంలో తమరు స్వాగత్ఛే, ఎల్లవరుక్కుం స్వాగతం, మధ్యప్రదేశ్‌లో అయితే ఆప్‌గా స్వాగత్‌హై, బెంగాలీ, తమిళ భాషల్లో కూడా సందేశాలను వెలువరించారు. ఉత్తరప్రదేశ్, హిమాచల్‌రాష్ట్రాలకు సంబంధించి అన్నిసీజన్లలో సందర్శిత కేంద్రాలని, ఉత్తరాఖండ్‌ను ఆధ్యాత్మిక స్వర్గసీమగాను ప్రకటించారు.

ఈ విభిన్న సంస్కృతులనే ప్రపంచానికి చాటిచెప్పాలనే దేశం లోని వివిధ నగరాల్లో జి20 సదస్సులు నిర్వహించాలనినిర్ణయించినట్లు మోడీ తెలిపారు. జి20 దేశాల్లో అర్జంటీనా, బ్రెజిల్, ఆస్ట్రేలియా, కెనడా, చైనా, యుకె, యుఎస్, యూరోపియన్ యూనియన్ దేశాలున్నాయి. ప్రపంచ జిడిపిలో 85శాతం జి20 దేశాలనుంచే వస్తున్నదని మోడీ చెప్పారు. అలాగే ప్రపంచజనాభాలో మూడింట రెండొంతులు జి20 దేశాల్లోనే ఉన్నట్లు తెలిపారు. భారత్ జి20 సదస్సులో 200 సమావేశాలవరకూ నిర్వహిస్తుందని, 32 వివిధ రంగాల్లో విభిన్న నగరాల్లో సాగుతాయని విదేశాంగశాఖ ప్రకటించింది. జి20 లోగో రూపకల్పనకోసం వేలాదిగా సృజనాత్మక ఆలోచనలు అందాయని, ఆ ఆలోచనలు, సూచనల ఫలితమే జి20 లోగో అని అన్నారు.



## రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న కేంద్రమంత్రి

**మంత్రాలయం,నవంబరు 8,ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని కేంద్ర పార్లమెంట్ వ్యవహారాలు, బొగ్గుగనుల శాఖమంత్రి ప్రహ్లాద్ జోషి మగళవారం దర్శించుకున్నారు. శ్రీమఠం అధికారులు కేంద్ర మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, అనుచరులపై ఐటి దాడులు

### రెండుకోట్లు నగదు.. రూ.100 కోట్ల విలువైన అక్రమ లావాదేవీలు గుర్తింపు

**న్యూఢిల్లీ, నవంబరు 8:** ఆదాయపు పన్నుశాఖ అధికారులు నిర్వహించిన ఆకస్మిక దాడులు సోదాల్లో వందకోట్ల రూపాయల విలువైన లెక్కలు తేలని లావాదేవీలుజరిగినట్లు గుర్తించింది. జార్ఖండ్ లోని ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై నిర్వహించిన దాడులు, సోదాల్లో ఈ గుట్టుబయటపడింది. తాజాగా వీరివద్దనుంచి రెండుకోట్ల నగదును కూడా స్వాధీనంచేసుకున్నారు. సిబిడిటి ఇందుకు సంబంధించి సమగ్ర ప్రకటన విడుదలచేసింది. మంగళవారం సుమారు 50 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. రాంచి, గోడ్డా, బెర్మో, దుంకా, జంషెడ్‌పూర్, ఛాయిబాసా ప్రాంతాలను, బీహార్‌లోని పాట్నా, హర్యానాలోని గురుగ్రామ్, పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కత్తాల్లో నిర్వహించిన సోదాల్లో పలు కీలక మైన ఆధారాలను సేకరించారు. ఈనెల 4వ తేదీనుంచి ఈ దాడులు సోదాలు కొనసాగాయి. ఎమ్మెల్యేల్లో ఒకరు కుమార్ జైమంగళ్ అలియాస్ అనూప్‌సింగ్, ప్రదీప్ యాదవ్‌లుగా వెల్లడి అయింది. బెర్మోస్థానం ఎమ్మెల్యేగా జైమంగళ్ ఎన్నికయ్యారు. రాంచిలో తన నివాసంలో మాట్లాడుతూ దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తామని వెల్లడించారు. జెవిఎంపినుంచి చీలికతో కాంగ్రెస్‌లోచేరిన యాదవ్ పోరియాహాత్ అసెంబ్లీస్థానంనుంచి గెలుపొందారు. జార్ఖండ్‌లోని




హేమంత్‌సోరెన్‌ప్రభుత్వంలో కాంగ్రెస్ మిత్రపక్షంగా కొనసాగుతోంది. బొగ్గు వాణిజ్యం వర్తకం రవాణా, సివిల్‌కాంట్రాక్టుల కేటాయింపు, ముడి ఇనుము వెలికితీత, దుక్క ఇనుము తయారీల్లో పలు అవకతవకలు జరిగినట్లు వెల్ల డించారు. ఇద్దరు ఎమ్మెల్యేలతోపాటు వారి అనుయాయుల ఇళ్లపైనా నిఘా పెంచారు.

దాడులు సోదాల్లో అనేక కీలకమైన ఆధారాలు పత్రాలతో పాటు డిజిటల్ సాక్ష్యాలను కూడా స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. పన్ను ఎగవేతలకు సంబంధించి, ఖర్చులను భారీగాపెంచి రాబడులు తగ్గినట్లు చూపించడం, నగదురూపంలో రుణాలు చెల్లింపులు, నగదు రసీదులు, ఉత్పత్తిని తగ్గించి చూపించడం వంటి అనేక లోపాలున్నట్లు సిబిడిటి వెల్లడించింది. అక్రమ సంపాదన మొత్తం స్థిరాస్తుల కొనుగోలుకు బదలాయించినట్లు ఐటిశాఖ వెల్లడించింది. సివిల్‌కాంట్రాక్టులు నిర్వహించే గ్రూపులు సరైన రికార్డులు కూడా నిర్వహించలేదని ఐటి శాఖ దాడుల్లో తేలింది. లెక్కల్లోకిరాని భారీ ముడి ఇనుము నిల్వలు కూడా గుర్తించారు. అయితే వీటి విలువలను ఇంకా మదింపుచేయాల్సి ఉందని సిబిడిటి తన ప్రకటనలో వివరించింది. జైమంగళ్ గత ఆగస్టునెలలోనే ముగ్గురు తన పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు సోరెన్‌ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలుచేస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదుచేసాడు. వారిలో ఇర్ఫాన్ అన్సారి, రాజేశ్ కచ్చప్, నమన్ బిక్సల్‌ఖకొంగరిలపై ఫిర్యాదులుచేసాడు.

జార్కండ్‌లోని యుపిఎ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు వీరంతా కుట్రలుచేస్తున్నట్లు ఆరోపించారు. ఫిర్యాదులు తర్వాత ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు వారివద్ద ఉన్న నగదుతో సహా బెంగాల్‌లోని కోల్‌కత్తాలో గత జులైలో అరెస్టు అయ్యారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధి రాజీవ్‌రంజన్ మాట్లాడుతూ బిజెపియేతర ప్రభుత్వాలను నిర్వీర్యంచేసేందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ కుట్రలు చేస్తోందని, ఆనాడు ముగ్గురు ఎమ్మెల్యేలపై ఫిర్యాదులు చేసిన జైమంగళ్‌పై ప్రతీకారంకోసమే ఈ దాడులునిర్వహించారని ఆరోపించారు.

## షార్ ఆసుపత్రి నర్సుకు రాష్ట్రపతి ప్రశంసలు

### రూపకళకు దక్కిన అరుదైన గౌరవం

**శ్రీహరికోట (తడ), నవంబరు 8 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ మెమోరియల్ ఆసుపత్రిలో సీనియర్ నర్సుగా పనిచేస్తున్న డి.రూపకళకు అరుదైన అవకాశం దక్కింది. కొత్త ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆమెకు దేశ ప్రథమ మహిళ నుంచి ప్రశంసలు దక్కాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ విభాగాలకు చెందిన వారి సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం 2020 సంవత్సరానికి గాను నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డును ప్రకటించారు. గతంలోనే ఈ అవార్డును ప్రకటించినప్పటికీ సోమవారం మరోసారి రాష్ట్రపతి భవన్‌కు వీరిని పిలిపించుకున్నారు. తెలంగాణలోని కొత్తగూడెంకు చెందిన డి.రూపకళ కొంతకాలంగా సతీష్‌ధవన్ మెమోరియల్ ఆసుపత్రిలో సీనియర్ నర్సుగా పనిచేస్తున్నారు. ఆమెకు ఈ అవార్డు దక్కడంతో ఆమె రాష్ట్రపతి భవన్‌కు చేరుకున్నారు. అక్కడ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో రెండేళ్ల అవార్డు



విజేతలతో కలిసి గ్రూపు ఫొటోదిగారు. గత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ వద్ద వర్చువల్ మీటింగ్‌లో ప్రశంసలు అందుకొని, ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్మువద్ద మరోసారి అభినందనలు అందుకోవడం పట్ల రూపకళ సంతోషం వ్యక్తం చేశారు. తనతో పాటు మరో ఇద్దరు ఏపీ ఆరోగ్య శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. మొత్తం 102 మంది రాష్ట్రపతి భవన్ దర్బార్ హాలులో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సౌదీలో స్వర్ణం సాధించిన నెల్లూరు జిల్లా వాసి




**అల్లూరు(నెల్లూరు), నవంబరు 8 ప్రభాతవార్త:** సౌదీ అరేబియాలో ఇటీవల జరిగిన బ్యాడ్మింటన్ పోటీలలో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా అల్లూరు వాస్తవ్యుడు మెహబ్‌షా స్వర్ణ పతకం సాధించడంతో మంగళవారం అల్లూరు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. మా గ్రామానికి చెందిన షేక్ సాహిద్, షాకీరాల కుమారుడు మెహబ్‌షా సౌదీ అరేబియాలో జరిగిన బ్యాడ్మింటన్ పోటీలలో స్వర్ణ పతకం, రెండు కోట్ల రూపాయల నగదు బహుమతి సాధించి భారతదేశానికి వన్నెతెచ్చాడని గ్రామస్తులు పేర్కొన్నారు. వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ స్వయం కృషితో ఇంతంటి స్థాయికి ఎదిగిన కుమారుడిని చూస్తుంటే ఆనందంగా వుందని, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తేవడంతో సంతోషంగా వుందని తెలిపారు. భారత ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులకు చేయూత నివ్వాలని తెలిపారు.

## ఇస్రోలో అగ్నిలెట్ ఇంజన్ హాట్ టెస్ట్

**శ్రీహరికోట (తడ), నవంబర్ 8 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ భవిష్యత్ రాకెట్ ప్రయోగాల కోసం మరో గ్రౌండ్ టెస్ట్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. మంగళవారం ఇస్రో ఒక ప్రకటన చేస్తూ అగ్నిలెట్ ఇంజన్ హాట్ టెస్ట్‌ను విక్రమ్ సారాబాయ్ స్పేస్‌సెంటర్‌లో విజయవంతంగా నిర్వహించినట్లు ప్రకటించింది. ఇటీవల క్రయోజనిక్ ఇంజన్ల అభివృద్ధిలో భాగంగా పలు స్థిర పరీక్షలను ఇస్రో చేపట్టింది.

ప్రస్తుతం ప్రయోగిస్తున్న క్రయో ఇంజన్లను క్రమేణా మార్పు చేస్తూ మండుతున్న వ్యవస్థలను తగ్గిస్తూ ఈ టెస్ట్‌లు నిర్వహిస్తోంది. సాధారణంగా సి-25 పేరుతో క్రయోజనిక్ దశ 25 టన్నులు కలిగి ఉంటుంది. ప్రస్తుతం సి-20 పేరుతో ఇంధన సామర్థ్యాన్ని తగ్గిస్తూ అభివృద్ధి చేస్తున్నారు. లో ఎర్త్ ఆర్బిట్ వరకు మాత్రమే రాకెట్లు ఉపగ్రహాలను మోసుకెళ్లాల్సి రావడంతో ఈ సామర్థ్యాన్ని తగ్గించినట్లుగా తెలుస్తోంది. మంగళవారం ఇస్రో ప్రకటించిన మేరకు ఇస్రో మరియు అగ్నికుల్ కాస్మోస్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య ఉన్న ఒప్పందం ప్రకారం తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్‌లో ఈ పరీక్షను పూర్తి చేశారు. అగ్నిలెట్ ఇంజన్ అనేది లిక్విడ్ ఆక్సిజన్ మరియు ఏవియేషన్ టర్బయిన్ ఫ్యూయల్‌ని ప్రొపెల్లెంట్లుగా ఉపయోగించే క్రయోజనిక్ ఇంజన్. ఈ ఇంజన్ అత్యాధునిక త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీ ద్వారా నిర్మించారు. ఈ పరీక్ష విజయవంతం కావడంతో ఇటీవల మహేంద్రగిరిలో జరిపిన మరో పరీక్ష కూడా విజయవంతమైన విషయాన్ని గుర్తు చేశారు. రేపటి అవసరాల కోసం మరిన్ని స్థిర పరీక్షలు ఇస్రో నిర్వహిస్తుందని పేర్కొన్నారు.

**కేరళలో ఇస్రో స్టాఫ్ అసోసియేషన్ ఉత్సవాలు**
కేరళ రాష్ట్రంలో మంగళవారం ఇస్రో స్టాఫ్ అసోసియేషన్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. శ్రీహరికోటతో పాటు దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాల నుంచి ఉద్యోగులు, అధికారులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరై విజయన్ ఈ ఉత్సవాలను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ హాజరై ఇస్రో ఉద్యోగులు మొదటి నుంచి చేస్తున్న కృషిని ప్రశంసించారు. కేరళకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, సీనియర్ శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.




ఇస్రో స్టాఫ్ అసోసియేషన్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల దృశ్యం

## ధాన్యం కొనుగోలు కోసం రైతుల ధర్నా

### ఎక్కడ స్టోరేజ్ చేయాలో తెలియక ఆందోళన

### బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్

**కాకినాడ, నవంబరు 8, ప్రభాతవార్త బ్యూరో:** జిల్లాలో ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చెయ్యడం లేదని, రైతులు ఆందోళనలో ఉన్నారని, తెలుగు దేశం పార్టీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతూ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు టిడిపి అధికార ప్రతినిధి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్‌విఎస్‌ఎన్ వర్మ ఆధ్వర్యంలో పలువురు రైతులు కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వర్మమాట్లాడారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గం రైతాంగానికి సుమారు 40శాతం గత దాల్వా సీజన్‌కు సంబంధించి ధాన్యం నగదు ఇంకా ప్రభుత్వం నుండి రావాల్సి ఉందన్నారు. ఈ ఏడాది తొలకరి దిగుబడికి సంబంధించి జిల్లాలోని, నియోజకవర్గంలో ఇప్పటి వరకూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరచుకోలేదన్నారు. కోతలు ప్రారంభం అయ్యి సుమారుగా పది రోజులు గడుస్తున్నా ప్రభుత్వం ఒక్క బస్తా ధాన్యం కొన్న దాఖలాలు కనపడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నియోజకవర్గం పరిధిలో ధాన్యం పెట్టుబడి నగదులు నేటికి రైతులకు చెల్లి ంచలేదన్నారు. ధాన్యం కొనుక్కునే విషయంలో ఆర్బీకే స్పందించడం లేదన్నారు.

రైస్ మిల్లర్స్‌కి రావాల్సిన 1800 కోట్లు ప్రభుత్వం ఇవ్వలేదని, ధాన్యం అసలు కొనుగోలు చెయ్యడం లేదన్నారు. ధాన్యం ఎక్కడ సో ్టరేజ్ చేసుకోవాలో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఇబ్బందులు అర్థం చేసుకుని కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేశారు. సత్వరమే స్పందించి గత ధాన్యం బకాయిలను, పెట్టుబడి నగదులు 6 పంటలకు సంబంధించి సుమారుగా 150 కోట్లు బకాయిలను తక్షణమే చెల్లించేలా మరియు తొలకరి పంటకు సంబంధించిన దిగుబడిని సత్వరమే కొనుగోలు చేసి రైతుల సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని కోరారు.

కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎస్‌విఎస్‌ఎన్ వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## దక్షణ మధ్య రైల్వే పూర్తి స్థాయి జనరల్ మేనేజర్‌గా ఎకె జైన్

### కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదం



**గుంతకల్లు రైల్వే, నవంబరు 8, ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే ఇన్‌చార్జ్ జిఎంగా పనిచేస్తున్న ఎజిఎం అరుణ్‌కుమార్ జైన్‌కు పూర్తిస్థాయి జనరల్ మేనేజర్‌గా పదోన్నతి కల్పిస్తూ రైల్వే బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టారు. గతంలో జిఎంగా పని చేసిన గజానన్ మాల్యా గత ఏడాది డిసెంబర్ 31న పదవి విరమణ గావించిన విషయం విధితమే. దీంతో ఈ ఏడాది జనవరి నుంచి మార్చి వరకు మూడు మాసాలకుగాను నైరుతతి రైల్వే జిఎం సంజీవ్ కిశోర్ దక్షిణ మధ్య రైల్వేకు ఇన్‌చార్జ్ జిఎంగా నియమించారు. ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు ఎజిఎంగా పనిచేస్తున్న జైన్ ఇన్‌చార్జ్ జిఎంగా విధులు నిర్వర్తించారు. అరుణ్‌కుమార్ జైన్ దక్షిణ మధ్య రైల్వే జోన్ పూర్తి స్థాయి జనరల్ మేనేజర్‌గా పదోన్నతి కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ నియామకాల కమిటీ చేసిన సిఫార్సుల మేరకు రైల్వే బోర్డు ఆదేశాల మేరకు జారీ చేసింది.

**కొత్త జనరనల్ మేనేజర్ నేపథ్యం..**
అరుణ్‌కుమార్ జైన్ గోరఖ్‌పూర్ ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్ నుంచి బ్యాచిలర్ డిగ్రీని, ఖరగ్‌పూర్ ఐఐటి నుంచి కంప్యూటర్ ఇంజినీరింగ్‌లో పిజి పూర్తి చేశారు. 1986వ బ్యాచ్‌లో భారతీయ రైల్వే సిగ్నల్ విభాగం ఎఎస్‌టిఇ అధికారిగా సర్వీసు ప్రారంభించిన ఆయన తన మూడున్నర దశాబ్దాల సర్వీసులో నార్దన్, సెంట్రల్, లక్నోలోని రిసెర్చ్ డిజైన్‌స్టాండర్డ్ సంస్థతో పాటు రైల్ టెల్ కార్పొరేషన్‌లలో వివిధ హోదాల్లో పనిచేశారు. దక్షిణ మధ్యరైల్వే జోన్ పరిధిలో ఇన్‌చార్జ్ జిఎంగా, అదనపు జనరల్ మేనేజర్‌గా, హైదరాబాద్ డిఆర్ఎంగా పనిచేస్తున్న సమయంలో ప్రయాణికుల మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి కీలక పాత్ర పోషించారు. ఈ సమయంలోనే హైదరాబాద్ డివిజన్ భద్రత, రక్షణ, పరివర్తన విభాగాలలో ప్రతిభా పురస్కారాలను సాధించింది. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే ఇన్‌చార్జ్ జిఎంగా నపిచేస్తున్న సమయంలో సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో సికింద్రాబాద్-ఖాజీపేట-బల్హార్షా, విజయవాడ డివిజన్ పరిధిలో ఖాజీ పేట-కొండపల్లి-గూడూరు విజయవాడ డివిజన్ పరిధిలో గుంతకల్లు డివిజన్ పరిధిలోని రేణిగుంట-గుంతకల్లు-వాడి సెక్షన్‌లతో సహా రైల్వే జోన్ పరిధిలో మొత్తం హైడెన్సిటీ మార్గంలో రైళ్ల వేగన్ని గరిష్టంగా 130 కిలోమీటర్ల వేగంతో రైళ్లను నడిపించే విషయంలో రైల్వే జోన్ గణనీయంగా వృద్ధిని సాధించింది. స్వర్ణచతుర్భుజి, అత్యధిక ట్రాఫిక్ సాంద్రతగల మార్గాలలో గరిష్ట వేగాన్ని సాధించింది. వీటితోపాటు ప్రస్తుతం జోన్ పరిధిలో నూతన రైలు మార్గాలు, డబ్లింగ్ రైలు మార్గాలు, విద్యుదీకరణ, వంటి భారీ ప్రాజెక్టు పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి.

## జెసి ప్రభాకర్‌రెడ్డి కలెక్టర్‌కి క్షమాపణ చెప్పాలి

### ఎమ్మెల్సీ శివరామిరెడ్డి డిమాండ్

**అనంతపురం, నవంబరు 8 ప్రభాతవార్త బ్యూరో:** తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి జిల్లాకలెక్టర్ నాగలక్ష్మిపట్ల ప్రవర్తించినతీరు.. మాట్లాడిన మాటలు చాలా క్షమించరానివని ఆయన తీరు అత్యంత గర్హనీయమని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి పత్రికా ముఖంగా వెల్లడించారు. జిల్లా కలెక్టర్ పట్ల జెసి ప్రవర్తించిన తీరు చాలా దుర్మార్గమని దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జెసి ప్రభాకర్‌రెడ్డి తన మాటలను వెంటనే వెనక్కి తీసుకుని కలెక్టర్‌కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే క్షమాపణ చెప్పి తన గౌరవాన్ని కాపాడుకోవాలని జెసిపికిసూచించారు. జిల్లా అధికారులు తమ శక్తి వంచన లేకుండా రాజకీయాలను అతీతంగా పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నారని అలాంటి వారిపట్ల కృతజ్ఞత చూపకపోయినా పర్వాలేదు అని అనుచితంగా ప్రవర్తించడం దుర్మార్గమని వెల్లడించారు. సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. అయితే అక్కడ కూడా వాటికి పరిష్కారం రకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. అంతేకానీ అధికారులను బెదిరించి వారి పట్ల అనుచితంగా ప్రవర్తించి వారిని తమ చెప్పుచేతుల్లో పెట్టుకోవాలన్న ఆలోచన దుర్మార్గం అన్నారు. జిల్లా కలెక్టర్‌గా నాగలక్ష్మి చాలా మంచి పేరు తెచ్చుకున్నారని విధి నిర్వహణలో నిస్వార్థంగా ప్రజలకు మంచి సేవలు అందించి ప్రజల మన్ననలను పొందారన్నారు.

వార్త

మాటల్ని తూటాలుగా చేసుకొని
సాగించేదే పోరాటం.
-జాన్ లాసెటర్

-రెమాండ్ మోలే

# మత్తు ముప్పులో యువతరం!


మాదకద్రవ్యాల వ్యసనం వినాశనానికి దారితీస్తుందని,దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా పాలకులు పదేపదే చెప్తున్నా అంతకు రెట్టింపుస్థాయి లో యేడాదియేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా ఈ వ్యసనం ఇరవైఏళ్లలోపు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరొకవైపు నేరాల సంఖ్య అదుపులేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాలమత్తులో వారు ఏం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకునేందుకు హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు.అక్కడా ఇక్కడా అని కాదు అనేక దేశాలతో పాటు భారతదేశంలో ఈ మహమ్మారి విజృంభించిపోతున్నది. ఇటు తెలంగాణలోనూ, అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ మారుమూల అటవీ ప్రాంతాల్లో మాదకద్రవ్యాల ముఠాలు ప్రమాదకరంగా విస్తరిస్తున్నాయి. మెక్సికోలోని మాదకద్రవ్యాల అక్రమరవాణా వ్యాపారం విలువ ఇప్పుడు ఇరవైవేల కోట్ల డాలర్లకుపైగా చేరి ఉంటుందని అనధికార అంచనా. ఇది యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. అఫ్ఘానిస్థాన్, ఇతర గల్ఫ్‌దేశాల్లోనూ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా భారత్‌లో ముక్కుపచ్చలారని చిన్నారులను కూడా మాదక మహమ్మారి వదిలిపెట్టడం లేదు. గతంలో విజయవాడ పరిసర ప్రాంతాల్లో కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు మత్తుమందులు వినియోగిస్తున్నట్లు వెలుగుచూసింది. మాదకద్రవ్యాలను ఉచితంగా అందిస్తూ చిన్నారులను ఒకవ్యూహం ప్రకారం ఈ రొంపిలోకి దించుతున్నారు. వాటికి బానిసలుగా చేసి ఆ తర్వాత రవాణా, సరఫరాలకు ఉపయోగించుకుంటున్నారు. తాజాగా హైదరాబాద్‌లో గంజాయి నుంచి తీసిన హష్‌ఆయిల్‌తో చాక్లెట్లు తయారు చేసి ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్న యువకుడిని హైదరాబాద్ నార్కోటిక్ పోలీసులు పట్టుకున్నారు. నార్సింగ్‌కు చెందిన ఈ ఇరవైరెండేళ్ల యువకుడు ఇంట్లోనే వీటిని తయారు చేస్తున్నాడు. ఆయన ఎంతకాలం నుంచి తయారుచేస్తున్నాడో, ఎవరెవరికి సరఫరా చేస్తున్నాడో స్పష్టంగా తెలియక పోయినా గత శనివారం పోలీసులు అరెస్టు చేసే సమయంలో దాదాపు ఐదులక్షల రూపాయల విలువ చేసే డ్రగ్ చాక్లెట్లు నలభైగ్రాముల హష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నట్లు నగర పోలీసు కమిషనర్ వెల్లడించారు. ఆ యువకుడు యూనివర్సిటీఆఫ్ ఫీనిక్స్‌లో ఆన్‌లైన్‌లో బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సు చేస్తున్నాడు. గంజాయి హష్‌ఆయిల్‌కు బానిసగామారి ఈ-సిగరెట్‌లు,డ్రగ్ బ్రౌనీలు విక్రయించడం ప్రారంభించి అంతగా లాభసాటి గా లేకపోవడంతో విశాఖపట్టణం చింతపల్లి అడవుల నుంచి హష్ ఆయిల్ తెప్పించుకొని డ్రగ్ చాక్లెట్ల తయారీకి శ్రీకారం చుట్టాడు. అతని ఖాతాదారులంతా యువకులేనని అందులో యాభైశాతం అమ్మాయిలున్నారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.చాలావరకు ప్రముఖ కుటుంబాలకు చెందిన వారేకావడంతో తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి రహస్యంగా ఉంచినట్లు పోలీసులు వెల్లడించారు. తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాలని అభ్యర్థించారు. ఇక హైదరాబాద్, గోవా నుంచి మాదకద్రవ్యాలు సరఫరా చేస్తున్న కీలకమైన ముఠాలోని ప్రధాన వ్యక్తి అడ్విన్ న్యూన్స్‌ను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. చాలాకాలంగా పోలీసులకు దొరకకుండా తిరుగుతున్న అడ్విన్‌న్యూన్స్‌ను ఒక వ్యూహంప్రకారం వలపన్ని ప్రత్యేక బృందాలతో అతి కష్టంగా పట్టుకోగలిగారు. గోవాలోని రెస్టారెంట్‌లో పనిచేస్తున్న ఈయన అక్కడికి వచ్చే విదేశీ సందర్శకులతో సంబంధాలు పెట్టుకొని మాదకద్రవ్యాల వ్యాపారానికి తెరలేపారు.దేశవ్యాప్తంగా నెట్‌వర్క్‌నుసృష్టించుకున్నాడు. ఈ వ్యాపారంలో వందల కోట్ల రూపాయల ఆస్తులను సంపాదించుకోగలిగారు. ఇతని ఖాతాదారుల్లో యాభై,అరవైవేల మందికిపైగా ఉన్నట్లు పోలీసులదర్యాప్తులో వెల్లడయింది. తెలుగురాష్ట్రాల్లో వెయ్యి, పన్నెండు వందల వరకు ఉన్నారు. మనదేశంలోనే ఇలాంటి వారెందరో ఉన్నారు.నిరాటంకంగా వ్యాపారంకొనసాగిస్తున్నారు. డ్రగ్స్ రాకెట్‌లో సామాన్యులు, సంపన్నులు విద్యార్థులు, ఉద్యోగులు అనే బేధం లేకుండా పబ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్‌లే కాకుండా అపార్ట్‌మెంట్లు, విద్యాసంస్థలు, కొన్ని ఐటి కంపెనీలు కూడా మత్తు క్రయవిక్రయాలకు అనుకూలంగా మలుచుకునేందుకు నిరంతరం ప్రయత్నం జరుగుతూనే ఉంది. ఇక కొందరు నైజీరియన్‌లు నేరాలు చేసేందుకే భారత్‌కు వస్తున్నట్లు గతంలో హోంశాఖ వెల్లడించింది. మొత్తం మీద మత్తువినియోగం భారత్‌లో ఊహించని విధంగా పెరిగిపోతున్నది. పదేళ్లక్రితం హెరాయిన్ వినియోగం దాదాపు ఇరవై టన్నులుకాగా ఇప్పుడది పది,ఇరవై రెట్లకు పెరిగి ఉండవచ్చునని అంచనా. ఈ మత్తు పదార్థాల వల్ల మెదడు, గుండె, జీర్ణాశయం,కాలేయం వంటి శరీరభాగాలపై తీవ్రప్రభావం చూపడంతో వ్యాధిగ్రస్తులు అవుతున్నారు. అన్నింటికంటే మించి నల్లమందుతో ఆరోగ్యాన్ని సర్వనాశనం చేసుకుంటున్న యువత ఐదుదేశాల్లో భారీగా ఉన్నట్లు బయటపడింది.ఆ జాబితాలో భారత్ కూడా ఉండటంగమనార్హం. కోట్లాది రూపాయలు విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడుతున్నా, పెద్ద ఎత్తున అరెస్టు చేస్తున్నా ఈ వ్యాపారం మాత్రం ఆగడం లేదు.ఏదిఏమైనా యువత భవిష్యతును తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. మాటలతో కాకుండా ఆచరణలో చూపి నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛందసంస్థలు,పౌరులు అందరూ కలిసికట్టుగా త్రికరణశుద్ధిగామాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞంలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశం లేదు.

మాటల ద్వారా నీ శత్రువుని మిత్రునిగా మార్చుకోలేకపోవచ్చు. కానీ మిత్రుడిని శత్రువుగా మార్చుకోవచ్చు.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

వ్యర్థమైన మాటలు వేలాదిగా చెప్పడం కన్నా శాంతిని, కాంతిని ప్రసాదించే ప్రయోజనకరమైన మాట ఒక్కటి చాలు.



గౌతమ బుద్ధుడు

## ప్రజావాక్కు



### రోడ్డు పక్కన బావులతో ప్రమాదాలు

రాష్ట్రవ్యాప్తంగా వివిధజిల్లాల్లో రహదారుల వెంబడి ఉన్నటువంటి బావులు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో ప్రమాదాలు జరిగి బావిలో పడి మృత్యువాతపడుతున్న సంఘటనలు కోకొల్లలు. తాజాగా మహబూబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రం దగ్గర ఒక కారు అదుపు తప్పి పక్కనే ఉన్న బావిలో పడి నలుగురు మరణించిన ఘటన అందరినీ కలచివేసింది. ప్రధాన రహదారుల వెంట ఉన్నటువంటి బావుల వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా మూలమలుపు వద్దచెట్లు పెరిగి బావులు కనిపించకుండాపోవడంతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పక్కన గల బావుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### సరిపడా బస్సులు తిప్పాలి

రాష్ట్రంలో హైదరాబాద్ మహానగరంలో విద్యార్థులకు, ప్రజలకు సామాన్యులకు సరిపడా బస్సులులేక ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులు ఆర్టీసీబస్సుల్లో ప్రమాదకరంగా ఫుడ్‌బోర్డు ప్రయాణం చేస్తున్నారు. పల్లెల్లో, హైదరాబాద్‌లో ఈ పరిస్థితి దారుణంగా ఉంది. 60సీట్ల సామర్థ్యం గల బస్సులో ముందు నుంచి వెనక్కి వరకూ దాదాపు100 మందిని కుక్కుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులకు తీరని శోకం తప్పదు. ప్రభుత్వం,ఆర్టీసీకి చెడ్డపేరు వస్తుంది.ఇవి దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్ సహా రాష్ట్రంలోని మారుమూల పల్లెలకు సరిపడ బస్సులు తిప్పాలి. లేదా కనీసం ఉదయం 6-10, సాయంత్రం 4-8 మధ్యలోనైనా ఎక్కువ బస్సులు నడపాలి.

-తలారి గణేష్, వెల్లంకి యాదాద్రి జిల్లా

### ప్రకృతి సంపద దోపిడీ!

ప్రకృతి సహజ సిద్ధంగా ఏర్పడిన గుట్టలు, కొండలపై అక్రమార్కుల కన్నుపడింది.దీంతో పచ్చటి చెట్టలతో ఆహ్లాదకరంగా కనిపించాల్సిన గుట్టలు, కొండలు స్వరూపాన్ని కోల్పోవడమే కాక వాటి ఉనికే ప్రశ్నార్థకమైంది. ఎర్రమట్టి, తెల్లరాయిని వివిధ పనుల నిమిత్తం తరలిస్తున్నారు. అభివృద్ధి పనుల పేరు చెప్పి అనుమతికిమించి మట్టినితరలిస్తూ కొందరు లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నారు. మట్టిని రవాణాకురెవెన్యూశాఖ అనుమతి పొంది మైనింగ్ శాఖకు ముందుగా రాయల్టీ చెల్లించి అనుమతులు తీసుకోవాలి.ఆ తర్వాతనే మట్టితవ్వకాలు ప్రారంభించి చెల్లించిన రాయల్టీకి తగ్గట్టుగానే తరలింపు జరగాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మునుగోడు మన గోడు కాదులే!

మునుగోడు ఎన్నికల ఫలితం ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాల్లో జరిగిన ఏడు ఉప ఎన్నికల ఫలితాల గురించి అట్టే ఆలోచించడానికి ఏమీ లేదు. ఎవరి స్థానాల్లో వారున్నారు. ఎవరూ పెద్దగా లాభపడింది లేదు. నష్టపోయింది లేదు. చివరకు కాంగ్రెస్ కూడా ఈ ఫలితాల పట్ల బాధపడిపోనక్కర్లేదు. అంటే పరిమాణంలోను, ప్రమాణంలోనూ అంత ప్రాధాన్యత ఉన్న ఎన్నికలు కాదు. ఏడు స్థానాల్లో నాలుగు స్థానాలు బిజెపి గెలుచుకుంది. అందులో మూడు గతంలో తాను ప్రాతినిధ్యం వహించినవే. నిలుపుకుంది. ఇంకో రెండు స్థానాల ఎన్నికలు బిజెపిలోకి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేరగా వచ్చినవి. అందులో ఒకటి వచ్చింది ఒకటి పోయింది. అందరి దృష్టి తెలంగాణలో మునుగోడుపై ఉండింది. ఎందుకంటే అక్కడి అధికార పార్టీ తెరాస బిజెపి వ్యతిరేకపార్టీగా జాతీయ స్థాయిలో రూపుదిద్దుకోనుంది.పైగాఅక్కడి శాసనసభ ఎన్నికలు ఏడాదికే రానున్నాయి. ఇలాంటి పరిస్థితిలో అది గెలవడం చాలా అవసరం.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### సుప్రీంకోర్టు వ్యాఖ్యలు కనువిప్పు కావాలి!

గత మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం వివాదాస్పద, ప్రజావ్యతిరేక, చట్ట వ్యతిరేక నిర్ణయాలు చేయడం, కోర్టులు ఆయా నిర్ణయాలను కొట్టివేయడమే కాకుండా ప్రభుత్వ ఉద్దేశ్యాలను తప్పుపడుతున్నారు.తాజాగా మాజీ మంత్రి నారాయణ ముందస్తు బెయిల్ కొట్టివేయాలని సుప్రీంకోర్టుకు వెళితే సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుబట్టడం ప్రభుత్వానికి కనువిప్పుకావాలి.పాలన అంతాకోర్టుల చుట్టూ తిరుగుతూ, అయిదు కోట్ల మందిని కోర్టుల చుట్టూ తిప్పడం పాలకులకు సిగ్గుచేటు. గతంలో ఎప్పుడూఇంతటి అధ్వానపు పాలన చూడలేదు.ప్రజలపైమోయలేని పన్నులభారంమోపుతూ,ఆ డబ్బంతా కోర్టు ఖర్చులకు వినియోగించడాన్ని ఎవరూ హర్షించరు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పాలకులు సిగ్గుపడాలి!

అధికార పార్టీకి చెందిన ఓ నేత జన్మదిన వేడుకల్లో మహిళల అర్థనగ్న ప్రదర్శన, రికార్డింగ్ డ్యాన్సులు చేయడం, అందులో ఓఎస్సై పాల్గొని చిందులు వేయడం రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పతనాన్ని సూచిస్తున్నది. పాలకులు ఎప్పుడైతే పోలీసు వ్యవస్థను తమ రాజకీయ అవసరాలకు వాడుకోవడం మొదలెట్టారో అప్పుడే పోలీసుల్లో క్రమశిక్షణ లేకుండాపోయింది. ఇలా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నవారు కోర్టుల చివాట్లు తినడం,సస్పెండ్ కావడం ఇందుకు పాలకులు సిగ్గుపడాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# హిమగిరులలో కమలమా! హాస్తమా?

బిజెపి గత అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు అమలులో విఫలమైనందున మార్పును కోరు తున్న హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు ఈసారి కాంగ్రెస్‌నే అధికారంలోకి తెస్తారని కాంగీయుల ధీమా. రాహుల్ గాంధీ భారత్‌జోడో పాద యాత్ర విరామంరోజున హిమాచల్‌లో ప్రచారం చేస్తారంటున్నారు. అయితే ఇటీవల వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఏడు ఉపఎన్నికల్లో 4 స్థానాలను బిజెపి గెలుచుకున్నందున రెండింజన్ల వృద్ధికి హిమాచల్ ప్రజలు ఓటేస్తారని కమలనాథుల విశ్వాసం.



పతకమూరు దామోదర్ ప్రసాద్

భారతకు శిరస్సు వంటి హిమగిరులలో ఈశాన్యాన వున్న12 పర్వతమయ జిల్లాలతో కూడిన హిమాచల్‌ప్రదేశ్ 14వ శాసనసభకు నవంబర్ 12న జరుగనున్న ఎన్నికలలో అధికార బిజెపి, కాంగ్రెస్, కేజ్రీవాల్ ఆమ్‌ఆద్మీ పార్టీ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాయి. వరుసగా రెండోసారి అధికారంలోకి రావడానికి బిజెపి చెమటోడుస్తుండగా,ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ గట్టిప్రయత్నమే చేస్తోంది. ఆమ్ ఆద్మీపార్టీ కూడా రంగంలోఉన్నా పోటీ ప్రధానంగా కమలం-హస్తం పార్టీల మధ్యే నువ్వా,నేనా అనేరీతిలో సాగుతోంది. బిజెపి తరపున ప్రధాని శ్రీ నరేంద్రమోడీ, ఆపార్టీ జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ప్రభృతులు విస్తృతంగా ప్రచారం సాగిస్తూ రెండోసారి కూడా కమలం పార్టీనిగెలిపిస్తే డబుల్ ఇంజన్ (కేంద్రం-రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాలు) సర్కార్ హిమా చల్‌ప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత సంపదవంతంగా అభివృద్ధి చేస్తుం దని ఓటర్లకు పిలుపు ఇచ్చారు. కాంగ్రెస్ తరపున ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్‌బాగేల్, రాజస్థాన్ ఉప ముఖ్యమంత్రి నవిన్ పైలట్ ప్రభృతులు విస్తృతంగా ప్రచారం సాగిస్తూ ఈసారి హిమా చల్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజల గోడు పట్టించుకోని కమలంపార్టీని గెలిపిస్తే వట్టిమాటలు తప్పితే అభి వృద్ధి శూన్యమని ఓటర్లకు గుర్తు చేస్తున్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఐదేళ్ల అధికారంలో ఉన్న పార్టీ రెండోసారి గెలవకపోవడం ఆనవాయితీగా ఉంది.అందువల్లనే ఈసారి అధికారం తమదేనని కాంగ్రెస్ ధీమాగా ఉంది. అయితే బిజెపి కాంగ్రెస్‌లను గ్రూపు తగాదాలు పీడిస్తున్నాయి. సిమ్లా (పట్టణ) నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేబినెట్ మంత్రి సురేష్ భరద్వాజ్ సహా 11 మంది ప్రస్తుత ఎమ్మెల్యేలకు టిక్కెట్లు నిరాకరించడం ద్వారా ప్రభుత్వం పట్ల గల ప్రజ్యాతిరేకతను తగ్గించడానికి కమలనాథులు ప్రయత్నిస్తున్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లో కాకలుతీరిన కాంగ్రెస్ యోధుడు, మాజీముఖ్యమంత్రి వీరభద్రసింగ్ లేకపోవడం ఆ పార్టీకి వెలితిగా ఉన్నా ఆయన సతీమణి శ్రీమతి ప్రతిభాసింగ్ అన్నీతానై ప్రచారం సాగిస్తుండటం కలిసివస్తుందంటున్నారు.బిజెపి రెండోసారి అధికారంలోకి వస్తే హిమాచల్‌లో ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తామని, యువతకు ఉద్యోగ,ఉపాధికల్పనకు, ఐదువైద్యకళాశాలలతో పాటు మహిళా సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని, 33శాతం రిజర్వేషన్లు ఇస్తామని కమలం పార్టీ అధినేత జెపినడ్డా ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు హామీ ఇచ్చారు. చిన్న రైతులకు యేటా రూ.3వేలు సహాయంగా ఇస్తామని, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఇచ్చే రూ. 6వేలకు ఇది అదనమని, ఆపిల్‌రైతులపై 12 శాతంకంటే జిఎస్టీ ఎక్కువగా లేకుండా చర్యలు చేపడతామని, మూడు ఉచిత సిలెండర్లు, దశల వారీగా ఎనిమిది లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అందుకోసం రూ.900 కోట్లతో అంకుర




నిధిని ఏర్పాటు చేస్తామని, ప్రతి నియోజకవర్గంలో సంచార్ వైద్యశాలలను రెట్టింపు చేస్తామని, 6 నుండి 12 తరగతి వరకు చదివే బాలికలకు ఉచిత సైకిళ్లు, కళాశాల విద్యార్థినులకు ఉచిత మోపెడ్ వాహనాలు,ఉచిత వైద్యం అందిస్తామని,ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలలో అసమానతలు తొలగిస్తామని బిజెపి తనఎన్నికల హామీల పత్రంలో వాగ్దానం చేసింది. కాగా కాంగ్రెస్‌పార్టీ సైతం లక్షన్నర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, రూ.680 కోట్ల అంకుర నిధిఏర్పాటు చేసి ఒక్కోనియోజకవర్గంలో ఉపాధికల్పన పథకాలకు రూ.10 కోట్లు ఇస్తామని,సంచార క్లినిక్‌లు పెంచి ఆరోగ్యచికిత్సలు మెరుగుపరుస్తామని, ఆంగ్ల మాధ్యమం పాఠశాలలు ప్రారంభిస్తామని, ఒక్కో రైతు కుటుంబం నుండి పదిలీటర్ల పాలు కొంటామని, ఆపిల్‌కు గిట్టుబాటు ధర, ఇతర పంట లకు కనీస మద్దతు ధర కల్పిస్తామని,300యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని, మహిళలకు నెలకు రూ.1500 అలవెన్స్ అందిస్తామని, ప్రభుత్వ ఉద్యోగులకు రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ వలె పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ వాగ్దానం చేసి జనాన్ని ఆకర్షిస్తోంది. హిమాచల్ ప్రదేశ్ 68 శాసనసభ స్థానాలకుగాను ప్రస్తుత సభలో పాలక బిజెపి 43 స్థానాలలో శ్రీజైరామ్ ఠాకూర్ ముఖ్యమంత్రిగా పాలన సాగిస్తుండగా కాంగ్రెస్‌కి 22 స్థానాలున్నాయి. సిపిఐకి శ్యామ్‌సింగ్ చౌహాన్,సిపిఎంకు రాకేష్ సింఘాల్, ఆమ్ ఆద్మీపార్టీకి సుర్జిత్‌సింగ్ ఠాకూర్ శాసన సభలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 413 మంది పోటీలో ఉన్నారు. వీరిలో ముగ్గురు బిజెపి తిరుగుబాటు అభ్యర్థులూ ఉన్నారు. ఆమ్‌ఆద్మీ అన్నిస్థానాలకు సిపిఎం 11, సిపిఐ1, బిజెపి 53 స్థానాలకు పోటీ చేస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్ సామాజిక స్వరూపాన్ని చూస్తే జనాభాలో 33శాతం రాజపుత్రులు (ఠాకుర్లు) 27శాతం ఎస్‌సిలు, బిసిలు 14శాతం, బ్రాహ్మణులు 18 శాతం, ఎస్టీలు ఆరుశాతం ఉన్నారు. తలసరి ఆదాయం రూ. 2,12,262, నిరుద్యోగిత 5.2 శాతం,జిడిపిలో సేద్యంద్వారా 14శాతం, పరిశ్రమల ద్వారా 40 శాతం, సేవా రంగంద్వారా లభిస్తోంది.హిమాచల్ పండ్లతోటలు, ఆపిల్ ఎగుమ తుల ద్వారా యేటా మూడు బిలియన్ల ఆదాయం లభిస్తోంది. ఎన్నో సుందరప్రదేశాలు, యాత్రస్థలాలున్నా మౌలిక వసతులలేమి, తగిన రవాణా, అవిద్య,కమ్యూనికేషన్ సౌకర్యాలు, లేకపోవడం పెట్టుబడులు, నిపుణులైన కార్మికులకొరత అభివృద్ధికి అవరోధాలు.ఆమ్ ఆద్మీపార్టీరంగలో ఉన్నా పోటీ బిజెపి కాంగ్రెస్ మధ్యేనని, 46శాతం ఓట్లు, 41 సీట్లు, కాంగ్రెస్ 42 శాతం ఓట్లు 25 సీట్లు సాధిస్తామని ఎన్నికల సర్వేలు చెబుతున్నాయి.అయితే నాలుగు శాతం ఓట్ల అంచనాలున్నందున ప్రభుత్వ వ్యతిరేకత కాంగ్రెస్‌కు కలిసొస్తుందని హస్తంనేతల ఆశ. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,ప్రియాంక గాంధీప్రభృతులు ప్రచారంతో కాంగ్రెస్ విజయా వకాశాలు మెరుగవుతాయంటున్నారు.బిజెపి గత అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు అమలులో విఫలమైనందునమార్పును కోరు తున్న హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు ఈసారి కాంగ్రెస్‌నే అధికారంలోకి తెస్తారని కాంగీయుల ధీమా. రాహుల్ గాంధీ భారత్‌జోడో పాద యాత్ర విరామంరోజున హిమాచల్‌లో ప్రచారం చేస్తారంటున్నారు. అయితే ఇటీవల వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఏడు ఉపఎన్నికల్లో 4 స్థానాలను బిజెపి గెలుచుకున్నందున రెండింజన్ల వృద్ధికి హిమాచల్ ప్రజలు ఓటేస్తారని కమలనాథుల విశ్వాసం. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# ప్రమాణాల పాటింపుపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి



రామకిష్టయ్యసంగన భట్ల

వస్తువులన్నింటికీ నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని నిబంధనలు ఉన్నా, సర్వం నాసిరకం అవుతున్న నేటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు ప్రతి వస్తువు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రపంచం లేదా అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 9న నిర్వహించబడుతుంది. నవంబర్ 9, 1989న ప్రపంచంలో మొదటిసారిగా ఈ దినం జరుపుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు తమతమ దేశాలలో ప్రమాణాలను నిర్ణయించిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజినీర్స్ (ఏఎస్ఎంఈ), ఇంటర్నేషనల్ ఎలక్ట్రోటెక్నికల్ కమిషన్ (ఐఈసీ), ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్‌ఓ), ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయు), ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజినీర్స్ (ఐఈఈఈ), ఇంటర్నెట్ ఇంజినీరింగ్ టాస్క్‌ఫోర్స్ (ఐఈటిఎఫ్) వంటి ప్రమాణాల అభివృద్ధి సంస్థలలో వినియోగదారులు, నియంత్రకాలు,పరిశ్రమలలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు నాణ్యతా ప్రామాణీకరణ ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం ఈ దిన ఉద్దేశ్యం. వేలాదిమంది నిపుణుల కృషిని గుర్తు చేస్తూ జరుపుకుంటారు. 1946, అక్టోబరు 14న లండన్‌లో జరిగిన సమావేశంలో 25 దేశాల ప్రతినిధులు పాల్గొని వినియోగదారులకు ప్రామాణికమైన, నాణ్యమైన వస్తు ఉత్పత్తులను అందిచేందుకు అంతర్జాతీయ ప్రమాణిక సంస్థను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. ఒక సంవత్సరం





తరువాత అంతర్జాతీయ ప్రమాణిక సంస్థ ఏర్పాటైంది. ప్రస్తుతం ఈ సంస్థలో 125 సభ్యదేశాలు ఉన్నాయి. ప్రామాణీకరణ ప్రాముఖ్యత గురించి పరిశ్రమలు, వినియోగదారులలో అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలోని జాతీయ సంస్థలు వేర్వేరు రోజుల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. 2014లో యునైటెడ్ స్టేట్స్ 2014, అక్టోబరు 23న ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని నిర్వహించింది. కెనడా దేశపు జాతీయ అక్రెడిటేషన్ బాడీ అయిన స్టాండర్స్ కౌన్సిల్‌ఆఫ్ కెనడా (ఎస్.సి.సి) అంతర్జాతీయ సంస్థలతో కలిసి ప్రపంచప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. 2012లో స్టాండర్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అక్టోబరు 12 శుక్రవారం రోజున ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంది.1947లో భారతదేశంలో బ్యూరోఆఫ్ ఇండియన్‌స్టాండర్స్ చట్టాన్ని ఆమోదించి బ్యూరోను ఒక శాసనబద్ధమైనా సంస్థగా మార్చారు. అప్పటి నుంచే ఐ.ఎస్.ఐ ముద్ర ప్రకటితమైంది. ఈ ముద్రగల వస్తువులు నాణ్యతకలిగినది. 1947లో భారతీయ ప్రమాణాల సంస్థ మొదటి రెండువిభాగాలను ఏర్పాటు చేసింది. ఒకటి బట్టలకు, రెండవది ఇంజినీరింగ్‌కు సంబంధించినది. ఈ సంస్థ నిర్ణయించిన తొలిప్రమాణం ఏమిటోతెలుసా,మనజాతీయ పతాకంఎంత పొడవు,వెడల్పు ఉండాలన్నది ఈ సంస్థ నిర్ణయించింది. 1951లో ఆనాటి ప్రధాన మంత్రి జవ హర్‌లాల్ నెహ్రూ సంస్థ కార్యాలయంలో స్వీకరించారు. అంతేకాదు మెట్రిక్ విధానాన్ని దేశంలో1955లో ప్రవేశపెట్టారు. తర్వాత తూనికలు, కొలతల పరిమాణాన్ని చట్టాన్ని ఆమోదించింది. కాలక్రమంలో టెలికమ్యూనికేషన్స్ టీకాలు, నూనెగింజలు, తాగునీరు, పాడి పరిశ్రమ వంటివి కూడా ఈ సంస్థ పరిధిలోకి చేర్చారు. ఐఎస్ఐ మార్కుసంస్థ అనుమతిలేనిదే ఎవరూ వాడకూడదు.అన్ని సాంకేతిక పరీక్షలు,తినిఖీలు నిర్వహించిన దరిమిలా ఒక సంవత్సరానికి ఐఎస్ఐ లైసెన్స్ ఇస్తుంది. ప్రతీసంవత్సరం రెన్యువల్ చేసుకోవాలి. ప్రమాణాలు నిర్ణయించడానికి ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు ఈ రోజునే ప్రారంభించాయి. ●

# తెలుగు కథా వెలుగు కొండ రాచకొండ



రమాప్రసాద్ ఆదిభట్ల

క్లాసుఘోరు జీవితాల / కట్టడాల మేస్త్రి/ నవరసాల సెలయేరు విశ్వనాథ శాస్త్రి' ఏక కాలంలో విభిన్నమైన ఉద్వేగాలను, ఉద్రేకాలను కలిగించడం రావిశాస్త్రి ప్రత్యేకత అని అంటారు మహాకవి శ్రీశ్రీ. ఆధునిక తెలుగు సాహిత్యానికి దొరికిన మేలిమి బంగారం రావిశాస్త్రి. సాహితీ రస సింగారం రావిశాస్త్రి. కథ, నవల, నాటకాల రూపంలో వన్నె తరగని, చిన్నెలు చెరగని, సాహితీ సిరుల వినూత్న సౌందర్యం రావిశాస్త్రి. తెలుగు దనానికి, టెంపర్ తనానికి, అచ్చతెనుగు ఆథారిటీ రావిశ్రాస్తి.ఆధునిక తెలుగు కవిత్వానికి అసలు సిసలు బ్రాండ్ సంతకం మహాకవి శ్రీశ్రీ అయితే, జిలుగులు విరజిమ్మే తె(వె)లుగు కథలకు అచ్చమైన సిసలైన తెలుగు చిరునామా రావిశాస్త్రి. రావిశాస్త్రి కథలు తెలుగు కథలైనా, వస్తువు మాత్రం విశ్వజనీకమై విశ్వకథల విస్తృతిలో ఉంటాయి. శతాబ్దాల కిందట ఒక రావి గౌతముడిని ప్రభావితం చేసింది. ఈ శతాబ్దంలో ఒక రావి తెలుగు వారిని ప్రభావితం చేసి, ఎందరినో ప్రబుద్ధులను చేస్తోంది. అదే రావి శాస్త్రీయం అన్నారు శ్రీశ్రీ. ఇంట్లో విశ్వం, పేదల ప్లీడరుగా చాత్రిబాయి, పెద్దవాళ్లకు శాస్త్రిగారు, కోర్టులో ఆర్వీయస్, సాహితీ లోకానికి రావిశాస్త్రి మొత్తంగా వేయి వెలుగుల రచనా క్రాంత మూర్తి, తెలుగు దీప్తి రాచకొండ విశ్వనాథశాస్త్రి. శాస్త్రిగారి సంభాషణలు గొప్ప వేగంతో మనస్తత్వం చిత్రీకరణలా ఉంటాయి. మాండలీక లయ తాళాలతో సాగే అలంకారిక శిల్ప దృశ్యశైలి రావిశాస్త్రి సొంతం. ప్రత్యేక పదప్రయోగానికి, వాక్య విన్యాసానికి రావిశాస్త్రి పెట్టింది పేరు. కళ్లముందు కనబడేలా మనసుని కట్టిపడేసే వినూత్న రచనా సంవిధానానికి రావిశాస్త్రి చేవ్రాలు. ఆయన రచనలు రసలోకాలకు మనలను తీసుకువెళతాయి. శాస్త్రిగారి రచనలు నవ్వులా? పువ్వులా? గువ్వలా? నిప్పురవ్వలా? చుక్కలా? మెరుపులా? ఉరుములా అంటే అన్నా ఆయనే అనక తప్పదు. ఛలోక్తులు విసరడంలో, చతురోక్తులు వినిపించడంలో, హాస్యోక్తులు పండించడంలో, మాటకు మాట అంటించడంలో, మాటను సూటిగా దట్టించడంలో రావిశాస్త్రి అందెవేసిన చేయి. శాస్త్రిగారి ఉపమానాలు చమక్కులతో గమ్మత్తుగా ఉంటాయి. కరుకుగా, చురుకుగా, వ్యంగంగా ఉంటాయి. ఉపమానాలకు శాస్త్రిగారు సిద్ధహస్తులు. అందమైన పదహారేళ్ల అమ్మాయిలు కొందరు, ఓ పర్యాయం రైలు దిగుతుంటే, వారెలా ఉన్నారో స్నేహితులతో చెబుతూ శాస్త్రిగారు 'యెండి, బంగారం, పాలు, పెరుగు, వెన్న, మీగడ, తేనె, అమృతం, గిమ్మృతం, ఎన్నెన్నో జన్మలు ఎడతెరిపి లేకుండా తిని తొంగుంటే ఏ రంగూ, పొంగూ హొయలు,ఏ పలుకులతో ఏ కులుకులతో ఉంటారో అలా ఉన్నారన్నారు శాస్త్రిగారు సరదాగా. అదేవిధంగా ఓ దుష్టుడైన సర్పంచి నవ్వు గురించి చెబుతూ ఆ నవ్వుభయంకరంగా ఉందని మామూలుగా అందరూ చెప్పేటట్టు చెప్పరు. ఆ నవ్వు ఇనుప రోలులో ఇచ్చ రూపాయలు వేసి ఇనుప రోకలితో దంచి నట్టు ఉందంటారు. ఖాళీ సంచీలా ఉండే మా ప్రెసిడెంటుగోడు కందుల బస్తాలా తయారయ్యేడంటారు. లాయర్లు క్లైంటులను తినేసినట్టు, జడ్జీలు న్యాయాన్ని తినేసినట్టు, సూరీడు తన చూపులతో లోకాన్ని తినేస్తున్నాడంటారు.అలాగే మరో సందర్భంలో,లాయర్లకు జడ్జీలంటే వీక్నెస్ అంటారు. మరి జడ్జీలకు ఉండే వీక్నెస్సులు 'బ' కారాలకు, 'భ' కారాలకు తెలుస్తుందంటారు.అంటే బంట్రోతులకు, బెంచ్ గుమాస్తాలకు, బడా లాయర్లకు భగవంతుడికీ తెలుస్తుందని.అదేవిధంగా ఆ చూపులో ఆకలి చాకులున్నాయి.నిప్పుల నాలికలున్నాయి అంటారు శాస్త్రిగారు. అలాగే బావు పడే జనంఏటిసేత్తారంటే,




రేపు రావిశాస్త్రి వర్ధంతి

తల్లయిందీ, తండ్రయిందీ, పిల్ల యిందీ పెనిమిటయ్యిందీ అడ్డొచ్చినోణ్ణి ఎవుణ్ణయినాసరే అణిచిపారేస్తారు అంటారు.రావిశాస్త్రి వాక్యాలు తెలుగుతల్లి మెడలో తళుక్కు మనే నాణ్యమైన నాజూకైన సింగారాల ఆభరణాలు. రావిశాస్త్రి వాక్యాలు బడబాగ్నుల తరంగాలు.సాహితీ ఉరుములు తురంగాలు. శాస్త్రిగారు సృష్టించిన పాత్రలు సమాజంలో అణచబడిన తాడిత పీడిత వర్గాలకు ప్రతినిధులు. శాస్త్రి గారిది వ్యంగంతో కూడిన లోతైన వక్రతాశిల్పం. ఆ వక్రతలో ఎంతోలోతైన ఘాడత నాణ్యత ఉంటుంది. శాస్త్రిగారి రచనలు ఊహాజనిత లోకాలలో ఊరేగవు. కలల్లో పాఠకుల్ని పరుగులెత్తించవు. వాస్తవాలతోఆలోచింపచేస్తాయి.దోపిడీ, దౌర్జన్యం, కపటం, అరాచకం, ఆక్రోశం, పీడన, ద్రోహం, కష్టాలు,కన్నీళ్ల సమాహారాలకు ఆకృతులు శాస్త్రిగారి రచనలు. జవాబులు చూపమనే ప్రశ్నార్థకాల పదునైన కొడవళ్లు.బడాబాబుల ఆకృత్యాల ఇనుప పాదాలకింద నలిగిపోయిన నోరులేని ప్రజా సమూహాల రూపాలు.శాస్త్రిగారి రచనలుపాలకవర్గాల దౌర్జన్యాలకు బలైపోయిన జీవచ్ఛవాల ప్రతిరూపాలు. శాస్త్రిగారి రచనల్లో కడుపు రగిలించే వేదన ఉంటుంది. బడుగు జీవుల రోదన ఉంటుంది. అన్నార్తుల ఆక్రందన, ఆర్తనాదం ఉంటుంది. సామాన్యులకు అసామాన్యంగా పట్టాభిషేకం చేసిన రచయిత రావిశాస్త్రి. అల్పజీవి, రత్తాలు -రాంబాబు, మూడు కథల బంగారం,రాజు-మహిషి, గోవులొస్తున్నాయి జాగ్రత్త. సొమ్మలు పోనాయండి, ఇల్లు వీరి నవలలు. బుక్కులు, ఆరు సారాకథలు, ఆరు సారోకథలు, మరో ఆరుచిత్రాలు, కలకంఠి ఇత్యాది 80కిపైచిలుకు కథలు రాసేరు.'కుక్కపిల్లా,అగ్గిపుల్లా, సబ్బుబిళ్లా, హీనంగా చూడకుదేన్నీ. కవితా మయమేనోయ్ అన్నీ. అని శ్రీశ్రీ అంటే అందులో శ్రీశ్రీ చెప్పిన తొమ్మిది వస్తువులకుగాను ఎనిమిది గొప్ప కథలు సృజించిన ప్రజ్ఞాశాలి రావిశాస్త్రి అనే 'బుక్కులు' కథలు. ఇందులోని 'గుర్రపు కళ్లెం' కథను, ఆ తర్వాత కాలంలో గోవులొస్తున్నాయి జాగ్రత్త నవలగా రాసేరు. ఆణిముత్యాల్లాంటి నిజం విషాదం, తిరస్కృతి నాటకాలు నాటికలు రాసేరు. గురజాడ 'కన్యాశుల్కం- అంటే శాస్త్రిగారికెంతో ఇష్టం.కన్యాశుల్కం, నిజం నాటకాల్లో నటించేరుకూడా. అచ్చవని మొదటి నవల 'ఆడదాని సాహసం' అచ్చైన మొదటి నవల 'అల్పజీవి' 1953లో భారతిలో అచ్చైంది. మొదటి కథ 1938లో 'వినోదిని'పత్రికలో అచ్చైంది. సినిమాగా తీసిన ఈయన నవల 'రత్తాలు-రాంబాబు' మధ్యలో ఆగిపోయింది. స్త్రీ చిత్రానికి కథ, మాటలు రాసేరు. కవిత్వం రాదంటూ, కవిగా తాను విఫలమయ్యేనని చెబుతూనే కవి కాలేక కథకుణ్ణయ్యేనని చెప్పేవారు రావిశాస్త్రి. అయితే నవలల్లో,కథల్లో అద్భుతమైన కవితాసోయగాల సరాగాలు పలికించేరు. వచనాన్నే అపూర్వమైన కవితా ఖండికలుగా సృష్టించేరు. రచయిత మంచికి నిబద్ధుడైతే చాలంటారు రావిశాస్త్రి. కళాప్రపూర్ణ ను కాదంటూనే, సైద్ధాంతిక నవలా,కథా, నాటకరచనా పరిపూర్ణులు కాగలిగేరు.మహాకవి శ్రీశ్రీని గురువుగా భావిస్తారు.కలం పేర్లతో కూడా ఎన్నో రచనలు చేసేరు. సీతారామలక్ష్మి,నారాయణ మూర్తి దంపతులకు 1922లో శ్రీకాకుళంలో జన్మించేరు. విశాఖపట్నంలో న్యాయవాదిగా ప్రాక్టీసు చేసేరు. పిన్నవయసులోనే సాహిత్యం కోసం పెన్ను పట్టేరు. 1966లో వచ్చిన రాష్ట్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని ఆ యేడే తిరస్కరించేరు. 1970లో 'విరసం'కి వ్యవస్థాపక ఉపాధ్యక్షులయ్యేరు. 1975ఎమెర్జెన్సీ కాలంలో అరెస్టై ఏడాదిన్నర పాటు విశాఖ సెంట్రల్ జైలులో ఉన్నారు. 1993 నవంబరు 10న సాహితీ సరస్వతి ఒడిలో సేద తీరేరు రావిశాస్త్రి. దోపిడీ, దాష్టీకం, అణచివేత, ఉన్నంతకాలం ఆకలి, అవినీతి, అధికార దౌర్జన్యం, వర్గ విబేధాలు రాజ్యమేలుతున్నంతకాలం, బీదా గొప్పా తేడాలున్నంత కాలం, రావిశాస్త్రి రచనలు నిలిచి ఉంటాయి. బతికి ఉంటాయి. శ్రావణ మాసం సప్తమి తిథిన రావిశాస్త్రి పుట్టిన కారణంగా రావిశాస్త్రిని ఏడో చంద్రుడు అన్నారు కారా మాస్టారు. శతజయంతి అంటే వయసు సంవత్సరాలలో 'నూరో మజిలీ' కాబట్టి రావిశాస్త్రి శతజయంతిని 'ఏడో చంద్రుడి నూరో మజిలీ' అని చమత్కారంతో కూడిన కవితాత్మకతతో సాహితీ అభిమానులు అభివర్ణించటం కొసమెరుపు. ●

# 'బెనిఫిట్ ఆఫ్ డౌట్'తోనే వారిని నిర్దోషులుగా తేల్చారు

## సామూహిక అత్యాచార కేసు వ్యక్తుల విషయంలో సుప్రీం తీర్పు



**న్యూఢిల్లీ, నవంబరు 8:** సామూహిక అత్యాచార కేసులో ఉరిశిక్ష పడిన ముగ్గురు వ్యక్తులను నిర్దోషులుగా నిర్ధారిస్తూ సుప్రీంకోర్టు తీర్పునివ్వడం విమర్శలకు దారితీసింది. 2012లో ఢిల్లీలోని ఛావ్లా ప్రాంతంలో ఓ 19యేళ్ల యువతి సామూహిక అత్యాచారం, హత్యకు గురైంది. ఈ కేసులో ముగ్గురు వ్యక్తులను దోషులుగా తేల్చుతూ ఢిల్లీ హైకోర్టు మరణశిక్ష విధించగా, సుప్రీంకోర్టు సోమవారం వారిని నిర్ధోషులుగా ప్రకటించిన విషయం విదితమే. అయితే ఈ కేసు విచారణ సమయంలో అనేక లోపాలు చోటు చేసుకున్నాయని సర్వోన్నత న్యాయస్థానం తెలిపింది. అందుకే బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద నిందితులను కేసు నుంచి తప్పించినట్లు స్పష్టం చేసింది. ఈ కేసులో నిందితులపై ఉన్న అభియోగాలను నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైంది. కేవలం సహేతుకమైన సందేహాలు మినహా ఎలాంటి ఆధారాలు సమర్పించకలేకపోయింది. అందుకే అత్యంత క్రూరమైన నేరంలో నిందితులుగా ఉన్నప్పటికీ, వారిని నిర్ధోషులుగా ప్రకటించడం తప్ప కోర్టుకు మరో అవకాశం లేకుండా పోయింది. నైతిక నేరారోపణ ఆధారంగా లేదా అనుమానంతో మాత్రమే నిందితులను శిక్షించడానికి చట్టం అంగీకరించదు. ఏ కేసులోనైనా సరే న్యాయస్థానాలు చట్టానికి లోబడే తీర్పులు ఇవ్వాలి. అంతేకాకుండా, నైతికపరమైన బయటి ఒత్తిళ్లు, ఇతరత్రా అంశాలు తీర్పును ప్రభావితం చేయకూడదు అని కోర్టు వివరించింది. ఈ కేసు విచారణ సమయంలో లోపాలు జరిగినట్లు సుప్రీంకోర్టు ఈ సందర్భంగా గుర్తించింది. ఈ కేసులో 49 మంది సాక్ష్యులను ప్రాసిక్యూషన్ విచారించగా, ఇందులో 10 మందిని డిఫెన్స్ కౌన్సిల్ క్రాస్ ఎగ్జామినేషన్ చేయలేదని కోర్టు పేర్కొంది. అంతేకాకుండా దర్యాప్తు సమయంలో ఒక్కసాక్షి కూడా నిందితులను గుర్తించలేదని తెలిపింది. ఇక మృతదేహం వద్ద లభించిన సాక్ష్యాలు కూడా అనుమానాస్పదంగా ఉన్నాయని న్యాయస్థానం తెలిపింది. అత్యాచారం, హత్య జరిగిన మూడు రోజుల తర్వాత ఓ పొలంలో మృతదేహాన్ని గుర్తించామని పోలీసులు చెబుతున్నారని, అప్పటి వరకు ఎవరూ మృతదేహాన్ని చూడకపోవడం ఎలా సాధ్యమని ప్రశ్నించింది. ఈ కేసులో ట్రయల్ కోర్టు కొన్ని కీలక అంశాలను విస్మరించి తీర్పు వెలువరించిందని, దాన్ని హైకోర్టు కూడా సమర్ధించిందని సుప్రీంకోర్టు తెలిపింది. అందుకే బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద నిందితులకు కేసు నుమచి విముక్తి కల్పించినట్లు స్పష్టం చేసింది.

# భారత్, రష్యాల మధ్య ప్రత్యేక దౌత్యబంధం

## ఇరుదేశాల విదేశాంగమంత్రుల భేటీ



**న్యూఢిల్లీ, నవంబరు 8:** భారత్ రష్యా సంబంధాలు ప్రత్యేకమైనవని, సుస్థిర బంధంతో కొనసాగుతున్నాయని, సమన్వయంతో పరస్పర ప్రయోజనకారిగా రెండుదేశాల సంబంధాలు కొనసాగుతున్నట్లు భారత విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ పేర్కొన్నారు. ఈ రెండుదేశాలసంబంధాలతో మరింతగా ఆర్థిక పరస్పర సహకారంపెరుగుతోందని ఆయన అన్నారు. మంగళవారం మాస్కోలో ఆయన విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్‌తో చర్చలుజరిపారు. ఇపుడు మనం ఉక్రెయిన్ పరిణామాలుచూస్తున్నాయని, ఇది యుద్ధాల యుగం కానేకాదని ప్రధాని నరేంద్రమోడీ ఇప్పటికే చెప్పారని సామర్‌ఖండ్ ఎస్‌సిఒ సదస్సులోనే అద్యక్షుడు పుతిన్‌తో సమావేశం అయిన అంశాన్ని జైశంకర్ గుర్తుచేసారు. అందుకే భారత్ మళ్లీ ఉక్రెయిన్‌తో చర్చలకు ముందుకురావాలనిరష్యాకు విజప్తిచేస్తోందన్నారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థకూడా ఈ వివాదంతో కొంతమేర అస్థిరత్వానికి గురయిందని, అయితే ఎక్కడా తీవ్రస్థాయి పరిస్థితులు ఉత్పన్నం కాలేదని అన్నారు. ఈవివాదంప్రారంభంనుంచి కూడా భారత్ రష్యావైఖరిని ఖండించలేదన్న సంగతి తెలిసిందే. తన స్వతంత్ర వైఖరిని ప్రకటించింది. ఐక్యరాజ్యసమితిలో అనేక వేదికల్లో భారత్ అప్పుడూ ఇప్పుడూ కూడా హింసకు ముగింపుచెప్పాలని, శాంతిచర్చలద్వారానే పరిష్కారం లభిస్తుందని చెపుతూ వచ్చిందని విదేశాంగమంత్రి తెలిపారు. అంతకంటే ముందు మరిన్ని కీలక అంశాలున్నాయి. ఉగ్రవాదం, వాతావరణ మార్పుల సమస్యలు నిరంతరం వెంటాడుతున్నాయని, ఈ రెండూ కూడా ప్రగతి, సమున్నతికి అడ్డంకులుగా మారాయని జైశంకర్ అన్నారు. కొవిడ్19 మహమ్మారి, ఆర్థిక ఒత్తిళ్లు, వాణిజ్య కష్టాలు కూడా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసాయన్నారు. ప్రస్తుతం రెండుదేశాల మంత్రులమధ్యజరిగిన చర్చలు ప్రాంతీయంగా వివిధదేశాలమధ్యనెలకొన్న పరిస్థితులతోపాటు అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులపైనే చర్చలుజరిగాయని జైశంకర్ చెప్పారు. రెండురోజులపర్యటననిమిత్తం జైశంకర్ ముందురోజే మాస్కోకు చేరుకున్నారు. రష్యా ఉక్రెయిన్‌లమధ్య నెలకొన్న యుద్ధపరిణామాలుప్రపంచదేశాలకు ఆందోళనకలిగించేవిధంగా తయారయిన స్థితిలో జైశంకర్ మాస్కోపర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. ఉక్రెయిన్ వివాదం మొదలైన తర్వాత మొట్టమొదటిసారి భారత విదేశాంగమంత్రి మాస్కోపర్యటనకు వెళ్లారు. ద్వైపాక్షిక సహకారం, పరస్పరసహకారం, దౌత్యబంధాల సమీక్ష, అంతర్జాతీయ పరిస్థితులపైనే చర్చలుజరిగాయని భేటీ తర్వాత జైశంకర్ వెల్లడించారు.

# కాలుష్యం కోరల్లో ప్రధాన నగరాలు!



**న్యూఢిల్లీ, నవంబరు 8:** దేశం కాలుష్యకోరల్లో విలవిల్లాడుతోంది. పీల్చేగాలి ఎంతమాత్రం స్వచ్ఛంగా లేదని మరోసారి స్పష్టం అయింది. కేంద్ర కాలుష్య నియంత్రణబోర్డు ఈ వివరాలను విడుదలచేసింది. అత్యంత కాలుష్య నగరాల జాబితాను విడుదలచేసింది. పీల్చేగాలి నాణ్యత క్షీణిస్తోందని బోర్డు తన నివేదికలో ఆందోళన వ్యక్తంచేసింద.ఇ వాహనాలునుంచి వచ్చే పొగతోపాటు పంటపొలాల్లోని వ్యర్థాలను దగ్ధం చేయడంవల్ల కూడా వాయుకాలుష్యం పెరుగు తోందని వెల్లడించింది. బీహార్‌లోని కతిహార్ మొదటిస్థానంలో ఉంది. తర్వాతస్థానాల్లో ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్‌నగరాలున్నాయి. గాలి నాణ్యత360 పాయిబట్లకు చేరిందని కాలుష్యబోర్డు నివేదికలో తెలిపింది. ఇక ఢిల్లీ 354, నోయిడా 328, ఘజియాబాద్ 304 పాయింట్ల నాణ్యతతో ఉన్నాయి. వీటితోపాటు బెగూసరాయి, బల్లాట్‌ఘడ్, ఫరీదాబాద్, కైత్, గురగ్రామ్, గ్వాలియర్‌నగరాలు కూడా అత్యంత కాలుష్యనగరాలుగా పేర్కొంటున్నది. ఉత్తర భారత్‌లో ముఖ్యంగా ఢిల్లీలో పంటపొలాల్లో మంటలు, వాహన ఉద్గారాల కారణంగా కాలుష్యస్థాయి విపరీతంగా ఉందని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ వెల్లడించింది. పంజాబ్‌లో పంటపొలాల వ్యర్థాల కాల్చివేతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేసింది. 24 గంటలవ్యవధిలోనే పంట వ్యార్థాల కాల్చివేత ఘటనలు 3634వరకూ ఉన్నట్లు గుర్తించింది. పంటపొలాల్లోని వ్యర్థాల మంటలవద్ద పిఎం 2.5 కాలుష్యకారకాల్లో ప్రధానమైనవని తేలింది. ఈ కారకాలు రక్తప్రవాహంలోకి ప్రవేశించి అనారోగ్యానికి గురిచేస్తాయి. ముఖ్యంగా దీర్ఘకాలిక శ్వాసకోశవ్యాధులకు గురిచేస్తాయి.

# డిఎంకె వర్సెస్ తమిళి సై మధ్య మాటల యుద్ధం

**చెన్నై, నవంబరు 8:** గవర్నర్‌ను తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని డిఎంకె ఆరోపణలు చేసింది. అందుకే ఆమె చెన్నైలో ఉంటున్నారని హాట్ కామెంట్స్ చేసింది. ఈ వ్యాఖ్యలను తమిళి సై కూడా అదే రేంజ్‌లో విమర్శలు చేశారు. మీకు కూడా తెలుగు మూలాలు ఉన్నాయని మండిపడ్డారు. ఇంట్లో తెలుగు మాట్లాడుతూ, తమిళ వేషం వేస్తున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని కోరారు. తిరుక్కల్ సూక్తిని తాను పాటిస్తున్నానని కామెంట్ చేశారు. తమిళి సై కామెంట్లకు డిఎంకె అదే స్థాయిలో పంచ్ ఇచ్చింది. అగ్నిపర్వతంతో చెలగాటం ఆడొద్దని వ్యాఖ్యలు చేసింది. దీనికి తమిళి సై కూడా అదే స్థాయిలో విరుచుకుపడింది. హిమాలయాల ముందు అగ్నిపర్వతాలు ఏమీ చేయలేవని కామెంట్ చేశారు. సాలె పురుగులు సింహాలను ఏమీ చేయలేవని అదేస్థాయిలో విరుచుకుపడ్డారు. తమిళి సై సౌందరరాజన్ తమిళనాడుకు చెందిన వారు, అంతకుముందు బిజెపిలో క్రియాశీలక పాత్ర కూడా పోషించారు. ఆ తర్వాత గవర్నర్ పదవీని చేపట్టారు. ఆమెకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వడం లేదని డిఎంకె అంటోంది. నిజానికి సిఎం కెసిఆర్ గవర్నర్ తమిళి సై మధ్య పాడి కౌశిక్ రెడ్డికి ఎమ్మెల్సీ సీటు ఇవ్వకపోవడంతో వివాదం నెలకొంది. ఇక అప్పటి నుంచి ఇద్దరి మధ్య దూరం పెరుగుతూ వచ్చింది. గవర్నర్ అధికార కార్యక్రమాలకు కూడా ప్రొటోకాల్ పాటించలేదు.

# ప్రభుత్వాలు, గవర్నర్ల మధ్య అంతర్యుద్ధం

## దక్షిణాదిలో ముదురుతున్న వివాదాలు



**చెన్నై, నవంబరు 8:** దక్షిణాదిరాష్ట్రాల్లో గవర్నర్లకు రాష్ట్ర సర్కార్లకు పచ్చగడ్డివేస్తే భగ్గుమంటోంది. ఆరాష్ట్రాల్లో ప్రభుత్వాలు పంపించిన బిల్లులను గవర్నర్లు ఆమోదించడంలేదని రాష్ట్రాలుచెపుతుంటే గవర్నర్ల వ్యవస్థనే శాసించేస్థాయికి ప్రభుత్వాలు చేరుకుంటున్నాయని గవర్నర్లు భావిస్తున్నారు. ఇరువురిమధ్య రోజురోజుకూ అంతరం పెరుగుతోంది. పాలకపక్షాలు తమ సొంతరాష్ట్రాల్లో గవర్నర్‌ను ఎదుర్కొనడమే కాకుండా పార్టీశ్రేణులు, రాష్ట్రాలకు అతీతంగా మద్దతును కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నాయ. మూడు దక్షిణాది రాష్ట్రాలు గవర్నర్లు కీలకమైన చట్టాలపరంగా కేంద్రం చెప్పినట్లు వ్యవహరిస్తున్నారని ఎన్నికైన ప్రభుత్వాలు ఆరోపిస్తున్నాయి. గవర్నర్‌కు సంబంధించిన రాజ్యాంగ నిబంధనలను ఆయా పాలకపక్షాలుప్రశ్నిస్తున్న నేపథ్యంలో కేంద్రం నియమించిన గవర్నర్లపై ఈమూడు రాష్ట్రాల్లో ఆగ్రహం వెల్లువెత్తింది. కేరళ, తెలంగాణ, తమిళనాడు ప్రభుత్వాలు గవర్నర్ల మధ్య పలు అంశాలపై విమర్శలు, ప్రతి విమర్శలు కొనసాగుతున్నాయి. గవర్నర్లకు వ్యతిరేకంగా నిరసనలు ఆందోలనలకు సిద్ధం అవుతున్నారు. విశ్వవిద్యాలయాల్లో నియామకాలకు సంబంధించిన ఉమ్మడిబోర్డు బిల్లు పరంగా తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ కెసిఆర్ సర్కారు మధ్య యుద్ధమే నడుస్తోంది. తాజాగా తెలంగాణ గవర్నర్‌పై తమిళనాడులోని అధికార డిఎంకె స్పందించింది. తమ అధికార పత్రిక మురసోలిలో ఘాటు వ్యాఖ్యలుచేసింది. తెలంగాణ గవర్నర్ తమిళనాడులో రాజకీయాలుచేస్తున్నారు. అది ఆమెపనికూడా కాదు. ఆమె రాజీనామాచేసి తమిళనాడులో రాజకీయాలుచేసుకోవచ్చు. తమిళిసై సౌందరరాజన్ రాజకీయ ,చట్టపరమైన పరిమితులతో రాష్ట్రాల గౌరవానికి లోబడి పనిచేయాలని చురకలు వేసింది. రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించినందుకు గవర్నర్ ఎర్‌ఎన్‌రవిని తొలగించాలనే డిమాండ్‌తో డిఎంకె ఈనెలారంభంలో చేసిన ప్రతిపాదనకు మద్దతివ్వాలనికోరుతూ భావ సారూప్యత ఉన్న ఎంపిలందరికీ లేఖ రాసింది. ఆతని చర్యలు వ్యాఖ్యలు గవర్నర్ పదవికి అనర్హుడిగా చేస్తున్నాయని, ఎంపిలందరూ తమ ప్రతిపాదనకు మద్దతుగా సంతకాలుచేయాలనికోరింది. తమిళనాడులో ప్రభుత్వం ఆమోదించిన 20కిపైగా బిల్లులు గవర్నర్ పెండింగ్‌లో ఉంచారన్నది ప్రభుత్వ వాదన. పీట్‌నుంచి మినహాయింపుకోరుతూ అసెంబ్లీలో రెండుసార్లు ఆమోదించిన బిల్లును రాష్ట్రపతికి పంపించకుండా గవర్నర్ తనవద్దే ఉంచుకున్నారని డిఎంకె ఆరోపిస్తోంది. మరోవైపు తెలంగాణ గవర్నర్ తమిళిసై కూడా రాష్ట్ర ప్రభుత్వంతో విభేదిస్తున్నారు. యుజిసి నిబంధనలప్రకారం 15 రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు ఉమ్మడి రిక్రూట్‌మెంట్ బోర్డుపై చర్చించేందుకు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆమె పిలిపించారు. మూడేళ్లుగా అనేకసార్లు గుర్తుచేసినా ఖాళీలు ఎందుకు భర్తీచేయలేదని మంత్రిని ప్రశ్నించారు. వర్సిటీల్లో టీచింగ్ నాన్‌టీచింగ్ పోస్టులు నేరుగాభర్తీకి అనుమతించే బిల్లును తెలంగాణ ప్రభుత్వం గవర్నర్‌కు పంపించింది. సంతకంచేసేందుకు ఆమె నిరాకరించడంతో తెలంగాణ వర్సిటీ విద్యార్థులు కూడా ఆగ్రహంతో ఉన్నారు. ఆమెను కేంద్రంచేతిలో కీలుబొమ్మగా చెప్పిన వర్సిటీ జెఎసి ఛలోరాజ్‌భవన్‌కు పిలుపునిచ్చారు. అయితే రాష్ట్రప్రభుత్వం కనీస ప్రోటోకాల్ పాటించడంలేదని గవర్నర్ సౌందరరాజన్ కూడా ఆర్పోఇంచారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించేందుకు తనకు అనుమతి లేదన్నారు. గవర్నర్‌ప్రసంగంలేకుండానే బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు. టిఆర్‌ఎస్‌నేత కౌశిక్‌రెడ్డిని గవర్నర్‌కోటాకింద ఎమ్మెల్సీ ఎంపికచేస్తూ కేబినెట్ పంపిన తీర్మానాన్ని తమిళిసై తిప్పి పంపించారని రాష్ట్రం ఎదురుదాడికి దిగింది. ఇక కేరళలో అయితే గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్, పినరయి విజయన్ ప్రభుత్వం మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమంటోంది. రాష్ట్రప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసంచేస్తోందని విమర్శించారు. సిపిఎంనాయకులను తనపై దాడిచేసే దమ్ముంగా అంటూ సవాల్ విసిరారు. ఈనెల15న రాజ్‌భవన్ ముట్టడిస్తామని అధికారపక్షం పిలుపునిచ్చిన క్రమంలో గవర్నర్ వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఇదేసమయంలో రెండు ఛానళ్ల జర్నలిస్టులను వెళ్లిపోవాలని ఆదేశించారు. తనపై వ్యక్తిగతంగా ఆరెండు ఛానళ్లు ప్రరాసాలుచేస్తున్నాయని ఆరోపించిన ఖాన్ వారితో మాట్లాడేందుకు నిరాకరించారు. దీనితో గవర్నర్‌కు వ్యతిరేకంగా వర్కింగ్ జర్నలిస్టులు ఆందోళనకు పిలుపునిచ్చారు. తొమ్మిది యూనివర్సిటీల ఉపకులపతులు 24 గంటల్లోగా రాజీనామాచేయాలని అక్టోబరు 26న నోటీసులు జారీచేసి పెద్ద రచ్చలాంటి చర్చకు తెరతీసారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న లాటరీపైనా ఆరిఫ్ మహ్మద్‌ఖాన్ విమర్శలుచేసారు. ఈపరిణామాలతో కేరళ సర్కారు గవర్నర్‌మధ్య రోజురోజుకూ అంతరం పెరుగుతోంది. గవర్నర్‌పదవిని రద్దుచేయాలని అధికార సిపిఎం డిమాండ్‌చేసింది. గవర్నర్‌పదవికి సంబంధించిన రాజ్యాంగ నిబంధనలపై చర్చించేందుకు తమతో కలిసిరావాలని ఢిల్లీలో సమావేశం నిర్వహించేందుకపినరయి సర్కారుయోచిస్తోంది. కేబినెట్ పంపించిన బిల్లులను ఆమోదించేందుకు ఆయన నిరాకరించడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించే అంశం పరిశీలనచేస్తోంది. కేబినెట్ లేదా శాసనసభ నిర్ణయంపై గవర్నర్ అప్పిలేట్ అథారిటీగా ఉండబోరని కూడా పినరయి సర్కారు వాదిస్తోంది. అయితే గవర్నర్ నియామకం తొలగింపు రాష్ట్రపతి చేతులమీదుగానే జరుగుతుంది. రాష్ట్ర మంత్రివర్గం ఆమోదంకోసం పంపిన బిల్లులపై గవర్నర్ ఒక్కసారి మాత్రమే వెనక్కి పంపించే వీలుందని, మళ్లీ పంపితే వాటిని ఆమోదించాల్సిందేనని ప్రభుత్వాలు వాదిస్తున్నాయి. మొత్తంగాచూస్తే ఈమూడు రాష్ట్రాల్లో గవర్నర్ వర్సెస్ సర్కార్ మధ్య అంతర్యుద్ధమే జరుగుతున్నట్లు స్పష్టం అవుతోంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 930, మృతులు2

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,61,516

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 930 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,61,516కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,16,492మంది కోలుకోగా 14,515మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారు.

# హిమాచల్‌లో కాంగ్రెస్‌కు భారీషాక్

## 26 మంది కీలకనేతలు బిజెపిలో చేరిక

**సిమ్లా, నవంబరు 8:** హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.మరో నాలుగురోజుల్లోపోలింగ్ జరుగుతుందనగా సొంతపార్టీనాయకులే హస్తం పార్టీకి షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గానికిచెందిన 26 మంది కీలక నేతలు కాంగ్రెస్‌ను వీడి బిజెపిలోకి చేరారు. హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి ధరంపాల్‌ఠాకూర్‌ఖండ్‌తోపాటుపలువురునేతలు బిజెపిలోచేరారు. వీరందరికీ సీఎం జైరామ్‌ఠాకూర్ బిజెపి రాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జి సుధాన్‌సింగ్‌లు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిమ్లాబిజెపి అభ్యర్థి సంజయ్‌సూద్‌తోపాటు మరికొంతమంది నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైరాంఠాకూర్ మాట్లాడుతూ హిమాచల్‌లో బిజెపి చారిత్రక విజయానికి అందరం కలిసి కట్టుగాపనిచేయాలన్నారు. 26 మంది నాయకులు కాంగ్రెస్‌కు కోలుకోలేని షాకిస్తే వారి చేరికతో బిజెపి బలపడింది. ఈనేతల సాయంతోనే బిజెపి మళ్లీ అధికారంలోకి రావాలని పావులు కదుపుతోంది. కాంగ్రెస్‌నేతల చేరికతో హిమాచల్‌లో కాషాయ జెండా ఎగురుతుందో లేదో చూడాలి. 68 అసెంబ్లీస్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. గతనెల 17వ తేదీ నోటిఫికేషన్ వెలువడింది. నామినేషన్ల దాఖలుకు అక్టోబరు 25చివరితేదీ. 27న నామినేషన్లుపరిశీలిస్తారు. ఉపసంహారణకు 19 చివరతేదీకాగా ఇపుడు 12వ తేదీపోలింగ్‌కు వస్తోంది. వచ్చేనెల 8న రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల కౌంటింగ్ జరుగుతుంది. ఈ ఎన్నికలను ఒకే విడతలో జరుపుతున్నట్లు కేంద్ర ఎన్నికలసంఘంకూడా ప్రకటించింది. మొత్తంస్థానాల్లో మెజార్టీసంఖ్య 35కాగా 2017లో రాష్ట్రంలోని 17 అసెంబ్లీ స్థానాలు ఎస్సీలకు, 3 అసెంబ్లీస్థానాలు ఎస్టీలకు రిజర్వుచేసారు. బిజెపికి 45, కాంగ్రెస్ 20, ఇతరులు మూడుస్థానాల్లో గెలిచారు. 1985నుంచి హిమాచల్‌లో వరుసగా ఏ పార్టీ గెలవలేదు.

# కొత్త డెడ్లీ వైరస్‌పై పాక్,చైనాల సంయుక్త పరిశోధనలు

## కొవిడ్‌ముప్పు మరువకముందే రెండుదేశాల మరో నిర్వాకం

**రావల్పిండి, నవంబరు 8:** చైనా పాకిస్థాన్‌లో సంయుక్తంగా మరో మారణహోం సృష్టించేందుకు సిద్ధం అవుతున్నాయా, మానవాళికి పెనుముప్పు తెచ్చే మరో వైరస్‌పై పరిశోధనలుచేస్తున్నారా అంటే అవుననే వినిపిస్తోంది. పాకిస్థాన్‌లోని రావల్పిండిలో అత్యంత భద్రత మధ్య ఒక ల్యాబ్‌లో ఇందుకు సంబంధించిన పరిశోధనలు జరుగుతున్నాయట. వూహాన్ ఇన్‌స్టిట్యూట్ అండ్ డెఫెన్స్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ ఆర్గనైజేషన్ నేతృత్వంలో 2020నుంచే ఈపరిశోధనలు జరుగుతున్నట్లు ప్రముఖ వార్తసంస్థ ఒకటి ప్రకటించింది. జియోపాలిటిక్ కథనాన్ని కోట్‌చేసి ఆ వార్తాసంస్థ ఈ కథనం ప్రచురించింది. జియోపాలిటిక్‌కథనాన్ని పాకిస్థాన్ ఖండించింది.రావల్పిండిలో ప్రత్యేక ప్రాజెక్టు నిర్వహిస్తున్నట్లు వచ్చిననివేదికలను కొట్టివేసింద.ఇ నివేదికలోప్రస్తావించిన పాకిస్థాన్ బయోసేఫ్టీలెవెల్3 ల్యాబ్‌గురించి ఎలాంటి రహస్యం లేదని పాకిస్థాన్ విదేశాంగశాఖ ప్రకటించింది. నివేదికలో పేర్కొన్న ల్యాబొరేటరీ రావల్పిండిలోని చక్లాల కంటోన్మెంట్‌లో ఉంది. ఇది అత్యంత కట్టుదిట్టమైన రక్షణ వలయం మధ్య ఉంది. ల్యాబ్‌చుట్టూ టూస్టార్ జనరల్ భద్రతాధికారులు ఉంటారని సదరు నివేదికలో పేర్కొన్నారు. కొవిడ్‌కంటే చాలా ఎక్కు వప్రాణహాని కలిగించేసామర్థ్యాలను కలిగి ఉన్న పాతోజెన్స్ అంటే వ్యాధికారక క్రిములను అభివృద్ధిచేయడంలోచైనా అత్యంత గోప్యంగా కృషిచేస్తోందని గతంలోకూడా పలు అంతర్జాతీయమీడియా కథనాలు వవచ్చాయి. కొవిడ్ వైరస్ ఇప్పటికే ప్రపంచంలోని పలుదేశాల్లో కల్లోలం సృష్టించిననేపథ్యంలో ఈ వార్తలు మరింత భయాందోళనలను రేకెత్తించాయి. ఇక చైనాలో కరోనా వైరస్ మరోసారి విజృంభిస్తోంది. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు చైనా అధికారులు కఠినమైన ఆంక్షలు విధించారు. ఈక్రమంలోప్రపంచంలోని అతిపెద్ద ఐఫోన్ ఫ్యాక్టరీని లాక్‌చేసినట్లు తెలుస్తోంది. చైనాలో కరోనా ఆంక్షలకారణంగా జియాంఘ్జౌలోని ఐఫోన్14 ప్రొ అసెంబ్లీ ప్లాంట్ తీవ్రంగా దెబ్బతిన్నది. ఎగుమతులు ఆలశ్యం అవుతాయని ఆపిల్‌సంస్థప్రకటించింది.

# ప్రపంచదేశాల్లో 63.82 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 66.07 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు


**జెనీవా, నవంబరు 8:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మంగళవారం నాటికి మొత్తం 63.82 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.07 లక్షలమంది చనిపోయారు. మరో 35,664 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 61.79 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.36 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.52 కోట్లమందికికరోనాసోకి 190.47 లక్షలమంది చనిపోయారు. మరో 7691 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 22.89 కోట్లవరకూ ఉంటే మరో 43.08 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.81 కోట్లమందికికరోనాసోకి 15.55 లక్షలమందిచనిపోయారు. మరో 7754 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.36కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.38 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.49 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.91 లక్షలమందిచనిపోయారు. మరో 9176 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.80 కోట్లవరకూ ఉంటే మరో 54.57 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.45కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 13.33 లక్షలమంది చనిపోయారు. మరో 10,102 మందిపరిస్థితి మరింత ఆందోళనగా ఉంది. రికవరీలు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,17,470 మంది పరిస్థితి సీరియస్‌గా ఉన్నట్లు తేలింది.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,946 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరరో 4.16లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే సతమతం అవుతున్నారు.

19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,754 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.25 కోట్లకుపైగా ఉంటేమరో 1.51 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నట్లుప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు అందాయి.

# గుజరాత్ బిజెపి ప్రభుత్వంపై చిదంబరం ఫైర్

## తీగల వంతెన ప్రమాదంపై సీరియస్



**గాంధీనగర్, నవంబరు 8:** గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికల నగారామోగింది. ఈ నేపథ్యంలో అధికార బిజెపి, ప్రతిపక్ష పార్టీల నేతలు ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు గుర్పించుకుంటున్నారు. కాగా ఈ ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ ప్లాన్స్ రచిస్తోంది. ఈ క్రమంలో బిజెపి ప్రభుత్వంపై కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇక చిదంబరం మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, గుజరాత్ ప్రభుత్వాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నడపడం లేదని, ఢిల్లీ నుంచి నడుస్తోందని విమర్శించారు. ఇటీవల గుజరాత్‌లో కుప్పకూలిన మోర్బీ తీగల వంతెన ఘటన దారుణమైందన్నారు. ఈ ఘటన గుజరాత్‌కే తలవంపులు తెచ్చిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాగా ఈ ప్రమాదంపై బిజెపి ప్రభుత్వం తరపున ఇప్పటి వరకు ఎవరూ క్షమాపణ చెప్పలేదన్నారు. ఈ ప్రమాద ఘటనకు ఎవరూ బాధ్యత వహించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కేంద్ర దర్యాప్తు సంస్థలపై కూడా చిదంబరం ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ఏజెన్సీలైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) బిజెపి ఆదేశాల మేరకు పనిచేస్తున్నాయన్నారు.

# పర్యావరణ సదస్సును మధ్యలోనే వీడిన బ్రిటన్ ప్రధాని రిషి సునాక్




**లండన్, నవంబరు8:** ఈజిప్టు వేదికగా జరుగుతున్న వాతావరణ సదస్సు కాప్ 27 నుంచి బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ అర్ధాంతరంగా వెళ్లిపోయారు. దీంతో ఏం జరిగిందా? అని అక్కడున్న సభ్యులంతా గందరగోళానికి గురయ్యారు. సమావేశ గది నుంచి రిషి హడావుడిగా బయటికెళుతున్న దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. యుకెకు చెందిన కార్బన్ బ్రీఫ్ అనే మీడియా వెబ్‌సైట్ డైరెక్టర్ లియో హికమన్ తన ట్వటర్ ఖాతాలో ఓ వీడియో షేర్ చేశారు. కాప్ 27 సదస్సులో భాగంగా అడవుల పరిరక్షణ భాగస్వామ్య కార్యక్రమాన్ని ప్రారంభిస్తుండగా రిషి సునాక్ మధ్యలోనే వెళ్లిపోయారు అని హికమన్ ట్వీట్ చేశారు. బ్రిటన్ ప్రధాని వేదికపై కూర్చుని ఉండగా ఆయన సిబ్బంది ఒకరు వచ్చి సునాక్ చెవిలో ఏదో చెప్పారు. దాని గురించి వారిద్దరూ ఏదో మాట్లాడుకున్నారు. అప్పటికి రిషి అలాగే కూర్చుని ఉన్నారు. కొద్దిసేపటికి మరో సిబ్బంది వచ్చి రిషిని అక్కడి నుంచి వెళ్లిపోదామని కోరారు అని హికమన్ మరో ట్వీట్‌లో రాసుకొచ్చారు. ఇది జరిగిన రెండు నిమిషాలకే రిషి వేదికపై నుంచి దిగి తన సిబ్బందితో కలిసి హడావుడిగా సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. అయితే రిషి చెవిలో సిబ్బంది ఏం చెప్పారు? ఆయన అంత హడావుడిగా ఎందుకు వెళ్లిపోయారు అన్నది తెలియరాలేదు. బ్రిటన్ ప్రధాని అర్ధాంతరంగా బయటకు వెళ్లడంతో అక్కడున్న వారంతా గందరగోళానికి గురయ్యారు. గత అదివారం కాప్ 27 సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సుకు తొలుత రిషి హాజరుకాకూడదని నిర్ణయించుకున్నారు. దీంతో ఆయనపై విమర్శలు వ్యక్తమవడంతో తన నిర్ణయాన్ని మార్చుకుని సమావేశాల్లో పాల్గొని పర్యావరణ మార్పులపై ప్రసంగించారు.



# కాశీలో ఘనంగా దేవ్ దీపావళి వేడుక

## చిత్రాలను ట్వీట్ చేసిన ప్రధాని మోడీ

**వారణాసి:** కాశీ మహాక్షేత్రంలో దేవ్ దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. త్రిపురాసురుడిపై మహాశివుడు విజయం సాధించడానికి గుర్తుగా పవిత్రమైన కార్తీక పౌర్ణమి రోజున ఈ వేడుకలు నిర్వహిస్తారు. దేవ్ దీపావళిని పురస్కరించుకొని కాశీ క్షేత్రాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులు గంగానది వద్ద 10 లక్షల ప్రమిదలు వెలిగించారు. ఇది ప్రపంచ రికార్డు.

# సోషల్ మీడియాలో చిరుతను చంపిన ఫొటో వైరల్

## రెండేళ్ల క్రితం జరిగిన ఘటనపై అటవీశాఖ విచారణ - ఐదు మంది వేటగాళ్లు అరెస్టు - పులి దంతాలు, ఎముకలు స్వాధీనం

**చిత్తూరు, నవంబర్ 8 ప్రభాతవార్త:** సోషల్ మీడియాలో ఓ చిరుతను చంపిన వేటగాడు దానితో తీసిన ఫోటోలు వైరల్ కావడంతో రెండేళ్ళ క్రితం వేటగాళ్ళు వేటాడి చంపిన పులి ఘటన వెలుగు చూసింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన మృతి చెందిన పులితో వేటగాడు తీసుకొన్న ఫోటో ఆధారంగా చిత్తూరు పశ్చిమ అటవీశాఖ అధికారులు విచారణ చేపట్టారు. ఈ విచారణతో చిరుతపులిని వేటాడి చంపిన వ్యక్తి ఒకరు కాదని, ఐదు మంది వేటగాళ్ళు చిరుతపులిని వేటాడి



పులిని చంపిన వేటగాళ్ళను అరెస్టు చేసి వివరాలను వెల్లడిస్తున్న డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి.

చంపారని పశ్చిమ డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి వెల్లడించారు. చిత్తూరు వెస్ట్ ఫారెస్ట్ రేంజ్ కార్యలయంలో మంగళవారం డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ చిరుతపులిని చంపిన ఐదు మంది వేటగాళ్ళను అరెస్టు చేసి వారి నుండి నుండి స్వాధీనం చేసుకొన్న పులి దంతాలు, ఎముకలు, పులిగోర్లను స్వాధీనం చేసుకొన్నారు. యాదమరి మండలం దిగువ కణతల చెరువు గ్రామంకు చెందిన గంగాధరం(31), చిత్తూరు రూరల్ మండలం మర్రిగుంత గ్రామంకు చెందిన ధనశేఖర్(27), తొప్పాతిపల్లికి చెందిన మధుసూధన్(30)లు గుడిపాల మండలం చుక్కావారిపల్లికి చెందిన బాసు(21), యాదమరి మండలం గొందివాండ్లవూరు గ్రామంకు చెందిన రుద్రన్ అనే వ్యక్తుల నుండి 5 వేల రూపాయల నుండి 15 వేల రూపాయలు వెచ్చింది రెండు సంవత్సరాల క్రితం రెండు నాటు తుపాకులు కొనుగోలు చేశారు. ఈ తుపాకులతో యాదమరి మండలం కీనాటంపల్లి రిజర్వ్ ఫారెస్టులో రెండేళ్ళ క్రితం వేటకు వెళ్ళి చిరుతపులిని చంపి చిరుత కాలి గోళ్ళను పంచుకొన్నారని డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి వివరించారు. వీరు చంపిన పులి కళేబరంను మాత్రం క్వారీ లోయలో పడవేసి వెళ్ళిపోయారన్నారు. ఈ క్రమంలో చిరుతను వేటాడి చంపిన మధుసూధన్ అప్పట్లో తాను నాటు తుపాకితో చంపిన పులితో ఫోటో దిగాడన్నారు. చిరుతను చంపిన ఫోటో ఇటీవల కాలంలో సామాజిక మాద్యమాల్లో వైరల్ కావడంతో ఈ ఫోటో ఆధారంగా అటవీ శాఖ అధికారులు రెండేళ్ళ క్రితం చంపబడిన పులి వివరాలను చేధించగలిగారని ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో బాధ్యులైన ఐదు మంది నిందితులను అరెస్టు చేసి వారి నుండి పులిగోరు, ఎముకలు, ఇతర అవశేషాలు, దుప్పి కొమ్ములు, ఒక మచ్చుకత్తి, రెండు నాటు తుపాకీలు, రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు ఈ కేసులో అరెస్టు చేసిన ఐదు మంది నిందితులను కోర్టుకు హాజరుపరచనున్నట్లు డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణులను వేటాడటం నిషేధమని అందుకు విరుద్ధంగా ఎవరైనా వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తీసుకొంటామని స్పష్టం చేశారు. నాటు తుపాకీలు వున్న వేటగాళ్ళు వాటి వివరాలను అటవీశాఖ ఉద్యోగులు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఇలా వివరాలను తెలిపిన వారి వివరాలు గోప్యంగా వుంచడం జరుగుతుందన్నారు.

## తిరుపతిలో హైదరాబాద్ జంట ఆత్మహత్య

**తిరుపతి,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** యాత్రాస్థలం తిరుపతిలోని ఓ లాడ్జిలో హైదరాబాద్‌కు చెందిన జంట ఆత్మహత్య చేసుకుంది. మంగళవారం మధ్యాహ్నం ఈ సంఘటన వెలుగుచూసింది. పోలీసుల కథనం మేరకు...మృతులు హైదరాబాద్‌కు చెందిన కృష్ణారావు, తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరుకు చెందిన అనూషా(27)గా గుర్తించారు. మృతురాలికి ఏడాది క్రిందట పోసినబాబుతో కుటుంబసభ్యులు వివాహం జరిపించారు. అప్పట్లోనే ఇష్టంలేని పెళ్ళి చేశారని యువతి కుటుంబసభ్యులతో గొడవపడిందని, ఆ తరువాత అనూష కృష్ణారావుతో సన్నిహితంగా వ్యవహరించేది. ఇష్టంలేని పెళ్ళి చేయడంతోనే తిరుపతికి చేరుకుని గోవిందరాజస్వామి ఉత్తరమాఢవీధిలో ఉన్న ఓ లాడ్జి గదిలో జంట ఫ్యాన్‌కు ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.

# మొహం చాటేసిన వరుణుడు

## గంగ ద్వారా కాపాడుతున్న ప్రభుత్వం



నిండుగా ప్రవహిస్తున్న తెలుగుగంగ కాలువ దృశ్యం

**తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో రైతులకు సాగునీరు**

**తొట్టంబేడు, నవంబర్ 8 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా తూర్పు మండలాల్లో ఈశాన్యరుతుపవనాలతో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయి. గత కొన్నేళ్ళుగా రుతుపవనాలు అక్టోబర్ నుంచి డిసెంబర్ మద్యలో సుమారు 1200మి.మీ వర్షపాతం నమోదవుతోంది. అయితే గత కొన్నేళ్ళుగా రుతుపవనాల్లో వర్షాలు అంతంతమాత్రంగా మారాయి. దాంతో ఈప్రాంత రైతాంగం బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనంపై ఆధారపడుతున్నారు. అయితే ఈఏడాది ఇప్పటి వరకు నాలుగు తుఫాన్లు ఏర్పడగా ఈ ప్రాంతాలపై కరుణ చూపలేదు. చినుకు కురవలేదు. దాంతో 32వేల హెక్టార్లలో వ్యవసాయం ప్రశ్నార్థకంగా మారింది. ఈ దుస్థితిని గుర్తించిన ప్రభుత్వం ముందుచూపుతో తిరుపతి జిల్లాలోని రైతాంగాన్ని ఆదుకునేందుకు తెలుగుగంగను అందించుటకు నిర్ణయించారు. కండలేరు నుంచి కేవలం తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళ్ళూరుపేట నియోజకవర్గాలకు సాగునీరు అందించేందుకు నిర్ణయించడంతో అన్నదాతల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. తెలుగుగంగ పథకంలో అంతర్భాగమైన కండలేరు-పూండి కాలువ ద్వారా నెల్లూరు, చిత్తూరు జిల్లాలో 3.25లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. ఈకాలువకు అనుసంధానంగా సుమారు 10 బ్రాంచి కాలువలను ఏర్పాటు చేశారు. ఇందులో ప్రధానంగా 7వ బ్రాంచి కాలువ నెల్లూరు జిల్లాలోని పెళ్ళకూరు, సూళ్ళూరుపేట, తడ ప్రాంతాల్లో సుమారు 30వేలు ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నారు. ఇప్పటికే తెలుగుగంగ కాలువ ద్వారా తొట్టంబేడు, బుచ్చినాయుడుకండ్రిగ, వరదయ్యపాళెం, కెవిబిపురం మండలాల్లో చెరువులకు నీరుచేరుతున్నాయి. కండలేరు-పూండి కాలువలో 67వ కిలోమీటరు నుంచి చిత్తూరు జిల్లాలోకి ప్రవేశించి సుమారు 154కిలోమీటర్లు వరకు సాగుతోంది. ఇందులో 72వ కిలోమీటరు వద్ద చెంబేడుకాలువకు, ఆతర్వాత వరుసగా పలు గ్రామాల వద్ద తూములు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా 7వ బ్రాంచికాలువకు, 8ఎ, 8బి కాలువకు కూడా నీటిని అందిస్తున్నారు. ప్రస్తుతం గంగ కాలువలో 660 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తూకలకళలాడుతోంది.

**చెరువులకు మాత్రమే నీరు..చెన్నైకు లేదు..**

గంగకాలువ ద్వారా విడుదల చేసిన నీరు చెరువులకు మాత్రమే అందిస్తున్నామని తెలుగుగంగ ఈఈ సుబ్రమణ్యం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అన్నదాతలకు కావాల్సిన నీటిని గంగకాలువ ద్వారా చెరువులకు నింపుకోవాలంటే తమ అనుమతి తప్పనిసరిగా ఉండాలని ఈఈ వివరించారు. కాలువలో నీరు చెన్నై వాసులకు తాగునీటికి ఇవ్వడం లేదని ఇప్పటికే గంగపరిధిలో ఉన్న మండలాల్లో అన్ని చెరువులకు నీటిని అందిస్తున్నామని ఏచెరువుకైనా నీటిని కావాలంటే తమను సంప్రదించవచ్చున్నారు. ఇక బ్రాంచి కాలువలకు సుమారు 80క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని తెలిపారు.

**పరిశ్రమలకు గంగనీరు..**

తొట్టంబేడు మండలంలో ఉన్న పరిశ్రమలకు కూడా గంగనీరే ఆదుకుంటోంది. ఈనేపథ్యంలో మండలంలోని రౌతుసూరమాల సమీపంలో ఉన్న గ్రీన్‌ప్యానల్ పరిశ్రమకు, తాటిపర్తి గ్రామసమీపంలో ఉన్న కజారియా పరిశ్రమకు గంగనీరు అందుతోంది. గ్రీన్‌ప్యానల్ పరిశ్రమకు గంగ కాలువ ద్వారా ప్రత్యేక తూమును ఏర్పాటుచేసి నీటిని నిల్వచేసుకుని నింపుకుంటున్నారు. ఇక కజారియా పరిశ్రమకు కూడా సమీపంలోఉన్న రెండు చెరువుల్లో నీటిని నింపి అక్కడ నుంచి పైపులైన్ల ద్వారా వాడుకుంటున్నారు. స్వర్గీయ తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు నందమూరితారకరామారావు హయాంలో ఏర్పాటుచ చేసిన గంగకాలువ నీరు పలు చెరువులుకు, పరిశ్రమలకు వాడుకుంటున్నారంటే నేడు ఆయన పుణ్యమే అని చెప్పాలి.

# శరవేగంగా కియా కార్ల ఉత్పత్తులు

**అనంతపురం, నవంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో:** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ సమీపంలోని యర్రమంచిలి వద్ద ఏర్పాటు చేసిన కియా కార్ల పరిశ్రమ ఉత్పత్తులు శరవేగంతో కొనసాగుతున్నాయి. అధునాథన టెక్నాలజీతో ఉత్పత్తి అవుతున్న కియాకార్లకు మార్కెట్‌లో డిమాండ్ ఎక్కువగాఉంది. కియా కార్ల పరిశ్రమ పెనుకొండ యూనిట్ భారతదేశంలోనే ఉత్పత్తుల్లో 5వ స్థానాన్ని ఆక్రమించింది. దీన్ని బట్టి ఉత్పత్తులు ఎలా కొనసాగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. గంటకు 45 కార్లు ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంతో అధునాథన టెక్నాలజీతో మూడు షిఫ్టుల్లో సిబ్బంది పనిచేస్తూ కార్లఉత్పత్తిని కొనసాగిస్తున్నారు. అధునాథన రోబోట్స్‌ని కూడా కార్ల ఉత్పత్తిలో వినియోగిస్తూ ఉత్పత్తులు శరవేగంగా జరిగేందుకు కియా మోటార్స్ సంస్థచర్యలు తీసుకుంటోంది. కియా మోటారు సంస్థ 2015లో భారత్‌లో ఎక్కడ పరిశ్రమ పెట్టాలని గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లలో సర్వే చేసింది. కియా పరిశ్రమ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లా బాగుంటుందని 2017లో ఏపిప్రభుత్వంతో కియా మోటార్స్ సంస్థ ఒప్పందం చేసుకుంది. పెనుకొండ సమీపంలోని యర్రమంచిలి వద్ద కియా పరిశ్రమను ఏర్పాటు చేసింది. 2021 సంవత్సరం ఏప్రిల్ నుంచి కార్ల ఉత్పత్తిని ప్రారంభించింది. ఏడాదికి 3 లక్షల కార్లను ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంగా పెట్టుకుని ఇప్పటి వరకు 5,82,797 కార్లను ఉత్పత్తి చేసింది. ఇందులో 1,62,303 కార్లను 92 దేశాలకు ఎగుమతి చేసింది. భారతదేశంలోనే కార్ల ఉత్పత్తిలో 5వ స్థానాన్ని ఆక్రమించిందంటే ఉత్పత్తి ఎలా కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చు. కియా కార్ల సంస్థ పెనుకొండ యూనిట్‌లో మొదటి సెల్టోస్ రకం కారును తయారుచేసి మార్కెట్‌లోకి విడుదలచేసింది. ఆ తర్వాత సొనైట్, కార్నివాల్ రకాలను తయారు చేసి మార్కెట్‌లోకి పంపింది. కొత్తగా కర్నెట్‌రకం కారును అధునాథన టెక్నాలజీతో మార్కెట్‌లోకి పంపింది. ఇప్పటివరకు నాలుగు రకాల (మోడల్స్)తో కియా పరిశ్రమ ఉత్పత్తి చేసి దేశ విదేశాలకు పంపింది. కర్నివాల్‌మోడల్ కార్లు మినహా అన్ని రకాల కార్లు అనంతపురం

**గంటకు 45 కార్ల ఉత్పత్తి - 92 దేశాలకు ఇక్కడి నుంచే ఎగుమతి - భారత్‌లో కార్ల ఉత్పత్తిలో 5వ స్థానాన్ని ఆక్రమించిన కియా**



యూనిట్‌లో తయారు చేస్తున్నారు. కార్నివాల్ రకం కార్లు మాత్రం విడిభాగాలన్నీ దక్షిణ కొరియా దేశం నుంచి ఈ యూనిట్‌కు దిగుమతి అవుతున్నాయి. పెనుకొండ యూనిట్‌లోనే కార్నివాల్ కారుకు అసెంబుల్ చేస్తున్నారు. ఈవి-6 అనే ఎలక్ట్రానిక్ కారును ఇతర యూనిట్లలో తయారు చేసి ఇక్కడ మార్కెట్‌లోకి తీసుకురావాలని యోచిస్తోంది. కియా కార్ల పరిశ్రమకు ప్రపంచ వ్యాప్తంగా 15 యూనిట్లు ఉన్నాయి. ఇందులో కొరియాలోనే 8 యూనిట్లు ఉన్నాయి. 15వ యూనిట్‌గా అధునాథన టెక్నాలజీతో అనంతపురంలో ఏర్పాటు చేశారు. పెనుకొండ యూనిట్‌లో అధునాథన టెక్నాలజీని వినియోగిస్తున్నారు. 246 రోబోట్స్‌తో కార్ల ఉత్పత్తి తయారు చేసే విధానాన్ని యూనిట్‌లో చూస్తే కళ్లు జిగేల్ మంటాయి. అధునాథన టెక్నా లజీ ఇంత ఉందా అని ఆశ్చర్యం కలుగు తుంది. కాగా పెనుకొండ సమీపంలోని యర్రమంచిలి వద్ద 535.5 ఎకరాలు కియా పరిశ్రమకు భూమి కేటాయించారు. ఇందులో 425.4ఎకరాలు కియా పరిశ్రమకు కాగా 110 ఎకరాలు కియా అనుబంధ పరిశ్రమలకు కేటాయించారు. కియాకు కేటాయించిన 425.4 ఎకరాల భూమిలో 60 నుంచి 70 ఎకరాల్లో మాత్రమే భవనాలు ఉన్నాయని, రాబోయే రోజుల్లో కియా పరిశ్రమ విస్తరించాలంటే మరిన్ని భవనాలు నిర్మించ వచ్చని కియా మోటార్స్ సంస్థ అధికారులు బల్లగుద్ది చెబుతున్నారు.

కియాకు అనుబంధ పరిశ్రమలు కీలకం : శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ వద్ద ఏర్పాటు చేసిన కియా కార్ల ఉత్పత్తి కేంద్రానికి అనుబంధ పరిశ్రమలు కీలకమని చెప్పవచ్చు. అనుబంధ పరిశ్రమ ద్వారా విడిభాగాలు తయారు అవుతున్నాయి. విడి భాగాలు కొన్ని విదేశాల నుంచి మరికొన్ని మన దేశం నుంచి వస్తున్నాయి. కియా కార్ల పరిశ్రమకు 182 అనుబంధ పరిశ్రమలు ఉంటే.. ఇందులో 28 అనుబంధ పరిశ్రమలు విదేశాల్లోనే ఉన్నాయి. అందులో 151భారతదేశంలో ఉన్నాయని, అందులో 19 అనుబంధ పరిశ్రమలు అనంతపురం జిల్లాలో ఉండటం విశేషం. పెనుకొండలోని కియా కార్ల పరిశ్రమకు చుట్టూ అనుబంధ పరిశ్రమలు ఉండటం వల్ల ఉపాధి అవకాశాలు కూడా మెరుగవుతున్నాయి. పెనుకొండ కియా యూనిట్‌లోనూ, అనుబంధ పరిశ్రమల్లోనూ 20,131 మంది ఉద్యోగులు ఉన్నారని, ఇందులో 16,712 మంది ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారని కియా అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. కియా పరిశ్రమ ద్వారా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని సంబంధిత అధికారులు చెబుతున్నారు. కరోనా వైరస్ వ్యాప్తి చెందినప్పుడు 2020లో సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.2కోట్లు ఇచ్చామని, 2022లో ఏపి డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కింద 5 కోట్ల రూపాయలు నిధులు కియా పరిశ్రమల ద్వారా ఇచ్చినట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు.

# భద్రత లేని టిటిడి వాహనాల సొసైటీ డ్రైవర్లు!


**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తెలిసిన వారెవరైనా చేస్తున్న సేవలు ఎక్కడని అడిగితే దేవునిచెంత అని విశ్వాసంతో, ప్రతిష్టాత్మకంగా చెప్పుకునే ధార్మికసంస్థ టిటిడిలోని సొసైటీ క్రింద వాహనాల డ్రైవర్లు అభద్రతలో, ఒత్తిడితో కొట్టుమిట్టాడుతూన్నారనే ఆవేదన వ్యక్తమవుతోంది. పేదరికం, కుటుంబపోషణకు అల్లంత దూరం నుంచి వచ్చి టిటిడిలో సొసైటీ క్రింద పలు రకాలుగా వాహనాల డ్రైవర్లుగా పనిచేస్తున్న వాళ్ళు 150మందికి పైగా ఉండటం విశేషం. ఇలా డ్రైవర్లుగా ఉన్న వారంతా 35-55ఏళ్ళ మధ్య వయస్సున్న వారే. అధిక ఒత్తిడి, విశ్రాంతి, కనీస సదుపాయాలు లేని విధులు నిర్వహించాల్సి వస్తుండటం మరింత భారంగా మారిందనేది వినిపిస్తోంది. ఇందుకు నిదర్శనంగా వారం రోజుల క్రిందట టిటిడి లగేజీవాహనం డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న అమరేంద్రకుమార్ (45)గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోవడం విచారకరం. సొసైటీ డ్రైవర్లకు తిరుమలలో సరైన విశ్రాంతి గదులు గానీ, బాత్‌రూమ్‌లుగానీ లేకపోవడం, విశ్రాంతి తీసుకునే అవకాశం కల్పించకపోవడం వంటి మానసిక ఒత్తిడికి



గురవుతున్నారనేది బహిరంగ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధార్మికసంస్థ టిటిడిలో పలురకాల విభాగాలు ఉన్నాయి. ఈ విభాగాల్లో కొన్ని వాహనాలు నడుస్తున్నాయి. ఇందుకు సొసైటీక్రింద సేవలు అప్పగించి వారి ఆధ్వర్యంలో సేవలందుకుంటోంది. టిటిడిలో అధికారుల హోదాలో ఉన్న వారికి వాహనాల డ్రైవర్లుగా శాశ్వత ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరుగాక భక్తులకు పలు రకాలుగా సేవలందించే అన్ని విభాగాల్లో వాహనాల అవసరం ఉంది. ఇలా ప్రధానంగా తిరుమలకు వచ్చే భక్తులు తమతమ లగేజీలను కాలినడక మార్గాల్లో అలిపిరి, శ్రీవారిమెట్టు వద్ద లగేజీ కేంద్రాల్లో డిపాజిట్ చేస్తుంటారు. తిరుమలకు వాహనాల్లో వచ్చిన భక్తులు గదులు తీసుకోకుండా నేరుగా ఆలయంలోనికి ప్రవేశించే వాళ్ళు తమ లగేజీలను వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ 1,2 క్యూలైన్ల వద్ద డిపాజిట్ కేంద్రాల్లో ఇస్తుంటారు. ఇలా డిపాజిట్ అయిన లగేజీ వస్తువులను తిరుమలలోని సెంట్రల్ లగేజీ కేంద్రానికి వాహనాల ద్వారా చేరవేస్తారు. ఈవాహనాలకు తిరుమలలో నలుగురు డ్రైవర్లు సొసైటీ క్రింద విధులు నిర్వహిస్తున్నారు. ఆ తరువాత తిరుమలలో భక్తులు ఒకచోట నుంచి మరోచోటకు వెళ్ళేందుకు వీలుగా టిటిడి ఉచిత బస్సులు(ధర్మరథాలు)నడుపుతుంది. కొండపై 12వరకు ఉచిత బస్సులు నడుస్తున్నాయి. ఈ బస్సులకు రోజంతా మూడు షిఫ్టుల్లో 30మందికిపైగా డ్రైవర్లు అవసరం. వీరుకూడా సొసైటీ క్రింద పనిచేస్తున్నారు. ఇక మరికొన్ని విభాగాలైన టిటిడి అంబులెన్స్‌లు, ఆటోమొబైల్‌క్లినిక్‌లు, అటవీశాఖ, ఉద్యానవన విభాగం పలురకాలుగా 150మంది వరకు సొసైటీ క్రింద డ్రైవర్లు పనిచేస్తున్నారు. వీరందరికీ కనీసం సౌకర్యాలు గానీ, ఉద్యోగభద్రత కల్పించలేదనేది విస్తుగొల్పుతోంది. ఇంకా తిరుమలలో సొసైటీ డ్రైవర్లకు సరైన విశ్రాంతి గదులు ఊసేలేదని, బాత్‌రూమ్‌లు కూడా 30మందికి ఒకటి కేటాయించారని, సౌకర్యాలు గురించి అడిగితే కడుపుకొడతారేమోనని ఆందోళనతో నెట్టుకెళుతున్నారనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లగేజీ వాహనాల డ్రైవర్లు 24గంటలు విధులు నిర్వహించాల్సి వస్తుండంతో కొద్దిసమయం విశ్రాంతి కూడా వాహనాల్లోనే ఉండాల్సి వస్తోందనే వాపోతున్నారు. ఇందుకు నిదర్శనంగా ఓ లగేజీవాహనం డ్రైవర్ ప్రాణాలు కోల్పోవడంతో తోటి డ్రైవర్లు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఉన్నఫళంగా సోమవారం తిరుమలలో ఉచిత బస్సులు నడిపే డ్రైవర్లు విధులకు దూరమయ్యారు. సొసైటీ క్రింద పనిచేస్తున్న డ్రైవర్లకు తగిన సదుపాయాలు, విశ్రాంతి తీసుకునే అవకాశం కల్పిస్తారనేది, అధికారులు చొరవచూపాలనేది ఆశిస్తున్నారు.

## కలెక్టర్‌పై దురుసుగా ప్రవర్తించిన జె.సి ప్రభాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే కేతిరెడ్డి

**తాడిప త్రిఅర్బన్, నవంబర్ 8 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిపై దురుసుగా ప్రవర్తించిన తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులపై రాజకీయ బలప్రయోగాలు చేయడం సరైందికాదన్నారు. ప్రజా స్వామ్యంలో ప్రజలందరూ సమానమేనన్నారు. కేవలం డబ్బు వుందన్న అహంకారంతో మహిళ అని కూడా చూడకుండా కలెక్టర్‌పై దురుసుగా ప్రవర్తించిన జె.సి ప్రభాకర్‌రెడ్డి మున్సిపల్‌చైర్మన్ పదవికి అనర్హుడన్నారు. జె.సి ప్రభాకర్‌రెడ్డిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని లేకుంటే ఏ ఉద్యోగి కూడా తమ విధులను సరైన పద్ధతిలో నిర్వర్తించలేరని బలమున్న వాడిదే రాజ్యం అవుతుందని, బలహీనులకు అండ ఎవరు వుంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మీరు నిష్పక్షపాతంగా చట్టబద్ధంగా వ్యవహరించాలని, ఏ అధికారిని కూడా ఇలా బెదిరిస్తూ పోతే సమాజం ఏమికావాలన్నారు. మీకు ఎమ్మెల్యే పదవి పోయినప్పటి నుండి సహనం కోల్పోయి అధికారులను బెదిరిస్తున్నారన్నారు. కేవలం నీకు డబ్బు వుందన్న అహంకారం తప్పా ప్రజల మద్దతు నీకు లేదని అందుకే నిన్ను ఎమ్మెల్యేగా ప్రజలు ఓడించారన్నారు. ఇలాగే ప్రవర్తిస్తే ప్రజలు నీకు మళ్లీ బుద్ధి చెబుతారన్నారు. నీవు మారితే అంతో ఇంతో నిన్ను క్షమిస్తారని లేకుంటే భవిష్యత్తులో నీకు మరోమారు ప్రజలు గుణపాఠం చెబుతారని ఆ నమ్మకం నాకు వుందన్నారు. ఎమ్మెల్యే మమ్ములను చూసి భయపడుతున్నారని ఒక కౌన్సిలర్ అంటున్నారని నేను ఏంటో నా చరిత్ర ఏమిటో మీకు తెలుసా నేను ఎమ్మెల్యేగా వున్నాను కాబట్టి మీరు ఆ మాట అనగలుగుతున్నారు ఎందుకంటే నేను ఒక ఎమ్మెల్యేగా ప్రజల చేత ఎన్నుకోబడ్డ ఒక ప్రజాప్రతినిధిని కాబట్టి మీరు అనగలుగుతున్నారు లేకుంటే మీరు ఎక్కడ వుంటారో గుర్తు చేసుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హితవు పలికారు.




## గడప గడపకు మన ప్రభుత్వంలో దీర్ఘకాలిక సమస్యలకు మోక్షం: ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, నవంబర్ 8, ప్రభాతవార్త :** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నప్పటికి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అద్భుతంగా అమలుచేస్తున్నారని, గడప గడపకు మన ప్రభుత్వంలో దీర్ఘకాలిక సమస్యలకు మోక్షం లభిస్తోందని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 4, 5 సచివాలయాల పరిధిలోని 11, 12 వార్డుల్లో మంగళవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలకు సంబంధించిన వివరాల కరపత్రాలను అందజేశారు. ప్రతి ఇంటికి ఎంఎల్ఏ వెళ్ళి యోగక్షేమాలు తెలుసుకుని వారికి ప్రభుత్వపథకాలు అందుతున్నాయోలేదో ప్రత్యక్షంగా తెలుకునే అవకాశం గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా లభించిందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకుని అప్పటికప్పుడే పరిష్కరిస్తున్నామన్నారు. కాగా ఆర్టీసి కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో రూ.12 లక్షల నిధులతో చేపడుతున్న డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపనచేసి పనులకు శ్రీకారం చుట్టారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని కాంట్రాక్టర్‌ను, ఇంజనీరింగ్ అధికారులను హెచ్చరించారు. మండలంలోని షేర్‌మహ్మద్‌పేటలో ఇటీవల ఆర్థిక సమస్యలతో మృతి చెందిన కౌలురైతు యలమందదల సత్యం కుటుంబానికి మంజూరైన రూ.7 లక్షల చెక్కును ఉదయభాను అందజేశారు. కాగా కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, యార్డు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, కౌన్సిలర్ పుసాల సీతరావమ్మ, పుల్లారావు, కాటగాని నరసింహారావు, తోట శంకర్, ఆకుల శ్రీకాంత్, ఆవాల భవానిప్రసాదు, లాహోరి బద్దునాయక్, చేని కుమారి, ముసిని రాజ్యలక్ష్మి ౖ, కాసర్ల బాలస్వామి, రేగండ్ల కోటయ్య, మాబుసుభాని, కళ్యాణం బాలకృష్ణ, సూర్యనారాయణ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## గోగులపాడులో ఒకే కుటుంబాన్ని వెలేసిన గ్రామ పెద్దలు

**మునునూరు, నవంబరు 8, ప్రభాతవార్త :** ఏలూరు జిల్లా ముసునూరు మండలం చింతపల్లి గ్రామ పంచాయతీ శివారు గోగులపాడు గ్రామంలో ఇద్దరు అన్నదమ్ముల మధ్య ఏర్పడిన భూ వివాదానికి సంబంధించి గ్రామ పెద్దలు తిరుపతిరావు అనే వ్యక్తి పెద్దల మాట వినలేదనే అక్కసుతో కుటుంబాన్ని సాంఘీక బహిష్కరణ చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సేకరించి వివరాల ప్రకారం గోగులపాడు కొత్తూరు గ్రామానికి చెందిన చిన్న తిరుపతిరావు, అతని సహోదరుడు చిన్ని నాగేశ్వరరావుల మధ్య గత కొంతకాలంగా భూ వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో గ్రామపెద్దలు చిన్న నాగేశ్వరరావుకు అనుకూలంగా తీర్పు చెప్పారు. తిరుపతిరావు గ్రామ పెద్దల మాట వినలేదని గ్రామంలో జరిగే శుభకార్యాలకు పిలవరాదని, సంఘంలో కలవనీయవద్దని, ఆ కుటుంబ సభ్యులతో ఎవరైనా మాట్లాడితే రూ.10వేలు జరిమానా విధిస్తామని తీర్పు చెప్పారని బాధిత కుటుంబం వాపోతోంది. ఈ విషయమై నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని, అధికార పార్టీ నాయకుల అండదండలతో రెవిన్యూ, పోలీస్ అధికారులు తన కుటుంబానికి న్యాయం చేయడం లేదని, ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తమ కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని, లేకపోతే



న్యాయం జరగకపోతే ఆత్మహత్య చేసుకుంటానంటున్న బాధితుడు

సామూహికంగా ఆత్మహత్య చేసుకుంటామని బాధితుడు తిరుపతిరావు మంగళవారం ప్రభాతువార్త"కు తెలిపి వాపోయాడు. నేటి ఆధునిక ప్రపంచంలో ఇటువంటి అనాగరీక చర్యలకు పాల్పడే గ్రామ పెద్దలను చట్టప్రకారం శిక్షించి, పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు.

## వినియోగదారుల రక్షణ మండలి సభ్యునిగా కర్లపాటి నియామకం

**జగ్గయ్యపేట, నవంబర్ 8, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త కర్లపాటి వెంకటశ్రీనివాసరావును వినియోగదారుల రక్షణ మండలి సభ్యునిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మంగళవారం ఆదేశాలు జారీచేశారు. రెండు దశాబ్దాల కాలంగా పలు రంగాల్లో కర్లపాటి చారిటబుల్ ట్రస్టు ద్వారా నిస్వార్థంగా విశేష సేవలు అందిస్తున్న క్యాప్కో ప్రతినిధి శ్రీనివాసరావును వినియోగ దారుల రక్షణ మండలి సభ్యునిగా నియ మించటంపట్ల మున్సిపల్ కమిషనర్ రాంభూపాలరెడ్డి, ఎంపిడిఓ టిజె గాంధీ, ప్రభుత్వవైద్యాధికారి డాక్టర్ నోముల అనిల్కుమార్, స్విమ్మర్స్ కో-కన్వీనర్, సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ యలదండి శ్రీనివాసరావు, పలువురు ప్రముఖులు అభినందించారు. ఈసంద ర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు, యువతకు గ్రామీణ ప్రాంత ప్రజలకు వినియోగదారుల చట్టం గురించి అవగాహన కలిగిస్తామన్నారు. విని యోగదారుల చట్టం 2019 అమలు కు సంబంధించిన శాఖలతో కలిసి కృషి చేస్తామంటూ పదవిని కల్పించిన జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని నీహారిక

**తిరుపతి (క్రీడ), నవంబర్ 8, ప్రభాతవార్త:** 11వ జూనియర్ జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ లో పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థి నిహారక గోల్డ్ మెడల్ సాధించింది. తంగల్ మూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కేరళలోని కోజి కోడ్ వికే కృష్ణ మెనున్ ఇండోర్ స్టేడియంలో నవంబర్ 4,5,6 తేదీల్లో జరిగినటువంటి తంగల్ మూడో జూనియర్ బాలికల విభాగంలో జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి ఆంధ్రప్రదేశ్‌కు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన నిహారికను సిఈసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భూమనేశ్వరి దేవి, అధ్యాపకులు అభినందించి ఇలాంటి మరెన్నో పురస్కారాలను తీసుకువచ్చి, టిటిడి విద్యా సంస్థలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని క్రీడాకారిణి హారికను, కోచ్ సాయి సుమతిని అభినందించారు.


నిహారికను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ భూవనేశ్వరి దేవి

## అనంతపురం వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి కాపు రామచంద్రారెడ్డి రాజీనామా !



**విజయవాడ,నవంబర్8,ప్రభాతవార్తప్రతినిధి:** అనంతరపురం జిల్లాకు చెందిన వైకాంగ్రెస్ పార్టీ నేత కాపు రామచంద్రారెడ్డి కీలక నిర్ణఫయం తీసుకున్నారు. వైకా ంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షపదవికి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు.రాజీనామా లేఖను ఆయన నేరుగా సీఎం జగన్‌కు పంపించారు.ఈ ఏడాది ఆగస్టులో గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కుంచనపల్లిలోని తన ఇంట్లో రామచంద్రారెడ్డి ఆత్మహత్య చేసుకున్నారు.తీవ్ర సంచలనం సృష్టించిన ఈ ఘటన కాపు రామచంద్రారెడ్డి ఇంట్లో తీవ్ర విషాదాన్ని నింపింది.మంజునాథ్ స్వగ్రామం అన్నమయ్య జిల్లాని రామాపురం మండలం పప్పిరెడ్డిగారి పల్లె.ఆయన తండ్రి పేరు మహేశ్వరరెడ్డి ,మంజునాథ్‌రెడ్డి తండ్రి,పీఎంఆర్ కన్‌స్ట్రక్షన్ సంస్థను నడుపుతున్నారు.మంజునాద్ రెండి భార్య కాపు రామచంద్రారెడ్డి కుమార్తె డాక్టర్ స్రవంతి వద్యసేవలు అందిస్తున్నారు. మంజునాథ్ రెడ్డి ఆత్మహత్య తరువాత వైకాంగ్రెస్ పార్టీ నేత కాపు రామచంద్రారెడ్డి కొంత మానసిక సంక్షోభానికి లోనగుతూ వస్తోంది.ఈ పరిస్థితుల్లో జిల్లా రాజకీయాలపై తాను దృష్టి పెట్టలేని రామచంద్రారెడ్డి తన రాజీనామా లేఖలో స్పష్టం చేసారు.

నియోజక వర్గ రాజకీయాల్లో పార్టీ కార్యకలపాలపై పూర్తి స్థాయి దృష్టి పెడతానని సీఎం జగన్‌కు రాసిన లేఖలో ప్రస్తావించినట్లు సమాచారం తనను జిల్లా బాధ్యతల నుంచి తొలిగించాలని కోరినట్లు చెబుతున్నారు.తాజాగా ప్రచారంలోకి వచ్చిన సమాచారాన్ని అనుసరించి కాపు రామచంద్రారెడ్డి,తన భార్యతో కలిసి సీఎం జగన్‌కు రాజీనామా పత్రాన్ని అందజేసారు,కాపు రామచంద్రారెడ్డి రాజీనామాకు తెలిపిన కారణాలు ఎలా ఉన్న మంత్రి వర్గ ంలో స్థానం దక్కలేదనే భావన ఆయనలో బాగా ఉందని సన్నిహితులు వ్యాఖ్యానిస్తున్నారు.ఎందరికో క్యాబినేట్ హోదా నిచ్చి తనకు పార్టీ జిల్లా అధ ్యక్ష పదవిని ఇవ్వడాన్ని కాపు జీర్ణించుకోలేక పోతున్నారని చెబుతున్నారు.

## నూర్‌భాషాలకు,మోహాతార్‌లకు వైఎస్సార్ షాదీ తోఫా వర్తింపు

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతి నిధి:** ఏపీ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.దూదేకుల సాయి బులుగా పిలవబడే నూర్ పాషాలకు. మెహతార్ ముస్లి ంలకు కుడా వైఎస్ఆర్ షాదీ తోపా పథకాన్ని వర్తింప చేస్తోంది.ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకం కింద ముస్లిం యువతుల వివాహానానికి ప్రభుత్వం భారీగా ఆర్థిక చేయూతను అందిస్తోంది.ఈ పథకాన్ని నూర్‌పాషాలకు.మెహతార్ వర్తింప చేస్తున్నట్లు మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎఎండీ ఇంతియాజ్ వెల్లడించారు.సంబంధిత ఉత్తర్వులను అన్ని జిల్లాల మైనార్టీ, సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ శాఖల అధికారులకు ఉత్తర్వులు జారీ చేసారు.

## భవిష్యత్‌లోనూ కలిసే పనిచేస్తాం

### టీఆర్ఎస్‌ను గెలిపించిన వామపక్షాలకు ధన్యవాదాలు: మంత్రి జగదీష్‌రెడ్డి




**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మతోన్మాద బీజేపీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలతో కలిసి భవిష్యత్‌లోనూ కలిపి పనిచేస్తామని విద్యుత్ శాఖ మంత్రి జి జగదీష్ రెడ్డి అన్నారు. మతతత్వ, అభివృద్ధి నిరోధక శక్తులను నిలువరించేందుకు ప్రగతిశీల శక్తులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే పద్దతిలోనే భవిష్యత్‌లోనూ సీపీఐ, సీపీఐఎంతో కలిసి పనిచేస్తామన్నారు. సీపీఐ, సీపీఐఎం మద్దతుతో మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ విజయం సాధించిన నేపథ్యంలో మంత్రి జగదీష్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, తుంగ తుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌తో కలిసి మంగళవారం సీపీఐ రాష్ట్ర నాయకులను ముగ్ధూమ్ భవన్‌లో, సీపీఐఎం నేతలను రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో కలిసి ధన్యావాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడులో టీఆర్ ఎస్‌ను గెలిపించిన వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు. సీపీఐ, సీపీఐఎం నాయకులకు కృతజ్ఞతలు చెప్పడానికే వచ్చినట్టు మంత్రి తెలిపారు.

## చంద్రబాబు నియమించిన సామంత దొంగ కూన రవి

### కాంగ్రెస్‌కు చంద్రగ్రహణం - ట్విట్టర్ వేదికగా వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర తెలుగు దొంగల పార్టీ మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ సామ్రాజ్యమా? ఆతను ఉత్తరాంధ్రకు చంద్రబాబు నియమించిన సామంత దొంగా అంటూ వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ఘాటుగా స్పందించారు. ట్విట్టర్ వేదికగా మంగళవారం పలు అంశాలను ఆయన పేర్కొన్నారు. ఉత్తరాంధ్రపై రెడ్లపెట్టనం ఎంటని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవి చేసిన విమర్శలపై మండిపడ్డారు. ఉత్తరాంధ్రలో స్థిరపడాలంటే ఈ సామంత దొంగ వద్ద పాస్ పోర్టు తీసుకోవాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి చంద్రబాబు గ్రహణం పట్టిందని ఫలితంగా మనుగోడు ఎన్నికల్లో ఘోరపరాజయం చవిచూసి చివరకు డిపాజిట్ కూడా కోల్పోయిందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు. ఎవరి ఇంట్లోనో జరిగే కుటుంబ కలహాలను వైఎస్సార్‌సీపీకి అంటగడుతూ పప్పునాయుడు నారా లోకేష్ శునకానందం పొందుతున్నాడని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఇంత బాధ్యత రాహిత్యంగా ఉన్న లోకేష్‌ను చూస్తుంటే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఒక అహంకార కేడీపోలీస్ అధికారి సహకారంతో దుర్మార్గపు పచ్చకుల మంద ఒక సీనియర్ ఐఎఎస్ అధికారిణి కేసుల్లో ఇరికించారని, ఇప్పుడామే కడిగిన ముత్యంలా బయటపడ్డారని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి వివరించారు. వంద మంది దోషులు తప్పించుకున్నా.. ఒక్క నిర్ధోషికి శిక్ష పడకూడదన్న న్యాయ సూత్రాన్ని ఆ పోలీస్ కాలరాశాడని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

## ప్రధాని సభ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి అమర్నాథ్, ఎంపి విజయసాయిరెడ్డి

**అల్లిపురం (విశాఖపట్నం), నవంబర్ 8, ప్రభాతవార్త:** విశాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయడానికి ఈనెల 11, 12వ తేదీల్లో విశాఖపట్నం వస్తున్న భారత ప్రధాని నరేంద్రమోడీ పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీ విజయసాయిరెడ్డి, కలెక్టర్ మల్లికార్జున, నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు మంగళవారం పరిశీలించారు. ప్రధాని మోదీ పాల్గొననున్న బహిరంగ సభ వేదికను క్షుణంగా పరిశీలించారు. ఈ సభకు రెండు లక్షల మందికి పైగా ప్రజలు హాజరవుతారని అంచనా వేస్తున్న నేపథ్యంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన చర్యలు తీసుకునే విధంగా మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీ విజయసాయిరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

పదో తేదీ సాయంత్రానికి సభా ప్రాంగణం సిద్ధంగా ఉంటుందని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కన్నబాబు, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పెట్టుబడులకు సిఎం జగనే బ్రాండ్ అంబాసిడర్

### మంత్రి గుడివాడ అమర్నాథ్



**విజయవాడ, నవంబర్8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పెట్టుబడులకు సీఎం జగన్నే తమ బ్రాండ్ అంబాసిడర్ అని ఏపీ పరిశ్రమలు, ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేసారు.సీఎం జగన్ దార్శనీకతతో తీసుకుంటున్న ప్రతి కార్యచరణ మంచి ఫలితాలను ఇస్తోందన్నారు. మంగళవారం ఆయన సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో తీసుకుంటున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల ప్రభావం జాతీయ,అంతరా ్జతీయ స్థాయిలో ఏపీకి మంచి గుర్తింపును తీసుకుని వస్తున్నాయన్నారు.రాష్ట్రాన్ని ఇదే సందర్భంలో ఆర్థికంగా పరిపుష్టం చేసేందుకు సీఎం జగన్ తీసుకుంటున్న చర్యల పట్ల అంతర్జాతీయ స్థాయిలో పలువురు ఆసక్తిని చూపిస్తున్నారన్నారు.పారిశ్రామిక రంగాల్లో రాష్ట్రానికి మంచిపెట్టు ్టబడులు వస్తున్నాయన్నారు. ఏపీలో అవకాశమున్న రంగాల్లో పెట్టుబడులు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. స్టారప్స్.ఇన్నోవేషన్లకు అనువుగా ఉండేలా చూస్తున్నామన్నారు.ఎంఎస్ఎఈలపై సీఎం జగన్ ఎక్కువగా ఫోకస్ పెట్టాలన్నారు. సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రభుత్వం విద్యుత్తుతో సహా భారీ రాయితీలు ఇస్తుందనా న్నరు. ప్రభుత్వంలో ఆయా రంగాల అవసరాలకు ఎంఎస్ఎఈల ఉత్పత్తులనూ ప్రోత్సహి స్తుం దన్నారు. అపెరల్, ఫుట్‌వేర్ రంగాల్లో ఇప్పటికే పెట్టుబడులు భారీగా ఉన్నాయన్నారు.ఇటీవలే ఇండియా కెమ్ సదస్సులో ఏపీ నుంచి పాల్గొన్నట్లు తెలిపారు. పీసీపీఐఆర్ కారిడార్లలో విశాఖ- కాకినాడ పీసీపీ ఐఆర్ కారిడార్ అతి పెద్దదన్నారు..పోర్టుల అభివృద్ధికి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. 2024 జనవరి నాటికి రామాయపట్నం పోర్టుకు మొదటి షిప్ వచ్చేలా పనులు త్వరితగతన చేపడుతున్నట్లు స్పష్టం చేసారు.ఈ పోర్టు పనులు త్వరగతిన పూర్తి చేసేందుకు అన్ని చర్యలను ప్రభుత్వం చేపట్టిందన్నారు.కాకినాడ బల్క్ డ్రగ్ పార్కు ద్వారా రూ.40వేల కోట్లు పెట్టుబడులు,25 వేలమందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తోందని భావిస్తున్నామన్నారు.రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులకు అనుగుణంగా విద్య, వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, మెరైన్ ఉత్పత్తులు. డిఫెన్సు,ఎయిరో స్పెస్, ఆటో మోటివ్,ఎలక్ట్రికల్, స్కిల్ డెవలప్‌మెంటు,హెల్త్‌కేర్,పర్యాటకం, అతిథ్యం తదితర రంగాల్లో మౌలిక వసతులకు సంబంధించి పెట్టుబడుల ఆకర్షణకు కృషి చేస్తామన్నారు.

పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవెన్, మారిటైం బోర్డు సీఈఒ ఎస్.శన్మోహన్, ఏపీఎంఎస్ఈ చైర్మన్ వంకా రవీంద్రనాథ్, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, ఏపీటీపీసీ చైర్మన్ కె.రవిచంద్రారెడ్డి, పరిశ్రమలశాఖా సలహాదారులు ఎల్,శ్రీధర్, ఏపీఐడీసీ చైర్‌పర్సన్ బండి పుణ్యశీల,సీఐఐ ఏపీ చైర్మన్ ఎస్.నీరజ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ రాకను అడ్డుకుంటాం

### 12న మోడీ 'గో బ్యాక్' నిరసన: తెలంగాణ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 8 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాకనుఅడ్డుకుంటామని తెలంగాణ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు ప్రకటించాయి. సింగరేణి బొగ్గు బావుల అమ్మకం నిలిపివేయాలని, విద్యుత్తు సంస్కరణల చట్టం-2022ను వెంటనే ఉపసంహరించాలని నిరసిస్తూ కార్మిక సంఘాల కార్యాచరణ కార్యక్రమం మంగళవారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో టిఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నేతలు వి.సీతారామయ్య, ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షుడు ఎంబి. విజయ్‌కుమార్ యాదవ్, టిఆర్ఎస్‌కెవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నారాయణ, ఏఐటియుసి నేతలు ఎస్. బాల్‌రాజ్, విఎస్.బోస్, సిఐటియు నేతలు భూపాల్, ఎం.వెంకటేశ్, జె.వెంకటేశ్, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రెబ్బరామారావు, ఐఎఫ్‌టియు నేతలు తదితురులు పాల్గొన్నారు. నవంబరు 12న ప్రధానమంత్రి మోదీ ఆర్ఎఫ్‌సిఎల్ రామగుండం ఫర్టిలైజర్స్‌ను జాతికి అంకితం చేసే కార్యక్రమానికి వస్తున్న సందర్భంగా మోదీ గో బ్యాక్' నిరసన కార్యక్రమానికి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 'నేషనల్ మానిటైజేషన్' పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోందని, సింగరేణి 4 బొగ్గుబావులను అమ్మకాలను పెడుతోందని, ఎన్‌టిపిసిలో ప్రైవేటీకరణ చర్యలను పాల్పడుతోందని, విద్యుత్తు సవరణ చట్టం-2022 బిల్లు ద్వారా రైతాంగానికి, పారిశ్రామిక రంగానికి, కోట్లాది ప్రజానీకానికి తీవ్రమైన భారాలు వేయనున్నదని, 4 లేబర్ కోడ్‌ల ద్వారా దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హరించేందుకు పూనుకోవడం దుర్మార్గమని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు, కార్మిక వర్గం, శ్రామిక ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రతిఘటిస్తూ రాష్ట్రంలో సమ్మెలు, పోరాటాలు ఉధృతం చేసినా మోదీ సర్కార్ లెక్కచేయడం లేదని పేర్కొన్నారు. రాష్ట్ర విశాల ప్రయోజనాల కోసం తలపెట్టిన ఈ నిరసనలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సింగరేణి బొగ్గుబావుల ప్రైవేటీకరణకు కేంద్రం ప్రయత్నిస్తోందని, 4 బొగ్గుబావుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సింగరేణి జేఏసీ, కార్మిక సంఘాలు 2015 నుంచి పోరాడుతున్నాయని, 15 బొగ్గుబావుల కొత్తగా తవ్వడానికి సింగరేణి యాజమాన్యానికి, రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతించడం లేదని,


సమావేశంలో పాల్గొన్న టిఆర్ఎస్‌కెవి రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్, విఎస్.బోస్ తదితరులు

దేశంలో 240 బొగ్గు బావులలో 166 బొగ్గుబావులను సింగరేణి ఓపెన్‌కాస్ట్ మైన్స్‌ను ప్రైవేట్‌వారికి అప్పగిస్తోందని, కోల్ రంగాన్ని ధ్వంసం చేస్తూ అంబానీ, అధాని వంటి బహుళజాతి సంస్థలకు కట్టబెట్టడం దేశానికి తీవ్ర నష్టం అని తెలిపారు. 2022 విద్యుత్తు సవరణ చట్టం వల్ల ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు విద్యుత్తుత్పత్తి, పంపిణీ, సరఫరా సంస్థలను అప్పగిస్తోందని, ఈ బిల్లును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు 13 రాష్ట్రాలలో వ్యతిరేకిస్తున్నా కార్పొరేట్ సంస్థల లాభాల కోసమే మోదీ సర్కార్ మొగ్గుచూపుతోందని, ఎన్‌టిపిసి వాటాలు విక్రయిస్తోందని, రైల్వే, రక్షణ, జీవిత బీమా, రోడ్లు, మౌళిక సదుపాయాలు తదితర రంగాలను ప్రైవేటీకరిస్తూ ప్రభుత్వరంగాన్ని ధ్వంసం చేయడమే లక్ష్యంగా నిరంకుశంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను 'ఈజీ డూయింగ్ బిజినెస్' పేరుతో విదేశీ, స్వదేశీ పారిశ్రామికవేత్తలకు కార్మికవర్గ హక్కులను హరించడానికే మోదీ సర్కార్ పూనుకోవడం దారుణమన్నారు.

## ఉపాధ్యాయుల పదోన్నతులు, బదలీల షెడ్యూల్ జారీ చేయాలి

### 13 జిల్లాల్లో స్పౌజ్ కేసులను వెంటనే పరిష్కరించాలి

### మంత్రి సబితకు ఎస్‌టియు టిఎస్ వినతి

**హైదరాబాద్, నవంబరు8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు. బదలీలకు షెడ్యూల్‌ను జారీ చేయాలని ఎస్‌టీయూ టీఎస్ డిమాండ్ చేసింది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను జారీచేయాలని ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జి సదానందం గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎం పర్వత్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బి.భుజంగరావు, హెడ్‌క్వార్టర్ సెక్రటరీ పోల్‌రెడ్డిలు మంగళవారం విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులు గత 7సంవత్సరాలుగా పదోన్నతులు, బదలీల కోసం ఎదురు చూస్తున్నారని, కాబట్టి రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదలీలకు సంబంధించిన్త షెడ్యూల్‌ను జారీచేయాలని మంత్రిని కోరారు. అలాగే 13 జిల్లాల్లో బ్యాన్ చేసిన స్పౌజ్ కేసులను ఎత్తివేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. వీటితోపాటు 317 జీవో మూలంగా నష్టపోయిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపీలో ప్రవేశాలకు 10న పరీక్ష

**హైదరాబాద్, నవంబరు8, ప్రభాతవార్త:** నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపీలో ప్రవేశాల కోసం ఈ నెల 10న ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్టు డీన్ డాక్టర్ ఎన్ బీరప్ప మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 7నుంచి తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. నిమ్స్ అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్న వారికిమాత్రమే పరీక్షరాసే అవకాశం ఉంటుందన్నారు. హాల్ టికెట్లు లేని అభ్యర్థులను పరీక్షలకు అనుమతించబోమని ప్రకటనలో పేర్కొన్నారు.

## వడ్డీవ్యాపారుల ఆగడాల నియంత్రణకు పటిష్ఠ చట్టాలు అవసరం



మంగళవారం జరిగిన సదస్సులో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి, కృష్ణప్రసాద్ తదితరులు

**హైదరాబాద్, నవంబరు 8,ప్రభాతవార్త:** రుణగ్రహీతలపై ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు, ఫైనాన్స్‌సంస్థలు చేస్తున్న ఆగడాలను అడ్డుకుని ప్రజలకు రక్షణ కల్పించేందుకు ప్రస్తుతం ఉన్న చట్టాలను కఠినంగా అమలు చేయడం తోపాటు మారుతున్న కాలానుగుణంగా మరింత పటిష్ట మైన ఆర్థిక చట్టాలను తీసుకురావాలని పలువురు వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనుమతి లేకుండా నడుపుతున్న వడ్డీ వ్యాపారులపై ప్రభుత్వ పర్యవేక్షణ లోపించడం వల్లే వారి వేధింపులు, దౌర్జన్యాలు అధికమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఇండియన్ నేషనలిస్ట్ మూమెంట్-ఎల్డర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో వడ్డీ వ్యాపారుల ఆగడాలు' అంశంపై సదస్సును నిర్వహించారు.

### వినియోగదారుల వ్యవహారాల కమిటీ చైర్మన్ మందడి కృష్ణారెడ్డి

ఇండియన్ నేషనలిస్ట్ మూమ్మెంట్ అధ్యక్షులు డాక్టర్ మోటూరి కృష్ణప్రసాద్ అధ్యక్షత వహించగా భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల కమిటీ చైర్మన్ మందడి కృష్ణారెడ్డి, ఎల్డర్స్‌క్లబ్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ ఆవులప్ప, తెలంగాణ రాష్ట్ర సైబర్ క్రైమ్ ఏసిపి కెవిఎం ప్రసాద్, న్యాయవాది గౌరీశంకర్, సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షులు ఆర్.శంకర్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా మందడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ ఆర్థిక సంస్థల అరాచకాలను అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలు లేకపోవడం, ఉన్నచట్టాలను పటిష్టంగా ఉన్న చట్టాలను పటిష్టంగా అమలు చేయకపోవడంవల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా అనేకమంది ప్రజలు బాధితులుగా మారిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వడ్డీ వ్యాపారుల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదర్కొంటున్నారని చెప్పారు. ఎలాంటి రిజిస్ట్రేషన్, అనుమతులు లేకుండా అనేకప్రైవేట్ వడ్డీ వ్యాపారులు మార్కెట్‌లోకి ప్రవేశించి అధిక వడ్డీ వ్యాపారాన్ని చేస్తూ అప్పులు తీసుకునే వారిని వేధిస్తున్నారన్నారు. అలాంటి అనుమతి లేనిసంస్థలు, వ్యక్తులు చేస్తున్న ఆరాచాలపై తమిళనాడు రాష్ట్రంలో మాదిరిగా ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలన్నారు. అలాగే పేదలు, మధ్యతరగతి వారికి వ్యాపారాలు, వ్యక్తిగత అవసరాల కోసం రుణాలు ఇచ్చేందుకు బంగ్లాదేశ్ తరహాలో అప్నా బ్యాంక్‌లాంటి బ్యాంకులను ఏర్పాటు చేయాలని కోరారు. డాక్టర్ ఆవులప్ప మాట్లాడుతూ ప్రైవేట్ ఆర్థిక సంస్థల నుంచి సమస్యలను ఎదర్కొంటున్న వారికి మనోధైర్యాన్ని కల్పించేందుకు, మధ్యవర్తిత్వం చేసేందుకు ఆర్బిట్రేషన్ కమిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎసిపి కెవిఎం ప్రసాద్ మాట్లాడుతూ ఆర్థికపరమైన అంశాలల్లో, రుణాలు తీసుకునే విషయంలో మెబైల్ ఫోన్లకు వస్తున్న సమాచారం.

## తక్షణమే ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకు షెడ్యూల్ జారీ చేయాలి

### విద్యాశాఖ మంత్రికి ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి వినతి

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు. బదలీలకు తక్షణమే షెడ్యూల్‌ను జారీ చేయాలని ఎమ్మెల్సీ కూరరఘో త్తమ్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావుతోపాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డితో కలిసి ఎమ్మెల్సీ మంగళవారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిశారు. ఉపాధ్యా యులు గత 5 సంవత్సరాలుగా పదోన్నతుల మరియు సాధారణ బదలీలు లేక ఎంతో మనో వేదనకు గురవుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమేప్రమోషన్లు, బదలీల కోసం షెడ్యూల్‌ను విడుదల చేయాలని కోరా రు.ఇందుకు విద్యా మంత్రి సానుకూలంగా స్పందించారని పీఆర్‌టీయూ టీఎస్ నేతలు తెలిపారు. త్వరలోనే సీఎం కేసీఆర్‌తో మాట్లాడి ప్రమోషన్లు, బదలీలకు షెడ్యూల్ విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్టు శ్రీపాల్‌రెడ్డి, కమలాకర్ రావు తెలిపారు.

'యశోద'లో సమంత భావోద్వేగభరిత పాత్ర చేశారు. తనకు ఎదురైనపరిస్థితుల నుంచి బయట పడటం కోసం పోరాటం చేసే మహిళగా కన్పించనున్నారు. రియల్‌లైఫ్‌లో కూడ సమంత ఫైటర్... మయోసైటిస్‌తో పోరాటంచేస్తూ చికిత్స (సెలైన్) తీసుకుంటూ యశోద డబ్బింగ్ పూర్తిచేశారు.. హరి, హరీష్ దర్శకత్వంలో శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు.. ఈచిత్రం ఈనెల 11న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల అవుతుంది.. ఈ సందర్భంగా సినిమాతో పాటు తన ఆరోగ్య పరిస్థితి గురించి సమంత మాట్లాడారు.

# నేను మొండి.. ప్రాణం పెట్టి చేశా..





**ఇపుడు మీ ఆరోగ్యం ఎలా ఉంది?**

థాంక్యూ.. ఈ మాట అడిగినందుకు. ఇపుడు నేను రికవరీ అవుతున్నాను.. త్వరలో పరిస్థితులు మెరుగు అవుతాయని ఆశిస్తున్నాను. ఈ క్షణం, నేను ఈ రోజు గురించి మాత్రమే ఆలోచిస్తున్నాను.. ఈ రోజు యశోద విడుదల గురించి ఎగ్జయిట్ అవుతున్నాను.

**మీ ఆరోగ్యం గురించి చాలా వార్తలు వస్తున్నాయి.. ఇపుడు మీరు ఎలా ఉన్నారు?**

అవును. నేను చాలా ఆర్టికల్స్ చూశాను.. ప్రస్తుతానికి నేను చావలేదు (నవ్వుతూ). ఆ హెడ్డింగ్ అప్రస్తుతం.. నేను ఇంకా ఇక్కడే ఉన్నాను. ఫైట్ చేస్తున్నాను.. నేను ఉన్న పరిస్థితిలో అది అంత ప్రాణాంతకం ఏమీ కాదు.

**ప్రస్తుత పరిస్థితుల్లో ఎదుర్కొనే ధైర్యం మీకు ఎక్కడ నుంచి వస్తోంది?**

సోషల్ మీడియాలో పోస్ట్‌చేసినట్టు. కొన్ని మంచి రోజులు ఉంటాయి.. కొన్ని చెడ్డ రోజులు ఉంటాయి.. ఒక్కోరోజు ఇంకొక్క అడుగు కూడ ముందు వేయలేనేమో అన్పిస్తుంది.. కొన్ని రోజులు వెనక్కి తిరిగి వస్తుంటే ఇంత దూరం వచ్చానా? అన్పిస్తుంది.. చాలా మంది ఎన్నో సవాళ్లతో యుద్ధం చేస్తున్నారు.. అంతిమంగా మనమే విజయం సాధిస్తాం

**కమింగ్ టు యశోద.. టీజర్, ట్రైలర్‌కు సూపర్ రెస్పాన్స్ లభిస్తోంది. ఆడియెన్స్ రియాక్షన్ చూస్తుంటే మీకు ఏమనిపిస్తోంది?**

చాలా సంతోషంగా ఉంది. ఎగ్జయిట్ అయ్యాను. అదే సమయంలో కొంచెం నెర్వస్ కూడ ఉంది.. టీజర్, ట్రైలర్‌లో మేంచూపించింది నిజమే.. సినిమాలో ఏం ఉందో అదే చూపించాం.. ప్రేక్షకులు బాగా రిసీవ్ చేసుకున్నారు. వాళ్లకు టీజర్, ట్రైలర్ నచ్చాయి..సినిమా కూడ నచ్చుతుందని ఆశిస్తున్నాను.

**యశోద అంటే ముందుగా గుర్తుకొచ్చేది ఏంటి? కథ చెప్పినపుడు వెంటనే ఓకే చేశారా? లేదంటే ఆలోచించారా?**

సాధారణంగా నేను ఏదైనా స్క్రిపుట ఓకేచేయటానికి ఒక రోజు సమయం తీసుకుంటాం.. కానీ యశోదను వెంటనే ఓకే చేశా.. నేను విన్న వెంటనే ఓకే చేసేసిన కథలో యశోద ఒకటి. యశోద క్యారెక్టర్ నాకు బాగా నచ్చింది.. పవర్‌ఫుల్ స్టోరీ ఇది.. అందుకని, ఎక్కువగా ఆలోచించటానికి ఏమీ లేదు.. కథ విన్నపుడు గూప్‌బంప్స్ వచ్చాయి.. థ్రిల్ అయ్యాను. ప్రేక్షకులు కూడ అదేవిధంగా థ్రిల్ అవుతారని , వాళ్లకూ గూప్ బంప్స్ వస్తాయని ఆశిస్తున్నాను. సినిమాలో అంత పవర్ ఉంది.. దర్శకులు హరి, హరీష్ కొత్త కాన్సెప్ట్ ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు.

**పురాణాల్లో యశోద గురించి విన్నాం. మోడ్రన్ యశోద ఎలా ఉంటుంది?**

ఇద్దరూ మహిళలే. ఇద్దరూ అమ్మలే.. చాలా మందిని రక్షించారు. ప్రేక్షకులకు శ్రీకృష్ణుడిని పెంచిన యశోద గురించి తెలుసు.. పురాణాలపై అందరికీ అవగాహన ఉంది.. మా సినిమాచూసిన తర్వాత యశోద క్యారెక్టర్ గురించి అర్థం అవుతుంది.. నేను చెప్పే విషయాన్ని అందరూ అంగీకరిస్తారనే నమ్మకం ఉంది..

**ఇపుడు సరోగసీ అనేది కామన్ అయ్యింది.. సరోగసీ మీద మీ అభిప్రాయం?**

సరోగసీ మీద నాకు బలమైన అభిప్రాయం లేదు. తల్లిదండ్రులు కావాలని అనుకునే వాళ్లకు అదొక పరిష్కారం మాత్రమే. వాళ్ల ఆశలకు ఆయువు పోస్తుంది.

**సినిమాలో సరోగసీ మాత్రమే కాదని, ఇంకా పాలిటిక్స్, వరల్డ్ రిచ్‌విమెన్ ఇష్యూస్ ఉన్నాయని తెలుస్తోంది. కథ గురించి ఇంకొంచెం చెబుతారా?,**

కథ గురించి నేను ఇంకేమైనా చెప్పానంటే.. సినిమా చూసేటపుడు థ్రిల్ మిస్ అవుతారు.. యశోద ఒక మంచి థ్రిల్లర్. థియేటర్‌లోచూసేటపుడు తర్వాత ఏం జరుగుతుందోనని కుర్చీ అంచుకు వచ్చేస్తారు. దర్శకులు కథ,స్క్రీన్‌ప్లే రాసిన విధానం ..స్క్రీన్ మీకు తీసుకువచ్చిన తీరు, ఫైట్స్, సెట్స్, ఆర్ట్ వర్క్ మ్యూజిక్ ప్రతితదీ సూపర్..తప్పకుండా థియేటర్లలో చూడాల్సిన చిత్రమిది. వెండితెరపై ఎంజాయ్ చేయాలి

**యాక్షన్‌సీన్స్ కోసం ఎలాంటి ట్రైనింగ్ తీసుకున్నారు? యాక్షన్ చేయటం ఎలా అన్పించింది?**

యూనిక్ బేస్‌తో ఫ్యామిలీ మ్యాన్ 2 కి పనిచేశా.. ఆ క్యారెక్టర్ కోసం కిక్ బాక్సింగ్, బాక్సింగ్‌లోట్రైనింగ్ తీసుకున్నాను. యశోదలో నేను సింపుల్ ప్రెగ్నెంట్ లేడీగా చేశా.. ఆ పాత్రకు తగ్గట్టు యాక్షన్ డిజైన్ చేశారు. యూనిక్ బేస్, వెంకట్ మాస్టర్, ఇద్దరూ ఫైట్స్ అన్నీ రా అండ్ రియల్‌గా ఉండేలా చూసుకున్నారు. అదే సమయంలో పాత్రకు తగ్గట్టు ఉండేలా చూశారు. చాలా ప్రిపేర్ అయ్యాను.

**పాన్‌ఇండియా రిలీజ్ ఆలోచనతో కథ మీ దగ్గరకు వచ్చిందా? లేదంటే..**

కథ చూస్తే. కథలోసినిమాలో గొప్ప ఎమోషన్ ఉంది. ప్రేక్షకులను ఎంగేజ్ చేసే విధంగా సినిమా ఉంటుందని అర్థమైంది.. బిగినింగ్ నుంచి కథలో పొటెన్షియల్ ఉందని మాకు అర్థమైంది.. షూటింగ్ చేసేటపుడు మా కాన్ఫిడెన్స మరింత పెరిగింది.. ఎమోషనల్ పాయింట్ కావటంతో అన్ని భాషల ప్రేక్షకులు కనెక్ట్ అవుతారని, అందరినీ నచ్చుతుందని అనుకున్నాం. ఇపుడు ఐదు భాషల్లోవిడుదల చేస్తున్నాం.. ప్రేక్షకులు, మీడియా పాన్‌ఇండియా అంటున్నారు.. పాన్ ఇండియా హిట్ అవుతుందని ఆశిస్తున్నా.

**సెలైన్ బాటిల్ పెట్టుకునే డబ్బిగ్ చెప్పారు. వేరొకరితో డబింగ్ చెప్పించే అవకాశం ఉన్నప్పటికీ మీరే డబింగ్ చెప్పటానికి కారణం?**

యశోదకు డబి ంగ్ చెప్పాలని ముందు నుంచి డిసైడ్ అయ్యాను.. ఒక్కసారి నేను కమిట్ అయ్యానంటే చేయాల్సిందే.. ఓక్యారెక్టర్ చేసేటపుడు ఆర్టిస్టు ప్రాణం పెట్టారంటే వాళ్లే డబి ంగ్ చెప్పాలని కోరుకుంటాం. తమవాయిస్ విన్పించాలనిఅనుకుంటారు. నేను ఇంతే. నాలో ఆ పట్టుదల ఉంది. నాకు మొండితనం ఎక్కువ సవాళ్లు ఎదరైనప్పటికీ డబి ంగ్ చెప్పగలిగినందుకు సంతోషంగా ఉంది..

**యశోదలో మీ క్యారెక్టర్ కాకుండా మీకు బాగా నచ్చిన రోల్?**

వరలక్ష్మీశరత్‌కుమార్ క్యారెక్టర్ .సినిమా చూస్తే నేను ఈ మాట ఎందుకు చెబుతున్నానో అర్థం అవుతుంది. ఇంతకుమించి ఏమైనా చెబితే స్పాయిలర్ అవుతుంది.

**ప్రజంట్ మీ హెల్త్ గురించి ఎక్కువ డిస్కషన్ జరుగుతోంది.. అభిమానులకు ఏం చెబుతారు?**

వాళ్లు చూపిస్తున్న ప్రేమ, అభిమానం మద్దతుకు థాంక్స్ . నేను త్వరగా కోలుకోవాలని ప్రార్థనలుచేస్తున్నారు.. ప్రస్తుతం నేను కోలుకుంటున్నాను.. ఇదొక యుద్ధం.. ఆ యుద్ధంలో పోరాటం చేయటానికి మీరందరూ చూపిస్తున్న ప్రేమ, మద్దతే కారణం.



# 'వీరసింహారెడ్డి' అనంతపురం షెడ్యూల్

నటసింహ నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ వీరసింహారెడ్డి. గోపీచంద్ మలినేని ఈచిత్రాన్ని పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు. సినిమాకు సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. బుధవారం నుంచి అనంతపురం షెడ్యూల్ ప్రారంభం కానుంది.. అనంతపురంలోని పెన్నా, అహోబిలం, లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, ఉరవకొండ, పెనుగొండ పోర్ట తదితర రపదేశాల్లో చిత్రానికి సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై భారీఎత్తున రూపొందుతున్న ఈచిత్రంలో శ్రుతిహాసన్ కథానాయికగానటిస్తోంది.. దునియా విజయ్, వరలక్ష్మీశరత్‌కుమార్ ఇతర కీలకపాత్రలు పోషిస్తున్నారు.. బాలకృష్ణ, గోపీచంద్ మలినేని చిత్రాలకు బ్లాక్ బస్టర్ అల్బమ్‌లను అందించిన సంగీతం సంచలనం ఎస్ థమన్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.. రిషి పంజాబి సినిమాటో గ్రాఫర్ పనిచేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు.. స్టార్ రైటర్ సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందించగా, నవీన్ నూలి ఎడిటర్‌గా, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. చందు రావిపాటి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి ఫైట్ మాస్టర్స్‌గా రామ్‌లక్ష్మణ్ పనిచేస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్, టైటిల్ టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.. ఎపుడెపుడా అని ప్రేక్షకులు భారీఅంచనాలతో ఎదురుచూస్తున్న వీరసింహారెడ్డి 2023 సంక్రాంతి ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది..

# కార్తి 25వ చిత్రం జపాన్ ప్రారంభం

విలక్షణమైన నటనతోవైవిధ్యమైన కథలు ఎంపిక చేసుకుంటూ వినోదాత్మక చిత్రాలు అందించటంలో హీరో కార్తి తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుని ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు.. 2022 వరుస విజయాలతో కార్తీకి బ్లాక్ బస్టర్ ఇయర్‌గా నిలిచింది.. వరుసగా మూడు సూపర్ హిట్‌లను అందుకున్నారు.. 5 సూపర్ హిట్‌ల తర్వాత హీరో కార్తి 6వ పర్యాయం ప్రతిష్టాత్మక చిత్రం జపాన్ కోసం డ్రీమ్‌వారియర్ పిక్చర్స్ మరోసారి జతకలిశారు.. వినోదంతో పాటు సామాజిక



విలువతో చిత్రాలు అందించే రాజు మురుగన్ జపాన్ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు డ్రీమ్ వారియర్స్ పిక్చర్స్, రాజు మురుగన్ కాంబినేషన్‌లో వచ్చిన జోకర్ జాతీయ అవార్డును గెలుచుకుంది.. ఇపుడు మళ్లీ అదేకాంబినేషన్ కార్తి జపాన్ కోసం రాబోతోంది... కార్తికి ఇది 25వసినిమా కావటం మరింత విశేషం. ఈచిత్రంలో తొలిసారిగా కార్తి సరసన అను ఇమ్మాన్యుయేల్ జోడీ కడుతోంది.. అల్లు అర్జున్ పుష్పలో మంగళం శీను పాత్రలో ఆకట్టుకున్న సునీల్ జపాన్‌లో కీలక పాత్ర పోషిస్తున్నారు.. ఈచిత్రంతో సునీల్ తమిళ్‌లో అరంగేట్రం చేస్తుండటం మరో విశేషం.తమిళచిత్ర పరిశ్రమలో సినిమా టోగ్రాఫర్‌గా 25 ఏళ్ల అనుబంధంతో పాటు కోలి సోడా, కడుగువంటి చిత్రాలతో దర్శకుడిగా తన సత్తాను నిరూపించుకున్న విజయ్ మిల్టన్ జపాన్ చిత్రంతో తొలిసారిగా నటిస్తున్నారు.. బెస్ట్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌గా 2020 నేషనల అవార్డు గెలుచుకున్న జీవి ప్రకాష్ కుమార్‌ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం పూజా కార్యక్రమాలు మంగళవారం ఉదయం గ్రాండ్‌గా జరిగాయి.. త్వరలోనే తొలి షెడ్యూల్ షూటింగ్ ప్రారంభంకానుంది. రాజు మరుగన్, కార్తీ, డ్రీమ్ వారియర్ పిక్చర్స్ క్రేజీ కాంబినేషన్‌లోవస్తున్న జపాన్ ప్రేక్షకుల్లో భారీ బజ్ క్రియేట్ చేస్తోంది.. జపాన్ అభిమానులు అంచనాలను మించేలా ఉంటుందని చిత్రయూనిట్ నమ్మకంగా చెబుతోంది..జపాన్ ఫస్ట్ లుక్ త్వరలో విడుదల కానుంది

# 'ఏది నిజం నా ప్రేయసి'



యువ దర్శకుడు వివేక్ కైపా పట్టాభిరామ్ దర్శకత్వం వహించిన చ్రిరం ఏది నిజం నా ప్రేయసి... ద్విభాషా చిత్రం తమిళ, తెలుగు భాషల్లో ప్రయోగాత్మక కాన్సెప్ట్‌తోఒక అల్బమ్ పాట ఇపుడు ప్రజాదరణ పొందుతోంది. అంతేకాకుండా తెలుగు, తమిళ ఇండస్ట్రీల్లో చర్చనీయాంశమైంది.. యువ ప్రతిభను ప్రోత్సహించే వసంత్ రామసామి ఈపాటను నిర్మించారు.. సుభాష్ అన్నాద్ సంగీతం అందించారు. ఈ ప్రైవేట్‌ఆల్బమ్ పాటను గోవా, చెన్నైలోని అద్భుతమైన లొకేషన్స్‌లోచిత్రీకరించారు. తెలుగు ఆల్బమ్స్‌లో ఎన్నడూ చూడని విజువల్స్‌తోపాటు ఆకట్టుకునే గ్రాఫిక్స్‌తో కూడ విభిన్నమైన కాన్సెప్ట్ కలిగిన సాంగ్ఇది.. దర్శకుడు వివేక్ కెపి గతంలో తెలుగు, తమిళ సినిమాలు, టివి కమర్షియల్స్‌లో అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేశారు. హీరో విశ్వంత్ దుద్దుంపూడి ఈపాటలో ప్రధాన పాత్ర పోషించారు.

# రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా 'లవ్ టుడే'

ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన చిత్రం లవ్‌టుడే.. ఇవనా హీరోయిన్‌గా నటించింది. తమిళంలో విడుదలైన ఈచిత్రం ఫన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తి ఘన విజయం అందుకుంది. ఇపుడీ చిత్రం తెలుగు ప్రేక్షకులకు అందించటానికి సక్సెస్‌ఫుల్ నిర్మాత దిల్‌రాజు సిద్ధమయ్యారు.. రోమ్ కామ్ మూవీగా రూపొందిన లవ్ టుడే సినిమాను దిల్‌రాజు తెలుగులో విడుదల చేయనుండటం తో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. నవంబర్ మూడో వారం తెలుగు రాష్ట్రాల్లో ఈచిత్రం భారీ విడుదల చేయటానికి సన్నా హాలు చేస్తున్నారు.. 2019లో రిలీజై బ్లాక్ బస్టర్ అయిన కోమాలి సినిమాను ప్రదీప్ రంగనాధ్ తెరకెక్కించారు. లవ్ టుడే ఆయనకు రెండో సినిమా.. ఈ సినిమాకు దర్శకత్వం వహించ టంతో పాటు హీరోగా ఆయన నటించారు..తమిళంలో గత శుక్రవారం విడుదలైన లవ్ టుడే చిత్రం హిట్ టాక్‌తో దూసుకెళ్తోంది.. సత్య రాజ్, రాధికా శరత్‌కుమార్ పోషించిన ప్రధాన పాత్రలు సినిమా కు ప్రధాన బలంగా మారాయి.. సినిమా బడ్జెట కంటే పదిరెట్లు లాభాన్ని సాధిస్తుందని కోలీవుడ్ సినీవర్గాలు అంటున్నాయి.. ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై లవ్ టుడే చిత్రాన్ని కలప్పతి అఘోరం, కల్పతి ఎస్.గణేష్ నిర్మించారు.. యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు.



# సరైన శరీరాకృతిలో కన్పించటానికి షారుఖ్‌ఖాన్ కృషి: సిద్ధార్థ్ ఆనంద్



షారూఖ్‌ఖాన్, దీపిక పడుకొనె,జాన్ అబ్రహం నటించిన సినిమా పఠాన్.. ఈ చిత్రం టీజర్‌కు విశేష స్పందన వచ్చింది. దాదాపు నాలుగేళ్ల తర్వాత షారూఖ్‌ఖాన్ నటిస్తున్నచిత్రమిది.. ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. యష్‌రాజ్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న ఈచిత్రం పఠాన్‌లో షారూఖ్ అవయవసౌష్టవం చూసి ప్రేక్షకులు, అభిమానులు అబ్బురపడి పోతున్నారు. సిద్ధార్ద్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమా కోసం కంపోజ్ చేసిన అత్యంత భారీ యాక్షన్ సీక్వెన్స్‌లో నటించటానికి బాలీవుడ్ మెగాస్టార్‌షారూఖ్ అంకితభావంతోపనిచేశారని,ఇలాంటి శరీర సౌష్టవం పొందాలంటే , హద్దులు దాటిన ప్యాషన్ ఉండాలని, అది షారూఖ్‌లో కన్పించిందని దర్శకుడు అన్నారు. పఠాన్‌లో షారూఖ్ చూపించిన ఫిజిక్ కోసం ఆయన అత్యంత కృషిచేశారన్నారు.ఆయన కష్టానికి ఫలితం దక్కిందన్నారు. టీజర్ చూసిన ప్రతి ఒక్కరూ ఆయన్ని ప్రశంసిస్తు న్నారని అన్నారు. ఈచిత్రంలో ఆయన అత్యంత ప్రమాదకర స్టంట్స్ చేశారన్నారు. ఆ యాక్షన్ సీక్వెన్స్‌కు థియేటర్లలో మరో రేంజ్ ఆప్లాజ్ దక్కితీరుతుందన్నారు..సినిమాల పట్ల ఆయనకు ఉండే అంకితభావవం , ప్రేమను అర్థంచేసుకోవాలంటే పఠాన్‌విడుదలయ్యేదాకా వెయిట్ చేయాల్సిందే అని అన్నారు.



# సంధ్య క్యారెక్టర్‌లో ఆకట్టుకుంటా:

ఉదయ్ శంకర్, జెన్నీహీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా నచ్చింది గాళ్ ఫ్రెండూ.. ఈచిత్రాన్నిశ్రీరామ్ ఆర్ట్స్ పతాకంపై అట్లూరి ఆర్.సౌజన్య సమర్పణలో అట్లూరి నారాయణరావు నిర్మిస్తున్నారు. దర్శకుడు గురు పవన్ తెరకెక్కిస్తున్నారు. లవ్, థ్రిల్లర్‌గా రూపొందు తున్న ఈసినిమా ఈనెల 11న విడుదలకు సిద్ధమైంది.. ఈసందర్భంగా సినిమా గురించి హీరోయిన్ జెన్నీఫర్ ఇమ్మాన్యుయేల్ మాట్లాడారు.. ఆ విశేషాలు..

నేన ముంబైనుంచి వచ్చాను.. ఇంగ్లీష్ లిటరేచర్‌లో మాస్టర్స్ చేశాను.. తర్వాత జర్నలిజం డిప్లొమో పూర్తయ్యాక యాక్టింగ్ కోర్సులో జాయిన్ అయ్యాను. వెస్ట్రన్ డ్యాన్సులతో పాటు భరతనాట్యం వంటి సంప్రదాయ నృత్యాలు నేర్చుకు న్నాను. అవకాశం కోసంఎదురుచూస్తున్న సమయం లో తెలుగు నుంచి ఆఫర్స్ వచ్చాయి.. నేను టాలీవుడ్లఓ చేసిన మొదటిచిత్రం బాయ్స్‌విల్ బీ బాయ్స్.. ఈసినిమా ఇంకా విడుదల కాలేదు. ఆచిత్రానికి సినిమాటోగ్రఫీ చేసిన సిద్ధం మనోహర్ ఈ నచ్చింది గాళ్ ఫ్రెండూ సినిమా కోసం రిఫర్ చేశారు. అలా ఈచిత్రంలో అవకాశం వచ్చింది.. అపుడు కోవిడ్ టైమ్ కాబట్టి ఫోన్‌లోనే ఆడిషన్ ఇచ్చాను.. దర్శకుడు నా ఆడిషన్ చూసి హీరోయిన్ గా తీసుకున్నారు. ఈ సినిమాలో నేను సంధ్య అనే క్యారెక్టర్‌లో నటిస్తున్నాను.. శాండీ అని పిలుస్తుంటారు. ఈ పాత్రకు రెండు భిన్నమైన షేడ్స్ ఉంటాయి.. కొద్దిసేపు గ్రే షేడ్ క్యారెక్టర్‌గా అన్పిస్తుం టుంది.. నా క్యారెక్టర్ వరకు ఒక మంచి ట్విస్ట్ కూడ ఉంటుంది.. ఈ కథ విన్నపుడు తర్వాత సన్నివేశం ఎలా ఉండబోతుంది అనే ఆసక్తి కలిగిఆంది.. కథతోపాటు నా క్యారెక్టర్ చాలా బాగుండటంతో సినిమాను సంతోషంగా ఒప్పుకున్నాను. ఈ సినిమాలో కొన్ని సన్నివేశాల్లో బికినీ ధరించాను.. బికినీ వేసుకున్నా.. దర్శకుడు నన్ను అందంగా చూపించారు గానీ అసభ్యత అన్పించదు.. ఈ సీన్ కోసం రెండు రోజులు చాలా తక్కువగా ఫుడ్ తీసుకున్నాను..

ఈసినిమాలోని ప్రధాన ఇతివృత్తాంతానికి అన్ని ప్రధాన పాత్రలకు సంబంధం ఉంటుంది. ఒకవైపు ప్రేమకథ సాగుతూనే థ్రిల్లర్‌ఎలిమెంట్స్ అండర్‌కరెంట్‌గా ఉంటాయి.. ఇందులో ఇన్వెస్ట్‌మెంట్ యాప్ అంశం ఆసక్తికరంగా ఉంటుంది. దీని గురించి ఏమాత్రం ఎక్కువ చెప్పినా. కథ రివీల్‌అవుతుంది. హీరో ఉదయ్‌శంకర్ తో కలిసి నటించటం ప్లెజర్‌గా ఫీలవుతున్నాను.. తెలుగు పరిశ్రమకు నేను కొత్త కాబట్టి ఆయన సపోర్ట్‌చేశారు.. గురుపవన్ కథ విషయంలో పూర్తి స్పష్టత ఉన్న దర్శకులు.. సినిమాను ఎలా తెరకెక్కించాలో అవగాహనతో చేశారు. మంచి పాటలు కుదిరాయి.. వాటిని అందంగా పిక్చరైజ్ చేశారు. . పరీక్షల సమయంలోఒక విద్యార్థిని ప్రిపేర్ అయినట్టు తెలుగు నేర్చుకున్నాను.. ఈచిత్రంతో ఒక కొత్త తరహా ప్రయత్నంచేశాం. మీరు ఆదరిస్తారని ఆశిస్తున్నాను. తమన్నా,కృతిశెట్టి ఫీచర్స్ నాలో ఉంటాయని చెప్పటం ఆనందంగా ఉంది.. టాలీ వుడ్‌లో నాకు నచ్చిన హీరో ఎన్టీఆర్.. నాయిక సమంత.అన్ని రకాల పాత్రలు చేసి పేరు తెచ్చు కోవాలని ఉంది.

# స్వీడిష్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో.. 'దహిణి'

తన్నిష్ఠ చటర్జీ, జెడీచక్రవర్తి ప్రధాన పాత్రలోజాతీయ పురస్కార గ్రహీత ప్రముఖ దర్శకుడు రాజేష్‌టచ్‌రివర్ తెరకెక్కించిన సినిమా దహిణి.. ఆషిక్ హుస్సేన్, బద్రుల్ ఇస్లాం, అంగన రాయ్ , రిజు బజాజ్, జగన్నాథ్ సేథ్, శ్రుతి జయన్ దిలీస్ దాస్, దత్తాత్రేయ ఇందులో ప్రధాన తారాగణంగా నటించారు. ఓరియన్ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రై.లి , సన్‌టచ్‌ప్రొడక్షన్స్ బ్యానర్లపై ఈసినిమాను పద్మశ్రీ గ్రహీత సునీత కృష్ణన్, ప్రదీప్ నారాయణన్ సంయుక్తంగా నిర్మించారు. స్వీడిష్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌కు దహిణి ఎంపికైంది.. ఈసినిమాకు ఇంటర్నే షనల్‌ఫిలిం ఫెస్టివల్‌లో గౌరవం దక్కటం ఇది రెండోసారి.. ఈచిత్రానికి పసిఫిక్ బీచ్ ఇంటర్నేషనల్ ఫెస్టివల్‌లో బెస్ట్‌ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ అవార్డు లభించింది.. వాస్తవ సంఘట నల ఆధారంగా రాజేష్ టచ్‌రివర్ సినిమాలు తీస్తారనే సంగతి తెలిసిందే. దర్శ కుడు ప్రయాణం ప్రారంభం నుంచి ఆయనది ఒకే పంథా..గతంలో ఎన్నో సమస్యలను సినిమాల ద్వారా వెలుగులోకి తెచ్చారా యన..ఇపుడు విచ్ హంటింగ్ పేరుతో పలు రాష్ట్రాల్లో జరుగుతున్న దారుణాలను వెలుగు లోకి తీసుకురావాలనే ప్రయత్నంతో వివాదాస్పద అంశాలన స్పృశిస్తూ దహిణిని తెరకెక్కించారు..



# ఆరోగ్యంపై దృష్టి ..



పండగలు, విందు వినోదల్లో నచ్చిన పిండి వంటల్నీ ఆస్వాదించేస్తాం. తరువాత ఎంత బరువు పెరిగారో చూసుకున్నా? తిరిగి ఆరోగ్యంపై దృష్టి పెట్టెదామా మరి..

- స్వీట్లు, పిండివంటలు, ఆహారం.. ప్రతిదీ కెలోరీలతో నిండిపోయిందే! శరీరంలోకి చేరిన వాటిని తగ్గించాలంటే తేలికపాటి ఆహారానికి ప్రాధాన్యమివ్వాలి. కూరగాయల కిచిడి, ఉప్మాలను ఎక్కువగా తీసుకోండి. పాలకూర, క్యాబేజీలను తరచూ తీసుకుంటే మంచిది. కొద్ది రోజులు బయటి ఆహారం, నూనె పదార్థాలకు దూరంగా ఉంటే మంచిది.
- చక్కెరలకు పూర్తిగా దూరంగా ఉండాలి. తీపి తినాలనుకుంటే సహజ ప్రత్యామ్నాయాలు.. బెల్లం తేనె, ఖర్జూరాలను ఎంచుకోండి. నోటికీ రుచి, కెలోరీలు తక్కువ. ఆరోగ్యం కూడా.
- రోజుకు 2-3 లీటర్లు మంచినీటిని తాగండి. శరీరంలో మలినాలు బయటకు పోతాయి. నీటిలో కీర, పుదీనాగానీ నిమ్మ, తేనె, ఖర్జూర కలిపి లేదా జీలకర్ర వేసి ఉంచైనా తాగొచ్చు. శరీరం డీటాక్స్ అవ్వడమే కాదు. కావాల్సి యాంటీ ఆక్సిడెంట్లూ అందుతాయి. గ్రీన్ టీ, అల్లం వేసి మరిగించిన నీళ్లు తీసుకున్నా మంచిదే. ఇవి పొట్టలో ఇన్ఫెక్షన్లను తగ్గించడంతోపాటు రోగ నిరోధకతనీ పెంచుతాయి.
- తాజా పండ్లకీ రోజువారీ ఆహారంలో చోటివ్వాలి. మిటమిన్లు మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉండే వీటిలో ఫైబర్ కూడా ఎక్కువే తేలిగ్గా అరగడమే కాకుండా శరీరాన్ని లోపల్నుంచి శుభ్రం చేయడంలోనూ సాయపడతాయి.
- రోజూ వ్యాయామం తప్పని సరి చేసుకోండి. పావుగంట నడక, యోగా, తేలికపాటి ఎక్సర్‌సైజ్‌లూ కెలోరీలను తగ్గించి శరీరాన్ని తేలికగా మారుస్తాయి. అయితే దాన్ని కొనసాగించడం ప్రధానం.

# వినూత్న పద్ధతుల్లో బోధన..



సాధారణంగా టీచర్-స్టూడెంట్ మధ్య అనుబంధం ఎలా ఉంటుంది? టీచర్ పాఠాలు బోధించడం, విద్యార్థులు నేర్చుకోవడం వరకే పరిమితమవుతుంది. ఇలా వీళ్ల మధ్య ఓ క్రమశిక్షణతో కూడిన కఠిన వాతావరణం ఏర్పడుతుంది. కానీ ఢిల్లీకి చెందిన మనూ గులాటీ అనే ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మాత్రం మరో అడుగు ముందుకేసి.. పిల్లలకు ఓ స్నేహితురాలిగా విద్యా బోధన చేస్తోంది. వినూత్న పద్ధతుల్లో పాఠాలు బోధిస్తూ పిల్లలకు సబ్జెక్టుపై, పాఠశాలపై మక్కువ పెంచుతోంది. విద్యార్థులకు స్కూల్లో సానుకూల వాతావరణం కల్పించినప్పుడే వాళ్లు చదువుపై శ్రద్ధ చూపగలుగుతారంటోన్న మను.. తన వినూత్న విద్యా బోధనలతో పలు అవార్డులు, రివార్డులు సైతం అందుకుంది. అంతేకాదు.. తన టీచింగ్ వీడియోలతోనూ సోషల్ మీడియాలో పాపులర్‌గా మారిన ఈ టీచరమ్మకు.. అసలు క్రియేటివ్ టీచింగ్ ఆలోచన ఎలా వచ్చిందో తెలుసుకుందాం..

మనూ గులాటీ తల్లిదండ్రులిద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే! దీంతో ఇంట్లో ఒక క్రమశిక్షణతో కూడిన వాతావరణం ఉండేది. అలాగని చదువు విషయంలో తమను తమ పేరెంట్స్ ఎప్పుడూ ఒత్తిడి చేయలేదని, వాళ్ల నిర్ణయాలు తమపై రుద్దలేదని చెబుతున్నారామె. కెరీర్‌ను ఎంచుకునే విషయంలో తమకు పూర్తి స్వేచ్ఛనిచ్చారని అంటున్నారు మను. వాళ్ల సమస్యలు నుంచి ఇంటికొచ్చాక బోలెడన్ని విషయాలు చెప్పేవారు. తమ స్కూల్ విశేషాలతో పాటు అక్కడి స్కూల్ పిల్లల సమస్యలూ వివరించేవారు. అలాగే ఆసక్తి లేని సబ్జెక్టుల్ని పిల్లలు నేర్చుకోవడానికి ఎంతగా కష్టపడేవారో కూడా చెప్పేవారు. ఇవన్నీ వినే క్రమంలోనే నా వనసులో ఒక ఆలోచన తట్టింది. నేనూ టీచర్‌నై పిల్లలకు అనువైన స్కూల్ వాతావరణం కల్పించాలని! వాళ్లకు సబ్జెక్టుపై మక్కువ పెంచాలని! ఎదిగే క్రమంలో ఈ కలనే కొనసాగిస్తూ ముందుకెళ్లా.. ఇంగ్లిష్ ఆనర్స్‌లో డిగ్రీ, పిజి పూర్తిచేసి.. ఆపై బిఇడి కూడా చదివాను. రెండేళ్ల పాటు ప్రైవేటు పాఠశాలలో పనిచేశా. ఇక 2006లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం వచ్చింది. అయితే తొలిసారి నేను అడుగుపెట్టిన స్కూల్లో సదుపాయాలు, వాతావరణం నేను ఊహించిన దానికేంటే భిన్నంగా ఉన్నాయి. దీంతో ఈ పరిస్థితిని మార్చాలని నిర్ణయించుకున్నా.' అంటూ చెప్పుకొచ్చారు మను.



**వినూత్న పద్ధతుల్లో బోధన..** 'ఢిల్లీ ప్రభుత్వ పాఠశాల'లో సుమారు ఐదేళ్ల పాటు ప్రాథమిక తరగతులకు ఇంగ్లీష్ బోధన చేసిన ఈ టీచరమ్మ. ఆపై అదే స్కూల్లో ఉన్నత తరగతులకు ప్రమోట్ అయ్యారు. సాధారణంగానే ఇంగ్లీష్ సబ్జెక్టు అంటే చాలామందిలో భయం, అనాసక్తి ఉంటాయి. వీటిని దూరం చేయడానికి వివిధ బోధనా పద్ధతుల్ని అనుసరించేవారు మను. ఈ క్రమంలో గేయాన్ని హాలీవుడ్ పాటలా మలిచేవారు. పాఠాల్ని ఆర్ట్స్-క్రాఫ్ట్స్‌గా, డ్యాన్స్-సంగీతం రూపంలో, సైన్స్-సాంకేతికతను జోడిస్తూ.. ఇలా విభిన్న పద్ధతుల్లో ఆమె చేసే బోధన పిల్లలను ఆకట్టుకునేది. వాళ్లూ టీచర్‌ని అనుకరిస్తూ ఉత్సాహంగా పాఠాలు నేర్చుకునేవారు. 'నేను చెప్పే పాఠాలు పిల్లలు ఆసక్తిగా విన్నా.. కొంత మంది ఇతర ఉపాధ్యాయులకు ఇవి ఇచ్చకపోయేవి. అయినా నేను వెనక్కి తగ్గలేదు. నా పాఠాల ద్వారా పిల్లల్లో ఆసక్తి పెరిగి వారు లబ్ధి పొందితే చాలనుకున్నా..' అంటున్నారు మను. ❑

# నమ్మకంతో మొదలుపెట్టండి..

కొందరు కోరుకొన్న లక్ష్యాలు చేరుకొంటూ కెరీర్‌లో చకచకా ముందుకు వెళ్లిపోతుంటారు! మరికొందరికి ప్రతిదీ వెనకడుగే అవుతుంది. అలాంటివాళ్లు ఈ విషయాలపై ఓసారి దృష్టిసారించండి..



- మీరే పనిచేసినా దానికి ఆటంకాలు వస్తున్నాయా?ఇందుకు ప్రధాన కారణం ' ఈ పనికాదేమో' అనే అనుమానంతో మొదలు పెట్టడమే. అందువల్ల మీరు పనిచేస్తున్నంత సేపూ ప్రతికూలంగానే ఆలోచిస్తుంటారు. అలాకాకుండా ' ఈ పని పూర్తయితీరుతుంది'. అనే ఆశావహ దృక్పథంతో పనిని ప్రారంభించండి. మీ సామర్థ్యానికి మించిన పనులు కూడా చేసేస్తారు.
- కెరీర్‌లో ఒడుదొడుకులు సహజం. కానీ దాన్నే పట్టుకొని కూర్చుంటే విజయదారులు మూసుకుపోయినట్టే అలాంటి పరిస్థితులు ఎదురయినప్పుడు 'ఇదీ తొలగిపోతుందిలే' అనుకోండి. అప్పుడే ఆ సమస్యని వదిలి వేరే విషయాల్లో విజయం సాధించడానికి ప్రయత్నిస్తారు. అందులో విజయం సాధిస్తే మీ పాత సమస్య అసలు సమస్యగానే అనిపించదు. ఆత్మవిశ్వాసంతో దాన్ని అధిగమించగలుగుతారు.
- నిర్ణయాలు తీసుకొనేటప్పుడు ఎవరో ఒకరు సలహా ఇవ్వకపోరా? అని ఎదురుచూడొద్దు. సమయం కేటాయించి, అధ్యయనం చేసి తెలుసుకోండి. అలాగని ఇతరుల సలహాలను తీసుకోవద్దని కాదు. ఆ సలహాలు మీ నిర్ణయంలో లోటుపాట్లను సరిదిద్దేవిగా ఉండాలే కానీ, వాళ్ల ఆలోచనల మూసలో మీరు ఒదిగిపోకూడదు.
- పాత స్నేహితుల నుంచీ సహోద్యోగుల వరకూ ప్రతీ ఒక్కరినీ సందర్భం చూసుకొని పలకరిస్తూనే ఉండాలి. ఈ నెట్‌వర్క్ ప్రక్రియ మిమ్మల్ని ఎప్పటికప్పుడు ఈతరం వ్యక్తిగా ఉంచుతుంది.
- రాత్రి పడుకోబోయే ముందు కనీసం ఈ రోజు సాధించిన మూడు విజయాలని ఓసారి మనసులో తలచుకోండి. అది మీలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. ❑

### చెలి చిట్కా

కూరమాడిపోతే దానిలో మూడు బ్రెడ్‌స్లైసులు వేసి ఐదునిమిషాలయ్యాక తీసి వేయాలి. మాడు వాసనను బ్రెడ్ పీల్చేస్తుంది.



# తమలపాకులతో తల ఒత్తుగా..



తమలపాకు జీర్ణాశయ పనితీరును మెరుగుపరచడమే కాదు. శిరోజాలనూ ఆరోగ్యంగా ఉంచుతుందంటున్నారు నిపుణులు. యాంటీమైక్రోబియల్, యాంటీ బాక్టీరియల్ గుణాలున్న ఈ ఆకుల లేపనాలు జుట్టును ఒత్తుగా పెరిగేలా చేస్తాయని చెబుతున్నారు.

పది తమలపాకులకు తగినంత నీటిని కలిపి మిక్సీలో వేసి పేస్టు చేయాలి. ఇందులో మూడు చెంచాల నెయ్యి, చెంచాన్నర తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు, శిరోజాలకంతటికీ లేపనంలా పట్టించి మృదువుగా నాలుగైదు నిమిషాలు మర్దనా చేసి అరగంట ఆరనివ్వాలి. గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఈ లేపనం మాడును ఆరోగ్యంగా ఉంచుతుంది. శిరోజాల చివర్లు చిట్లడం తగ్గడంతోపాటు రాలే సమస్యను దూరం చేస్తుంది. మృదుత్వాన్ని అందించి జుట్టును ఒత్తుగా చేస్తుంది.

**ఆముదంతో..** అయిదరు తమల పాకులను తీసుకొని తగినంత నీటిని చేర్చి పేస్టు చేయాలి. ఇందులో రెండు చెంచా కొబ్బరినూనె, చెంచా ఆముదంవేసి బాగా కలిపి తలకు పట్టించాలి. గంట ఆరనిచ్చి రసాయనాల్లేని షాంపుతో తలస్నానం చేసి చివర్లో కండిషనర్ వేసుకోవాలి. అయిదారు తమలపాకుల పేస్టుకు రెండు చెంచాల నువ్వుల నూనె లేదా కొబ్బరినూనె కలిపి తలకు పట్టించి గంటసేపు ఆరనిచ్చి స్నానం చేస్తే, జుట్టు మృదువుగా మారుతుంది. శిరోజాలు రాలే సమస్య తగ్గుతుంది.

**పూలతో..** అర గుప్పెడు చొప్పున మందార పూలు, కరివేపాకు, తులసి ఆకులు, అయిదారు తమలపాకులను మిక్సీలో వేసి తగినంత నీటిని కలుపుతూ.. మెత్తగా చేయాలి. ఇందులో రెండు చెంచాల కొబ్బరినూనె కలిపి తలకు రాసి గంట తర్వాత స్నానం చేయాలి. వారానికి కనీసం రెండుసార్లు ఈ లేపనాలు వేసి తలస్నానం చేస్తే మృదువైన ఒత్తైన జుట్టు సొంతమవుతుంది. ❑

# పిల్లల్ని చురుగ్గా ఉంచే.. పనీర్ !

పనీర్‌తో చేసిన కూరలంటే లొట్టలేసుకుని తింటారు కొందరు. పనీర్‌తో చేసిన వంటకాలు రుచికరమే కాదు.. ఆరోగ్యదాయకం కూడా !


- క్యాల్షియం, డి విటమిన్ సమృద్ధిగా ఉండటం వల్ల ఎముకలు బలహీనంగా ఉండే పిల్లలు, మహిళలకు ఇది మంచి ఆహారం. పనీర్‌ని రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే గుల్లబారిన ఎముకలు గట్టిపడతాయి. రొమ్ముక్యాన్సర్‌ని అదుపులో ఉంచుతుందని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి.
- పనీర్‌తో మనలో వ్యాధినిరోధకశక్తిని పెరుగుతుంది. వర్షాకాలంలో వచ్చే ఇన్‌ఫెక్షన్ల నుంచి శరీరానికి రక్షణ దొరుకుతుంది.
- పిల్లలు చురుగ్గా లేకపోయినా, జ్ఞాపకశక్తి లేకపోయినా.. వాళ్లకి పనీర్ వంటకాలని తినింపించండి. దీనిలోని ఒమెగా- పిల్లల్లో చురుకుదనం పెంచుతుంది.
- విటమిన్ ఇ, సెలీనియం, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.
- సలాడ్లు, కూరలు, చిరుతిళ్లలో పనీర్‌ని భాగం చేస్తే బరువు తగ్గడం తేలిక అవుతుంది. ❑



# మెదడుకు స్వీట్ స్పాట్ ..

వయసు పెరుగుతున్న కొద్దీ మెదడు ఆరోగ్యంపై నిద్రపోయే సమయం ప్రభావాన్ని చూపిస్తుందని ఓ అధ్యయనం తేల్చింది. నాలుగు పదులు నిండేసరికి సరిగ్గా ఏడు గంటల నిద్ర మెదడును నిత్యం ఆరోగ్యంగా ఉంచుతుందని పేర్కొంది. కేంబ్రిడ్జి, ఫుడాన్ విశ్వ విద్యాలయాలు చేసిన పరిశోధనలో ఇంకా ఏం తేలిందంటే..

ఏడు గంటలకన్నా తక్కువగా, ఎనిమిది గంటలకన్నా ఎక్కువగా నిద్రను పరిగణనలోకి తీసుకుంటే ఈ రెంటి మధ్యలో ఆరోగ్యకరమైన స్వీట్ స్పాట్ 7 గంటల నిద్రగా పరిశోధకులు గుర్తించారు. లండన్ బయోబ్యాంకు నుంచి 38-73 ఏళ్ల మధ్య ఉన్న 5 లక్షల మంది డాటాను తీసుకొన్నారు. ఇందులో నిద్ర పోయే సమయం నుంచి మానసికారోగ్యానికి సంబంధించిన అంశాల వరకూ వారు చెప్పిన సమాధానాలున్నాయి. వీరిలో 40 వేలమందివి మెదడు స్కాన్స్, జెనిటిక్ డాటాను కూడా సేకరించి పరిశీలించారు. అతి తక్కువ సపమయం నిద్రపోయే వారి మెదడులో కొన్నిరకాల మార్పులను గుర్తించారు. సరిగ్గా ఏడు గంటల నిద్ర ఉన్నవారి మానసికారోగ్యాన్ని పరిశీలించాక, నిద్ర సమయం, వేళలు తదితర అంశాలన్నీ మెదడు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నట్లు పరిశోధకులు భావించారు. 8 గంటలకన్నా ఎక్కువ నిద్ర. అలాగే నిద్రలేమి వంటివి డిమెన్షియా, అల్జీమర్ వంటి వ్యాధులకు కారణం అవుతున్నట్లు తెలిసింది. మెదడులోని ఎమిలాయిడ్ ప్రొటీన్ల ఉత్పత్తిలో నిద్ర ప్రముఖ పాత్ర వహిస్తుండటంతో అతి తక్కువ సమయం నిద్రపోయే వారిలో పలు అనారోగ్యాలు చోటు చేసుకుంటున్నట్లు



పేర్కొంటున్నారు. మానసిక రుగ్మతలకు గురి కావడంలో నిద్రలేమి పాత్రా ప్రధానంగా ఉందని పరిశోధకులు అనుమానిస్తున్నారు.

**నిర్ణీత సమయం.. ప్రయోజనాలెన్నో...**

ఎక్కువ, తక్కువ కాకుండా సరిగ్గా ఏడు గంటల నిద్రలో ప్రయోజనాలెన్నో ఉన్నాయి. మానసికారోగ్యంతోపాటు వీరి మెదడు చురుగ్గా పనిచేస్తోంది. రోజూ 7 గంటల నిద్రను పాటిస్తున్న వారిలో మెండైన జ్ఞాపకశక్తి, ఎలాంటి సమస్యనైనా తేలికగా పరిష్కరించగల నైపుణ్యాలు కనిపించాయి. ఆదమరిచి నిద్రపోయినప్పుడు మెదడులోని టాక్సిన్లు బయటకు పంపే ప్రక్రియ సక్రమంగా జరిగి, మెదడు ఆరోగ్యంగా ఉంటోంది. ఇందుకోసం రోజూ నిర్ణీత సమయంలో నిద్ర అలవరచుకోవాలంటున్నారు పరిశోధకులు. నిద్రకు ముందు ఫోన్‌కు దూరంగా ఉండాలని, డిన్నర్‌లో తేలికగా జీర్ణమయ్యే, పోషక విలువలున్న ఆహారాన్ని రాత్రి ఏడులోపే తీసుకోవాలని సూచిస్తున్నారు. రోజూ అరగంట వ్యాయామం తప్పనిసరిని, నిద్రపోయే ముందు పుస్తకపఠనం, మనసుకు నచ్చిన సంగీతం వినడం వంటివన్నీ స్వీట్ స్పాట్ ఏడు గంటల నిద్రను అందిస్తాయని చెబుతున్నారు. ❑

# కార్తీక పురాణం



పురాణాలన్నీ బ్రాహ్మణులు వారి స్వార్థ ప్రయోజనాల కొరకు రాసుకొన్నవే అను ఆరోపణ పూర్తి నిరాధారమైనదని తెలుస్తుంది. కార్తీక పురాణాన్ని పరిశీలిస్తే మనకు బ్రాహ్మణుడే ఆదర్శమని స్వామి వివేకానంత అంటారు. బ్రాహ్మణ స్త్రీ, పురుషుల్లో శీల నిర్మాణాన్ని చేసి వారిని సంఘానికి ఆదర్శ ప్రాయంగా నిలబెట్టాలన్నది కార్తీక పురాణ లక్ష్యంగా గోచరిస్తుంది. పూర్వం ఎవరికి ఏది బోధించాలన్నా దేవాలయ ప్రాంగణమే కేంద్రం. పండుగలు, ఉత్సవాలు అలాంటి బోధనకు తగిన సమయం. యువతీ యువకులతో పూజలు, వ్రతాలు చేయించి, వారికి కొన్ని నీతి కథలను బోధించి, సద్గుణాల, సౌశీల్య ప్రాధాన్యతను తెలియబరచి సన్మార్గంలో నడిపించి వారిని మంచి వ్యక్తులుగా తీర్చి దిద్దే వారు-సాధారణంగా నేడు కూడా సత్యనారాయణస్వామి వ్రతాన్ని జరిపించి, కథలను చదివి వినిపిస్తుంటారు. ఆ కథలన్నీ సత్యం చెప్పటమే శ్రేయస్కరమని బోధించి ప్రజలను సత్యవ్రతులుగా చేయటానికి ఉద్దేశింపబడినవి. అట్లే కార్తీక పురాణ కథలు కూడా ఎంతో ఉన్నత లక్ష్యాన్ని కల్గినవే. ఒక కథలో దుష్టరాలైన సుకేశి పడరాని కష్టలను అభవిస్తుంది. మరొక కథలో మొదటి బ్రాహ్మణుడు విద్వాంసుడే కానీ దుష్టుడు. రెండవాడు తల్లి తండ్రులను నానవిధాలుగా హింసిస్తాడు. మూడవ వాడు అర్చకుడు అయినా చెడు అలవాట్లకు బానిస. వారంతా రాక్షసులై కర్మఫలితాన్ని అనుభవిస్తారు. ఇలాంటి కథలు చెప్పి,' మీరు అలాంటి పొరబాట్లు చేయకండి. సత్ప్రవర్తనను, సదాచారాన్ని కల్గి జీవించండి. సంఘానికంతా మీరే ఆదర్శం మీరు బాగుంటే సంఘమంతా బాగుంటుంది. సంఘక్షేమం మీపై ఆధారపడింది. సంఘాన్ని సురక్షితంగా కాపాడ వలసిన బాధ్యత మీపై ఉంది. అని యువతీ, యువకులను బ్రాహ్మణ పెద్దలు హెచ్చరిస్తున్న విధానమే కార్తీక పురాణంలో అడుగడుగునా కనపడుతుంది. నిష్పక్ష పాతంగా, నిసితంగా పరిశీలిస్తే నిజం తెలుతుంది.



\- రాచమడుగు శ్రీనివాసులు.

ఆధ్యాత్మికం

# జీవన నైపుణ్యాలు నేర్పాలి

అల్లరిగా గెంతుతూ.. తుళ్లుతూ.. పరుగులు పెట్టే చిన్నారులను అదుపు లేకుండా తయారవుతున్నావంటూ ఆపేయకూడదు అంటున్నారు నిపుణులు. మరేం చేయాలని నిపుణులు చెబుతున్నారో చూడండి..

పెద్దవాళ్లకు నచ్చకుండా పిల్లలు ఆడే విధానమే అల్లరి. కిందపడితే దెబ్బ తగులుతుందని, పరుగులు పెట్టేటప్పుడు గాయాలవుతాయని అవగాహన ఉండదు. ఇది పెద్దలకు ఆందోళన కలిగిస్తుంది. అందుకే వారిని భయపెట్టి కూర్చోబెడతారు. దీంతో పిల్లలు భయస్తులుగా మారతారు. ఏ పని చేసినా చెడు జరుగుతుందేమో అనే అనుమానం వారితోపాటు పెరుగుతుంది. అలాకాక వారికి జాగ్రత్తలు చెబుతూ, స్వేచ్ఛగా పరుగులు పెట్టనివ్వాలి. చిన్నా చితకా దెబ్బలు తగిలినా వాటి నుంచి పాఠాలు నేర్చుకుంటారు. ఇది స్వేచ్ఛగా నిర్ణయం తీసుకోవడాన్ని నేర్పుతుంది.

**గోడలపై..** పిల్లలు వారి మనసులోని ఆలోచనలను గోడలపై గీస్తుంటారు. అప్పుడు కోపడకూడదు. గది అందమే పోయిందని విమర్శిస్తే.. వారి మనసు గాయపడుతుంది. దీంతో వారిలోని సృజనాత్మకతకు ఫుల్‌స్టాప్ పడుతుంది. ఇది వారి మెదడును ఎదగనివ్వదు. అలాకాకుండా పిల్లలు గీసిన ప్రతి గీతనూ మెచ్చుకోవాలి. అయితే అక్కడ కాదు. అని వారి కోసం డ్రాయింగ్ బోర్డును ఏర్పాటు చేయాలి. వారి సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు రంగు పెన్సిళ్లను కొనివ్వాలి. దీంతో ఆ చిట్టి మెదడు కొత్తగా ఆలోచించస్తుంది.

**ధమవుతుంది. అలాగే..** ఎప్పుడూ స్నేహితులేనా అనకుండా ఇతరులతో కలిసి ఆడుకునేలా చేయాలి. అప్పుడే గెలుపోటములు, స్నేహం, త్యాగం, ఓదార్పు వంటివి అలవడతాయి.

**పనిలో..** కూరగాయలు తరగడం వంటి చిన్నచిన్న పనులు చేస్తామంటూ ఆరిందాల్లా వస్తారు. ఆ, ఇక అంతా చెడినట్లే అనకూడదు. కాయ కూరలు కడగడం, సర్దడం, కోసినవి గిన్నెలో వేయడం వంటివి వారికి ప్రతి పని పైనా ఆసక్తిని పెంచుతాయి. బయట తీసుకెళితే అల్లరి చేస్తున్నారనుకోకుండా పిల్లలకు ప్రపంచాన్ని చూపించాలి. బయటి నుంచే వారు రకరకాల అనుభవాలను నేర్చుకుంటారు. వస్తువుల కొనుగోలు, అమ్మకాలు వంటివన్నీ అర్థమయ్యేలా చెప్పాలి. కొత్త వారిని పరిచయం చేసుకోవడం నేర్పాలి. ఎదుటి వారితో తేలికగా కలిసిపోయేలా అలవాటు చేయాలి. ఇవన్నీ వారికి జీవన నైపుణ్యాలను నేర్పుతాయి. ❑





## సానియా, షోయబ్ వైవాహిక బంధానికి బీటలు?

**ఇస్లామాబాద్:** భారత్ టెన్నిస్‌స్టార్ సానియామీర్జా, పాకిస్థాన్‌క్రికెటర్ షోయబ్‌మాలిక్‌ల 12 ఏళ్ల వైవాహిక బంధం బీటలు వారిందా? వీరిద్దరిమధ్య అంతరాలు పెరిగాయన్న కథనాలు ఎక్కువయ్యాయి. దీనికితోడు సానియా చేసిన ఇన్‌స్టాపోస్టు ఈ ఊహాలకు మరింత బలం చేకూర్చింది. దేవుణ్ణి వెతకడంకోసం ముక్కలైన గుండెలు ఎక్కడికి వెళ్లాలి అంటూ సానియా తన ఇన్‌స్టాలోపోస్టుచేసారు. సానియా షోయబ్‌లమధ్య దూరం పెరిగిందా, వారి మధ్య గొడవలేంటి అనేది మాత్రం కచ్చితంగా తెలియరాలేదు. గతకొంతకాలంగా ఇద్దరూ కలిసిమెలిసి కాకుండా వేరువేరుగా జీవిస్తున్నారని కూడా పాక్‌మీడియా చెపుతోంది. ఇద్దరూ ఇపుడు ఇజహాన్‌కు తల్లితండ్రులు మాత్రమేననేరూమర్లుప్రచారంలో ఉన్నాయి. ఇదే విషయమై అటుసానియా ఇటు షోయబ్ ఇద్దరూ స్పందించలేదు. 2010 హైదరాబాద్‌లో సానియా, షోయబ్ నిఖా ఘనంగాసాగింది. ఈ దంపతులకు నాలుగేళ్లకుమారుడు ఇజహాన్ ఉన్నాడు. ఈ మధ్యే సానియా షోబయ్‌లు కలిసి దుబాయ్‌లో తమ కుమారుడి పుట్టినరోజు వేడుకలు జరిపారు. షోయబ్ సోషల్‌మీడియాలో షేర్‌చేసినా సానియా మాత్రం చేయలేదు. అయితే సానియా ఇలా నిగూడార్థం ఉన్న పోస్టులు చేయడం ఇదేమీ తొలిసారికాదు. గతంలో ఇజహాన్ తనముఖం మీద ముద్దుపెడుతున్న ఫోటోను షేర్‌చేసిన సానియా కఠిన రోజులనుంచి నన్ను బయటపడేసే క్షణాలివి అని కొడుకుపట్ల తన ప్రేమను వెల్లడించింది. అలాగే ఆస్కది పెవిలియన్‌పేరిట ఇటీవల నిర్వహించిన పాకిస్థానీ క్రికెట్‌షోలో సానియా మీర్జా టెన్నిస్ అకాడమీలు ఎక్కడెక్కడ ఉనానయని షోయబ్‌మాలిక్‌ను వకార్‌యూనిస్‌ప్రశ్నించాడు. సానియాటెన్నిస్ అకాడమీలు ఎక్కడున్నాయో తనదగ్గర సరైన సమాచారం లేదన్న షోయబ్ ఆమె అకాడమీలకు తానెప్పుడూ వెళ్లలేదన్నాడు. షోయబ్‌సమాధానంతో షాకైన వకార్‌యూనిస్ నువ్వేంభర్తవయ్యా అని కూడా ఛలోక్తులు విసిరాడు.

## నెట్‌ప్రాక్టీస్‌లో రోహిత్‌కు గాయం!

**అడిలైడ్:** ప్రపంచకప్‌సెమీస్‌కు ముందు టీమిండియాకు గాయాల టెన్షన్ వెంటాడుతోంది. అడిలైడ్‌లో గురువారంజరిగే సెమీస్‌కోసం ప్రాక్టీస్‌చేస్తుండగా భారత్ కెప్టెన్ రోహిత్‌శర్మ చేతికి గాయం అయింది. నెట్స్‌లోప్రాక్టీస్‌చేస్తుండగా హిట్‌మ్యాన్ రోహిత్‌కుడిచేతికి గాయం అయింది. వెంటనే రోహిత్ ప్రాక్టీస్ ఆపేశాడు. నెట్స్‌నుంచి బైటకు వచ్చేసాడు. బాల్ తగిలిన వెంటనే నొప్పితో రోహిత్ విలవిల్లాడుతూ ఇబ్బందిపడ్డాడు. నెట్స్‌నుంచి వచ్చిన వెంటనే ఫిజియో చేతిని పరీక్షించాడు. అయితే ఈ గాయంపై బిసిసిఐ క్లారిటీ ఇవ్వలేదు. గాయం అయిన కొద్దిసేపటి తర్వాత రోహిత్ తిరిగి ప్రాక్టీస్ ప్రారంభించాడు. దీనితో టీమిండియా ఫాన్స్ మేనేజ్‌మెంట్ ఊపిరి పీల్చుకుంది. రోహిత్‌కు అంత ఇబ్బందిలేదని తెలిసింది. టీమిండియా కెప్టెన్‌గాయంపై ఆందోళన అవసరం లేదని తోటి క్రికెటర్లు చెపుతున్నారు. టీమిండియా తన సెమీస్ మ్యాచ్‌ను గురువారం అడిలైడ్‌తో సెమీస్‌తో తలపడుతోంది.




## పేసర్లకు బిజినెస్‌క్లాస్ సీట్లు త్యాగం

### ద్రవిడ్, కోహ్లీ, రోహిత్‌ల ఉదారం

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌ను 2011లో గెలిచినతర్వాత 11 ఏళ్ల నిరీక్షణకు తెరదించాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ఎలాగైనా కప్‌కొట్టేకసితో ఉన్న రోహిత్‌సేన ఏచిన్న అవకాశం కూడా వదులుకోవడంలేదు. పేస్‌బౌలర్లకు మరింత విశ్రాంతిని అందించడంకోసం రాహుల్‌ద్రావిడ్ రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ తమ బిజినెస్‌క్లాసన సీట్లను త్యాగంచేసారు. సెమీస్ ఆడటంకోసం ఇప్పటికే భారత క్రికెటర్లు అడిలైడ్‌చేరుకున్నారు. కాగా మెల్‌బోర్న్‌నుంచి అడిలైడ్‌ప్రయాణించే సమయంలో హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్, కెప్టెన్‌రోహిత్‌శర్మ, మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ తమ బిజినెస్‌క్లాస్ సీట్లను బౌలర్లకోసం త్యాగంచేసారు. పేస్‌బౌలర్లు సరిపడినంత విశ్రాంతి తీసుకునేందుకువీలుగా కాళ్లుచాపుకోడానికి ఆస్కారం కలిగించే బిజినెస్‌క్లాస్‌సీట్లను వారికివదిలేసారు. ఐసిసిరూల్స్‌లో ఒక్కోజట్టునుంచి నలుగురికే బిజినెస్ క్లాస్ సీట్లు ఇస్తారు. హెడ్ కోచ్, కెప్టెన్, వైస్‌కెప్టెన్, టీమ్‌మేనేజర్లు బిజినెస్‌క్లాససీట్లలో ఉంటారు. మెల్‌బోర్న్‌లో జింబాబ్వేతో మ్యాచ్ అనంతరం భారత్‌జట్టు అడిలైడ్‌కు పయనంకాగా పేస్‌బౌలర్లకు విశ్రాంతికోసం ద్రవిడ్, రోహిత్, కోహ్లీ తమ సీట్లను వదిలేసారు. ఆసీట్లలో భువనేశ్వర్‌కుమార్, మహ్మద్‌షమీ, అర్షదీప్‌సింగ్, హార్థిక్‌పాండ్యలు కూర్చుని సౌకర్యవంతంగా మెల్‌బోర్న్ నుంచి అడిలైడ్‌ప్రయాణించారు. పేస్‌బౌలర్లు మైదానంలో ఎక్కువ శ్రమిస్తుంటారు. కాబట్టి రోజంతా వారు తమ కాళ్లను చాపుకుని ఉండటం అవసరమని భారత్ జట్టు సహాయకసిబ్బంది ఒకరు తెలిపారు. అడిలైడ్‌నుంచి మెల్‌బోర్న్‌కు సరాసరి గంటన్నరసమయం పడుతుంది. రోడ్డుమార్గంలో అయితే 726 కిలోమీటర్లదూరం ప్రయాణించాలి.

## సేమ్ సీన్ రిపీట్‌చేస్తాం

### 1992 ఛాంపియన్‌షిప్‌ను గుర్తుచేస్తున్న పాక్‌ఫ్యాన్స్

### నేడు న్యూజిలాండ్‌తో పాకిస్థాన్ సెమీస్ మ్యాచ్



**అడిలైడ్:** టి20 ప్రపంచకప్ కీలకఘట్టానికి చేరింది. సెమీస్‌రేసులోకి పాకిస్థాన్ అనూహ్యంగా వచ్చింది. దీనితో ఫాన్స్ తెగ సంబరపడ 'పోతున్నారు. ఈసారి కప్‌ను కూడా తామే సొంతంచేసుకుంటామని ధీమాగా ఉన్నారు. సూపర్‌లీగ్‌లో చివరిమూడు మ్యాచ్‌లు జరగడానికి ముందే పాక్‌సెమీస్‌లోకి అడుగుపెడుతుందని ఫాన్స్ నమ్మారు. అసలు ఛాన్సే లేదని విశ్లేషకులు చెప్పినా ఖాతరుచేయలేదు. జింబాబ్వేపై భారత్ ఓడిపోయేపరిస్థితి ఉండదని, ఒకవేళ ఓడినా బంగ్లాదేశ్‌పై పాక్‌భారీతేడాతో విజంసాధించాలని పాక్ విశ్లేషకులు లెక్కలువేసారు. కానీ అనూహ్యంగా దక్షిణాఫ్రికాను నెదర్లాండ్స్ ఓడించడంతో సమీకరణాలన్నీ మారి పోయాయి. పాక్‌సెమీస్‌రేసులో నిలిచింది. 1992లోకూడా ఇలాగే జరిగిందని లెక్కలు చెపుతున్నారు. ఆనాడుకూడా ఆస్ట్రేలియా ప్రపంచకప్‌కు ఆతిథ్యంఇచ్చింది. 1987లో ప్రపంచకప్ సొంతంచేసుకున్న జట్టుగా డిఫెండింగ్ ఛాంపియన్‌గాను ఆమెగాటోర్నీలోకి దిగింది. అయితే అనూహ్యరీతిలో తొలిదశనుంచే టోర్నీనుంచి వైదొలిగింది. ఆటోర్నీలో ఆరంభంలో ఓడిదొడుకులు ఎదుర్కొన్న పాక్ సెమీస్‌లోకి వెళ్లింది. పాక్‌తోపాటు అప్పుడు న్యూజిలాండ్, ఇంగ్లండ్‌లు కూడా సెమీస్‌లోకి వచ్చాయి. తొలిసెమీస్ న్యూజిలాండ్ పాకిస్థాన్లమధ్యనే జరిగింది. కివీస్‌ను ఓడించి ఫైనల్‌కు వచ్చిన పాక్ ఫైనల్‌లో ఇంగ్లండ్‌ను ఓడించి ప్రపంచకప్‌ను ముద్దాడింది. 30 ఏళ్ల తర్వాత ఇపుడుకూడా అదేపరిస్థితి వచ్చిందని కచ్చితంగా కప్ తమజట్టు గెలిచితీరుతుందని పాక్ ఫాన్స్ వల్లెవేస్తున్నారు. అప్పటికీ ఇప్పటికీ చిన్న తేడా ఉంది. 1992లో సెమీస్‌లో పేర్కొన్న మూడు జట్లతోపాటు దక్షిణాఫ్రికా ఉంది. ప్రస్తుతం సెమీఫైనల్స్‌కు చేరిన జట్లలో భారత్ ఉంది. ఫైనల్‌లోమాత్రం పాక్‌ఫాన్స్ ఊహించినట్లు ఉండదని 2007 సీన్ రిపీట్ అవుతుందని భారత్‌ఫాన్స్ చెపుతున్నారు. ఫైనల్‌లో భారత్; పాక్ తలపడటం చూడాలని ఇరుజట్ల అభిమానులతోపాటు ఇతర దేశాల క్రికెట్‌ఫాన్స్‌కూడా ఎంతో ఉత్కంఠతోఉన్నారు. బుధవారం న్యూజిలాండ్‌తోపాకిస్థాన్ సెమీస్ తొలిమ్యాచ్‌ను ప్రారంభిస్తున్న సంగతి తెలిసిందే.




## అడిలైడ్‌ఓవల్ స్పిన్నర్లకు కలిసొచ్చే 'పిచ్'

**అడిలైడ్:** ప్రపంచకప్‌టోర్నీలో సెమీస్‌కు అసలుపోరు సిద్ధం అయింది. అడిలైడ్ ఓవల్‌మైదానంలో గురువారంజరిగే సెమీఫైనల్‌లో భారత్ ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. అడిలైడ్ వేదికగా భారత్ ఇప్పటివరకూ ఒకే మ్యాచ్ ఆడింది. ఇంగ్లండ్ అసలు ఈ మైదానంలో ఆడనేలేదు. అడిలైడ్ ఓవల్ గ్రౌండ్‌లో బంగ్లాదేశ్‌తోజరిగిన మ్యాచ్‌లో డక్‌వర్త్‌లూయిస్‌పద్ధతిలో టీమిండియా ఐదుపరుగుల తేడాతో గెలిచింది. సెమీఫైనల్‌కోసం ప్రత్యేకంగా పిచ్‌రెడీచేయడంలేదు. ఇప్పటికే ఉపయోగించిన పిచ్‌పైనే ఆడిస్తున్నారు. సూపర్12 మ్యాచ్‌కు వాడిన పిచ్‌పైనే సెమీఫైనల్ జరుగుతుంది. దీనితో టాస్ కీలకం అవుతోంది. వాడేసిన పిచ్‌పై ముందుగా బ్యాటింగ్‌చేయడం కలిసొచ్చే అంశం. ఈమైదానంలో స్క్వేర్‌లెగ్ బౌండరీలు తక్కువ దూరంతో ఉండటంతోపాటు స్ట్రైట్‌బౌండరీలు దూరంగా ఉంటాయి. ఈ బౌండరీలను బట్టే బ్యాటింగ్, బౌలింగ్‌చేయాల్సి ఉంటుంది. షార్ట్‌బౌండరీలవైపు ఆడితే పరుగులు రాబట్టవచ్చు. అడిలైడ్‌పిచ్ స్పిన్నర్లకు ఛాన్స్ ఉంటుంది. సెమీస్‌లో పిచ్‌స్లోగా ఉంటే పరిస్థితులకు అనుగుణంగాజట్టు ఎంపికచేస్తామని కోచ్‌ద్రావిడ్‌చెప్పాడు. ముగ్గురు స్పిన్నర్లు భారత్‌జట్టులో రావచ్చు. అదేజరిగితే యుజ్వేంద్రచాహల్‌జట్టులోకి వస్తాడు. ఇక భారత్‌జట్టు పరంగా విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్ మంచి ఫామ్‌లో ఉన్నారు. రోహిత్‌రాహుల్‌జోడీ మంచి బోణీ ఇవ్వాలని టీమిండియా ఫాన్స్‌కోరుతోంది. టి20 టోర్నీలో అత్యధికపరుగులు అంటే ఐదు మ్యాచ్‌ల్లో 246 పరుగులుచేసిన బ్యాటర్‌గా కోహ్లీ నిలిస్తే సూర్యకుమార్‌యాదవ్ ఐదు మ్యాచ్‌లో 225 పరుగులుచేసి మూడోస్థానంలో ఉన్నాడు. భారత బౌలర్ అర్షదీప్‌సింగ్ పదివికెట్లు తీసాడు.

## పెద్దనోట్ల రద్దుకు ఆరేళ్లు...

**న్యూఢిల్లీ, నవంబరు 8:** ఆరేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు నవంబరు 8 రాత్రి 8 గంటలకు ప్రధాని నరేంద్ర మోడీ టివి లైవ్‌లో ప్రత్యక్ష మయ్యారు. దేశంలో రూ.1000, రూ.500 నోట్లను రద్దుచేస్తున్నట్లు సంచలన ప్రకటన చేశారు. ఆ రోజు రాత్రి 12 గంటల నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని కూడా ఆయన చెప్పారు. అయితే అప్పటికే జనం వద్ద ఉన్న రూ.1000, రూ.500 నోట్లను మార్పిడి చేసుకునేందుకు కొంత గడువు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆ గడువును ఆ తర్వాత మరికొన్నాళ్ల వరకు పొడిగించారు. రూ.1000 నోటు స్థానంలో దాని కంటే రెట్టింపు విలువ కలిగిన రూ.2వేల నోటు చెలామణిలోకి వచ్చింది. ఇక రూ.500 నోటు స్థానంలో అదే విలువతో కొత్త నోటు ఎంట్రీ ఇచ్చేసింది. దేశంలోనే అతిపెద్ద సంచలన నిర్ణయంగా జనం డీమానిటైజేషన్‌ను ఇప్పటికీ గుర్తిస్తున్నారు. ఈ క్రమంలో పెద్ద నోట్ల రద్దు అంటూ నాడు జరిగిన నిర్ణయానికి ఆరేళ్ల నిండిన నేపథ్యంలో సోషల్ మీడియాలో పలు రంగాలకు చెందిన ప్రముఖులు తమ తమ అభిప్రాయాలను పంచు కుంటున్నారు. మల్లికార్జున ఖర్గే డీమానిటైజేషన్‌పై మంగళవారం తన అభిప్రాయాన్ని వెల్లడించారు. పెద్ద నోట్ల రద్దును ఆయన నేరంగా అభివర్ణించారు. దోపిడీకి వ్యవస్థీకృతం చేసిన పెద్ద నోట్ల రద్దు, దేశంలో అవినీతిని న్యాయబద్ధం చేసేసిందంటూ ఆయన సెటైర్లు వేశారు. డీమానిటైజేషన్ సందర్భంగా బ్యాంకుల వద్ద బారులలో నిలుచుని ప్రాణాలు కోల్పోయిన 150 మందికి ఆయన నివాళి అర్పించారు. పెద్ద నోట్ల రద్దు, ఆ తర్వాత దేశంలో పెరిగిపోయిన డిజిటల్ చెల్లింపులను ప్రస్తావిస్తూ దేశంలో ఇప్పుడు చెలామణిలో ఉన్న నోట్ల విలువను జోడిస్తూ జివి రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డీమానిటైజేషన్ జరిగే నాటికిదేశంలో 17.74 లక్షల కోట్ల విలువ కలిగిన కరెన్సీ చెలామణిలో ఉందన్న ఆయన, ప్రస్తుతం 31.81 లక్షల కోట్ల విలువ కలిగిన కరెన్సీ నోట్లు చెలామణిలో ఉన్నాయన్నారు. ఈ లెక్కన దేశంలో ఈ ఆరేళ్లలోనే 14.07 లక్షల కోట్ల విలువ కలిగిన కరెన్సీ పెరిగిందని తెలిపారు.



## చమురు సంస్థలకు రూ.21వేల కోట్ల నష్టాలు

**న్యూఢిల్లీ, నవంబరు 8:** ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ఐఒసి, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్ వరుసగా రెండో త్రైమాసికంలోనూ నష్టాలను చవిచూశాయి. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో సంయుక్తంగా రూ.2,748 కోట్ల నష్టాల్ని ప్రకటించాయి. దేశీయంగా రాయితీపై విక్రయిస్తున్న ఎల్‌పిజి వల్ల తలెత్తిన నష్టాల్ని భర్తీ చేసుకునేందుకు ప్రభుత్వం గత నెల 12న ఏకకాల గ్రాంట్ కింద రూ.22 వేల కోట్లను కేటాయించినప్పటికీ, నష్టాలు మాత్రం తప్పలేదు. పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్‌పై అందే మార్కెటింగ్ మార్జిన్లలో తగ్గుదల వల్లే నష్టాలు వచ్చినట్లు ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో కంపెనీలు పేర్కొన్నాయి. ఒకవేళ గ్రాంట్ ఇవ్వకపోయింటే నష్టాలు మరింత పెరిగేవని పేర్కొన్నాయి. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా చమురు సంస్థలకు పెట్రోల్, డీజిల్ ధరల్లో ప్రతి రోజూ మార్పులు ఉండేవి. కానీ గత ఏడు నెలలుగా ధరల్లో ఎలాంటి మార్పు లేకపోవడం విశేషం. అక్టోబరు 29న రెండో త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన ఐఒసి రూ.272.35 కోట్ల నష్టాల్ని చవి చూసింది. గత త్రైమాసికంలో అవి రూ.1,995.3 కోట్లుగా ఉన్నాయి. మరోవైపు హెచ్‌పిసిఎల్ కూడా రూ.2,172.14 కోట్ల నష్టాల్ని నివేదించింది. బిపిసిఎల్ రూ.304.17 కోట్ల నష్టాల్ని నమోదు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో మూడు సంస్థల నికర నష్టాలు రూ.21,201.18 కోట్లకు చేరాయి. పెట్రోల్, డీజిల్ ధరల నియంత్రణ ప్రభుత్వ చేతుల్లో ఉన్నప్పుడు కూడా ఈ స్థాయిలో నష్టాలు నమోదు కాకపోవడం విశేషం. గత నెల విడుదల చేసిన ఏకకాల గ్రాంట్ నుంచి ఐఒసికి 10,800 కోట్ల రూపాయలు, హెచ్‌పిసిఎల్‌కి రూ.5,617 కోట్లు, బిపిసిఎల్ రూ.5,582 కోట్లు అందాయి. ఉక్రెయిన్‌పై రష్యా దాడి నేపథ్యంలో దేశంలో నిత్యావసరాల ధరలు గణనీయంగా పెరిగాయి. దీంతో ప్రజలకు ఉపశమనం కలిగించడం కోసం ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా చమురు సంస్థలు ఇంధన ధరల్ని సవరించడం లేదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## సులావైన్యార్డ్స్ ఐపిఒ



**ముంబై, నవంబరు 8:** దేశంలోని ప్రముఖ వైన్ తయారీ, విక్రయదారు సులా వైన్యార్డ్స్ ఐపిఒకు సెబి నుంచి అనుమతి లభించింది. ఈ యేడాది జులైలో పబ్లిక్ ఇష్యూ కోసం కంపెనీ డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసింది. అయితే బ్రూయింగ్ కంపెనీకి తాజాగా మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా అనుమతి లభించింది. ఈ ఐపిఒ పూర్తిగా ఆఫర్ ఆఫ్ సేల్ మార్గంలో మార్కెట్లోకి వస్తోంది. ఇందులో ప్రమోటర్లు, ఇన్వెస్టర్లు, ఇతర వాటాదారులకు చెందిన 25,546,186 ఈక్విటీ షేర్లను ఆఫర్ ద్వారా ఇన్వెస్టర్లకు విక్రయించనున్నారు. సులావైన్యార్డ్స్ ఎరుపు, తెలుపు, మెరిసే వైన్‌లను విక్రయిస్తుంది. కంపెనీ మొత్తం 13 బ్రాండ్ల కింది 56రకాల మద్యాన్ని తయారు చేస్తోంది. గతయేడాది సులావైన్యార్డ్స్ కంపెనీ 14.5 మిలియన్ లీటర్ల తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉందని వెల్లడించింది. 2021లో కేవలం రూ.3.01 కోట్లుగా ఉన్న కంపెనీ లాభం 2022లో రూ.52.14 కోట్లకు చేరుకుంది. ఈ కాలంలో కంపెనీ ఆదాయం 8.60శాతం పెరిగి రూ.453.92 కోట్లకు చేరుకుంది.

## సియట్ లాభాలు ఢమాల్


**న్యూఢిల్లీ, నవంబరు 8:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో టైర్ల తయారీ దిగ్గజం సియట్ లిమిటెడ్ ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్‌లో నికర లాభం 81శాతం క్షీణించి కేవలం రూ.7.83 కోట్లకు పరిమితమైంది.



గతేడాది ఇదే కాలంలో రూ.42 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం 2,452 కోట్ల రూపాయల నుంచి రూ.2,894 కోట్లకు చేరింది. ఇన్‌పుట్ ఖర్చులు తమ లాభాలను ప్రభావితం చేశాయని కంపెనీ ప్రకటించింది. అయితే మొత్తం వ్యయాలు కూడా రూ.2,402 కోట్ల నుంచి రూ.2,864 కోట్లకు పెరిగాయి. రానున్న రెండేళ్లలో అంబర్‌నాథ్ యూనిట్‌లో రేడియల్ టైర్ల తయారీ సామర్థ్యాన్ని రోజుకి 55 టన్నులకు పెంచేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. ఇందుకు అదనంగా రూ.396 కోట్లు వెచ్చించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. పెట్టుబడులను అంతర్గత వనరులు, రుణాల ద్వారా సమకూర్చుకోనున్నట్లు తెలియచేసింది.

## కళ తగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, నవంబరు 8:** దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం ధర చెప్పుకోదగ్గ స్థాయిలో తగ్గింది. మల్టీ కమో డిటీ ఎక్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్లు రూ.100, 24 క్యారెట్లు రూ.130 మేర తగ్గుదలను నమోదు చేసింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.47,580, 24 క్యారెట్లు రూ.51,900లుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్లు రూ.46,800, 24 క్యారెట్లు రూ.51,050, ఢిల్లీలో 22 క్యారెట్లు రూ.46,950, 24 క్యారెట్లు రూ.51,200లుగా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.46,800, 24 క్యారెట్ల ధర రూ.51,050, బెంగ ళూరులో 22 క్యారెట్ల ధర రూ.46,850, 24 క్యారెట్ల ధర రూ.51,100, హైదరాబాద్‌లో 22క్యారెట్ల ధర రూ.46,800, 24 క్యారెట్ల ధర రూ.51,050లుగా నమోదైంది. అదేవిధంగా తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.46,800, 24 క్యారెట్ల ధర రూ.51,050 మేర పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల ధర రూ.46,830, 24క్యారెట్లధర రూ.51,080, వడోదరలో 22 క్యారెట్ల ధర రూ.46,830, 24 క్యారెట్ల ధర రూ.51,080, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,850, 24 క్యారెట్లు రూ.51,100లుగా ఉండగా విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.47,800, 24 క్యారెట్లు రూ.51,050, విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర 47,800 రూపాయలు, 24 క్యారెట్లు 51,050 రూపాయలుగా నమోదయ్యాయి.



## వాణిజ్యం

## ఉజ్జీవన్ బ్యాంకు నికర లాభం రూ.294 కోట్లు

**న్యూఢిల్లీ, నవంబరు 8:** ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ప్రైవేట్ రంగ సంస్థ ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఆకర్షణీయ ఫలితాలను సాధించింది. జులై-సెప్టెంబర్‌తో రూ.294 కోట్ల నికర లాభాన్ని సాధించింది. ఇది ఒక త్రైమాసికానికి బ్యాంకు చరిత్రలోనే అత్యధిక లాభం కాగా, గతేడాది ఇదే కాలంలో రూ.274 కోట్ల నికర నష్టం ప్రకటించింది. మొత్తం ఆదాయం 63శాతం పెరిగి రూ.1,140 కోట్లకు చేరింది. వడ్డీ ఆదాయం కూడా 54 శాతం పెరిగి రూ.993 కోట్లకు చేరింది. నికర వడ్డీమార్జిన్లు 8.1 శాతం నుంచి 9.8శాతానికి పెరిగాయి. స్థూల మొండిబకాయిలు (ఎన్‌పిఎలు) 11.8శాతం నుంచి 5.06 శాతానికి, నికరఎన్‌పిఎలు 3.29 శాతం నుంచి 0.04 శాతానికి దిగివచ్చాయి. ఈయేడాది తొలి అర్ధభాగంలో క్విప్ ద్వారా రూ.475 కోట్లు సమీకరించినట్లు బ్యాంకు వెల్లడించింది.


## క్షీణించిన ఇండియా సిమెంట్ నికర లాభం



**న్యూఢిల్లీ, నవంబరు 8:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ప్రైవేట్ రంగ కంపెనీ ఇండియా సిమెంట్స్ ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్ రెండవ త్రైమాసికంలో లాభాలను వీడి నష్టాల్లోకి మళ్లింది. రూ.113 కోట్లకుపైగా నికర నష్టం ప్రకటించింది. గతేడాది ఇదే కాలంలో దాదాపు రూ.30 కోట్ల నికర లాభం సాధించింది. తాజా రెండవత్రైమాసికంలో మొత్తం ఆదాయం మాత్రం 7.5 శాతం పెరిగి 1,327 కోట్ల రూపాయలకు చేరింది. అయితే మొత్తం వ్యయాలు కూడా 27శాతం పెరిగి 1,528 కోట్ల రూపాయలకు చేరాయి.

## క్రూడాయిల్ ధరల ర్యాలీ

**ముంబై, నవంబరు 8:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర ప్రస్తుతానికి స్థిరంగా ఉంది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కింటికి 97.84 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియల్‌లో ఈ ధర 91.72 డాలర్ల వద్ద ట్రేడింగ్ నమోదైంది. క్రితం ముగింపుతో పోలిస్తే రెండు చోట్లా కూడా ఆయిల్ ధర స్థిరంగా ఉంది. ఢిల్లీలో పెట్రోల్ ధర 96.72 రూపాయలు, డీజిల్ ధర రూ.89.62, ముంబైలో పెట్రోల్ ధర రూ.111.35 నుంచి 106.35కు దిగిరాగా, డీజిల్ ధర రూ.97.28 నుంచి 94.28 పైసలకు దిగివచ్చింది. కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ.92.76, చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24, బెంగళూరులో పెట్రోల్ ధర 101.94 రూపాయలు, డీజిల్ ధర రూ.87.89, లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో పెట్రోల్ ధర 110.48 రూపాయలు, డీజిల్ ధర రూ.98.38 పైసలుగా రికార్డయింది. అహ్మదాబాద్‌లో పెట్రోల్ ధర రూ.96.63, డీజిల్ ధర రూ.92.38, హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర 107.24 రూపాయలు, డీజిల్ ధర రూ.94.04, తిరువనంతపురంలో పెట్రోల్ ధర రూ.107.87, డీజిల్ ధర 96.67 రూపాయలుగా నమోదైంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.